ప్రతిపాదనలకే జింకల పార్కు

- ఏటా వేల ఎకరాలు నష్టపోతున్న రైతులు
- గతంలో ఇచ్చిన హామీని చంద్రబాబు నెరవేర్చాలి

3

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 324 | విజయవాడ, శనివారం 29 జూన్ 2024 | 8 + 8 పేజీ వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 29 June 2024 | Rs

నీట మునిగిన ఢిల్లీ

విమానాశ్రయ టెర్మినల్-1 పైకప్పు కూలి ఒకరి మృతి

7

మొదటిదశ పూర్తికి నాలుగేళ్లు

- 2028 మార్చి నాటికి నీటి సరఫరా
- పోలవరంపై శ్వేతపత్రంలో సిఎం చంద్రబాబునాయుడు

- ఐదేళ్లలో ప్రాజెక్టును నాశనం చేశారు
- పునరావాసానికి రూ.25,817 కోట్లు
- మొదటిదశ పునరావాసానికే రూ.7119 కోట్లు
- తొలిదశ పెండింగ్ పనులకు రూ.12,157 కోట్లు కావాలి



శ్వేత పత్రం విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టు మొదటిదశ పనులను పూర్తి చేయడానికే మరో నాలుగేళ్ల సమయం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. శాఖల వారిగా విడుదల చేస్తామని ప్రకటించిన శ్వేతపత్రాల పరంపరలో మొట్టమొదటగా పోలవరం ప్రాజెక్టుపై రూపొందించిన పత్రాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన రాష్ట్ర సచివాలయంలో విడుదల చేశారు. ప్రాజెక్టు తీరుతెన్నులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతిందని చెప్పారు దీనిని పూర్తి చేసేందుకే కనీసం రెండు సీజన్లు పడుతుందని అన్నారు. గత ఐదేళ్లలో పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టుకు పూడ్చలేని నష్టం జరిగిందని అన్నారు. పూర్తిస్థాయిలో నివేదిక పూర్తయిన తరువాత కేంద్రం సాయంతో ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటామని చెప్పారు. అనుకున్న ప్రకారం పనులు జరిగితే 2026 మార్చి నాటికి 41.15 మీటర్ల పరిధిలో మొదటిదశ పునరావాస పనులను పూర్తి అవుతాయన్నారు. 2028 మార్చి నాటికి కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని సరఫరా చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 45.72 మీటర్ల వరకూ నీటిని నిల్వ చేసినప్పుడు నిర్వాసిత కుటుంబాలకు చేపట్టాల్సిన అన్ని పనులనూ దశలవారీగా పూర్తి చేస్తామని వివరించారు. వాస్తవంగా 2019 మే వరకూ 18.66 శాతం పునరావాస పనులు జరిగితే 2024 మే వరకూ 22.55 శాతం పనులు జరిగాయని, ఐదేళ్లలో 3.89 శాతం పునావాస పనులు మాత్రమే జరిగాయని పేర్కొన్నారు. సివిల్ వర్కులు కూడా 3.84 శాతమే జరిగాయని వివరించారు. ప్రధాన కాలువలకు అనుసంధానంగా నిర్మించాల్సిన పిల్ల కాలువల పనికి ఇప్పటి వరకూ డిపిఆర్ సిద్ధం చేయలేదని వివరించారు. డయాఫ్రంవాల్ పటిష్టతపై వేసిన కమిటీలు రెండు ప్రతిపాదనలు చేశాయని, వాటిల్లో దెబ్బతిన్న చోట రక్షణ గోడ ఏర్పాటు చేయడం, లేదా కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడం చేయాలని సూచించారని తెలిపారు. దీనికోసం నాలుగు సంవత్సరాలు పడుతుందని వివరించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టుపని సరిగా జరగ లేదని, ఏజెన్సీలను మార్చడం వల్ల పనిలో తీవ్ర జాప్యం జరిగిందనీ వివరించారు. కాలం గడిచిపోవడం, సరైన సమయంలో గ్యాప్ పూడ్చకపోవడంతో సమస్య తీవ్రమైందని చెప్పారు. ఇప్పటి వరకూ చేపట్టిన పనులు కాకుండా రెండు దశల్లో పునరావాసానికి రూ.25,817 కోట్లు కావాల్సి ఉందని చెప్పారు. మొదటిదశ పునారావాసానికే రూ.7119 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని వివరించారు. అదే సమయంలో మొదటిదశ పెండింగ్ పనులకు రూ.12,157 కోట్లు కావాల్సి ఉంటుందని చెప్పారు. పునరావాసాన్ని కూడా ఇందులోనే చూపినట్లు తెలిపారు. 2019 తరువాత జరిగిన నిర్లక్ష్యంతో ప్రాజెక్టు క్లిష్టదశలోకి వెళ్లిందని అన్నారు. రివైజ్డ్ కాస్ట్ కమిటీ 41.15 మీటర్ల వరకూ నీటిని నిల్వ చేసేందుకు ఫేజ్-1 పనులకు రెండో రివైజ్ కమిటీ రూ.30,436 కోట్లకు సిఫార్సు చేసిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ జరిగిన పనులకు చేసిన ఖర్చు పోగా రూ.12,157 కోట్లు వ్యయం చేయాల్సి ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. వీటికి కేంద్రం ఆమోదం తెలపాల్సి ఉందని చెప్పారు. ఇప్పటికే కాఫర్ డ్యామ్ ప్రమాదానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు ఆఫ్రే ఇడియా లిమిటెడ్ మిగతా 2లో

హేమంత్ సోరెన్ విడుదల

- తప్పు చేసినట్లు ఆధారాలు లేవన్న హైకోర్టు

రాంచీ : రాంచీ : జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు మనీ లాండరింగ్ కేసులో జార్ఖండ్ హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన ఇక్కడి బిర్సాముండా జైలు నుంచి విడుదలయ్యారు. పెద్ద సంఖ్యలో జెఎంఎం నాయకులు, కార్యకర్తలు జైలు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆయనకు స్వాగతం పలికారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే తాను ఏ తప్పు చేయకపోయినా తప్పుడు కేసులో ఇరికించారని సోరెన్ అన్నారు. భూకుంభకోణానికి సంబంధించి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఈ ఏడాది జనవరి 31న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆయనను అరెస్టు చేసింది. అరెస్టుకు ముందు ఆయన సిఎం పదవికి రాజీనామా చేశారు. నెల రోజులకు పైగా ఈ కేసును విచారించిన అనంతరం జస్టిస్ రంగన్ ముఖోపాధ్యాయ సోరెన్ తప్పు చేసినట్లు ప్రాథమిక ఆధారాలేవీ లేవని పేర్కొంటూ ఆయనకు బెయిలు మంజూరు చేశారు. 'రాంచిలో 8.86 ఎకరాల భూమి హేమంత్ నేరం చేసినందుకు వచ్చిన లాభం' అంటూ ఇడి చేసిన వాదనను హైకోర్టు తిరస్కరించింది. 8.86 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడంలో సోరెన్‌కు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం వున్నట్లుగా కనిపించడం లేదని ఈ కేసును సమగ్రంగా పరిశీలిస్తే తెలుస్తోందని హైకోర్టు పేర్కొంది. రూ.50వేల చొప్పున రెండు పూచీకత్తులపై ఆయనకు బెయిల్‌మంజూరు చేసింది.

నీట్ స్కామ్‌పై చర్చ జరపాల్సిందే

- పట్టుబట్టిన ప్రతిపక్షాలు
- ససేమిరా అన్న సర్కారు
- రాహుల్‌గాంధీ మైక్ కట్
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నీట్ కుంభకోణం శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను కుదిపేసింది. నీట్‌లో అక్రమాలపై చర్చకు అనుమతించాలని కోరుతూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరించడంతో లోక్‌సభలోను, రాజ్యసభలోను గందరగోళం నెలకొంది. దీంతో ఉభయ సభలు సోమవారానికి వాయిదా పడ్డాయి. మొదట లోక్‌సభలో అన్ని కార్యక్రమాలను వాయిదా వేసి నీట్ స్కామ్‌పై ప్రత్యేకించి చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే ఈ అంశాన్ని ప్రస్తావించారు. యువతను ఎంతగానో ఆందోళనకు గురి చేస్తున్న ఈ అంశంపై ప్రధాని సమక్షంలో చర్చించాలని రాహుల్ గాంధీ కోరారు. స్పీకర్ ఓం బిర్లా అందుకు తిరస్కరించడంతో సభలో గందరగోళం చోటు చేసుకుంది. . మధ్యాహ్నం 12 గంటల వరకు మొదట వాయిదా వేశారు. ఆ తరువాత కూడా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రాజ్యసభలో నీట్ అంశంపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబడుతూ నినాదాలు చేశాయి. పేపర్ లీకేజీపై ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శలు చేశారు. ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తరువాత సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించారు. అయినప్పటికీ ఛైర్మన్ ధన్‌ఖర్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను చేపట్టారు. సభ్యులు ఆందోళన కొనసాగిస్తుండటంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

రాహుల్ మాట్లాడుతుండగా మైక్ కట్

నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలఅంశంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారు. ఇది మిగతా 7లో

నీట్ నుంచి మినహాయించండి

- తమిళనాడు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

4న దేశవ్యాప్త బంద్

- నీట్, యుజిసి నెట్ పేపర్ లీక్‌కు నిరసనగా ఎస్ఎఫ్ఐ పిలుపు

లోపలి పేజీలో..

గ్లాస్ పరిశ్రమలో భారీ ప్రమాదం

- కంప్రెషర్ పేలి హైదరాబాద్‌లో ఐదుగురు మృతి
- 15 మందికి గాయాలు
- అందరూ వలస కార్మికులే

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సౌత్ గ్లాస్ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమలో శుక్రవారం భారీ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు. మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శుక్రవారం హైదరాబాద్ శివారు ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో జరిగింది. పేలుడు తీవ్రతకు గ్లాసు ముక్కలు కార్మికుల శరీరభాగాలను ఛిద్రం చేశాయి. కాళ్లు, చేతులు తెగి దూరంగా ఎగిరిపడ్డాయి. క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సౌత్ గ్లాస్ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమలో పనిచేసే కార్మికుల్లో అధిక మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులే ఉన్నారు. శుక్రవారం కార్మికులంతా కంప్రెషర్ గ్లాసులను ఒక క్రమ పద్ధతిలో అమరుస్తున్నారు. కంప్రెషర్‌కు డోర్ లాక్ పడక.. ప్రెజర్ ఎక్కువ కావడంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో బీహార్ రాష్ట్రానికి చెందిన చిత్తరంజన్ (25), రాం ప్రకాష్ (45), రావుకాంత్ (25), రోషన్ (36), ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాం ఆశిష్ (20) అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుమిత్, సుబోధ, మంటుకుయా, గోవింద్, కార్తీక్, సుజాత, నేలమ్మా, రోషన్‌తోపాటు సుమారు 15 మందిని షాద్‌నగర్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు

నెల జీతం బోనస్

- ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికలు-2024లో ఎన్నికల విధుల్లో భాగస్వామ్యులైన సిబ్బంది, అధికారులకు ఒక నెల బోనస్ ఇవ్వాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ మేరకు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగులకు వారి గ్రేడ్‌ను బట్టి జీతం బోనస్ ఉండనుంది. ఈ విషయంపై 19.05.2024న ఎపి రెవెన్యూ ఇ-డివిజనల్ మేనేజర్స్ అసోసియేషన్ వినతిపత్రం ఇచ్చిందని, ఈ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు పంపిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

100 కోట్ల జనం జేబుకు చిల్లు

- మొబైల్ ఛార్జీల మోత
- జియో బాటలో ఎయిర్‌టెల్

3

అతిసారపై అఖిలపక్షం

- సిపిఎం డిమాండ్
- మృతులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి
- జగ్గయ్యపేట ప్రాంతంలో పార్టీ బృందం పర్యటన

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో అతిసార బాధితులను పరామర్శిస్తున్న సిహెచ్.బాబూరావు, కె.సుబ్బరావమ్మ, డివి.కృష్ణ, ఎన్.సిహెచ్.శ్రీనివాస్, ఎస్.నాగమణి తదితరులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్రంలో అతిసార వ్యాధి విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించి వ్యాధి నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతిసార ప్రబలిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో శుక్రవారం సిపిఎం బృందం పర్యటించింది. వత్సవాయి పిహెచ్‌సి, జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట హెల్త్ సెంటర్, జగ్గయ్యపేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను పరిశీలించింది. వ్యాధికి గల కారణాలను స్థానికులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సిపిఎం నేతలు అడిగి తెలుసుకున్నారు. జగ్గయ్యపేట పట్టణంలో అతిసారితో మృతి చెందిన రంగయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రి వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ, ఎన్‌టి ఆర్ జిల్లా కార్యదర్శి డివి. కృష్ణతో కలిసి బాబూరావు మీడియాతో మాట్లాడారు. వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న జగ్గయ్యపేట మున్సిపాల్టీకి రూ.ఐదు కోట్లు, రాష్ట్రంలోని మేజర్ పంచాయతీలకు రూ.25 లక్షలు, మైనర్ పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో పారిశుధ్యం, తాగునీటి పథకాల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించి ప్రభుత్వమే వారికి వేతనాలు చెల్లించాలన్నారు. జగ్గయ్యపేట పట్టణంతోపాటు ఇతర మున్సిపాల్టీల్లో ఆగిన ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు (ఎఐబిఐ) పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వాస్పత్రులు, పిహెచ్‌సిల్లో అరకొర సౌకర్యాలు మాత్రమే ఉన్నాయని, వీటిలో కనీస సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళలపై దాడులను అరికట్టండి : ఐద్వా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఒప్పిచర్లకు చెందిన ఓ మహిళను అత్యాచారం చేసి హత్యచేశారని అన్నారు. అలాగే విజయవాడలోని బందరు రోడ్‌లో తనకూతుర్ని వేధించవద్దన్న తండ్రిని దారుణంగా హత్య చేశారని తెలిపారు. మహిళలపై జరుగుతున్న ఇలాంటి ఘటనలకు మద్యం, మత్తు మందు విచ్చలవిడిగా దొరకడమే కారణమని విమర్శించారు. తక్షణం మహిళలపై దాడులను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

చేనేత జౌళి శాఖలో ఖాళీల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లలో తాత్కాలిక పద్ధతిన నియామకాలకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని చేనేత, జౌళిశాఖ కమిషనరు కె శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌లో క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ (4 ఖాళీలు) టెక్స్‌టైల్ డిజైనర్ (4 ఖాళీలు) మొత్తం 8 పోస్టులకు తాత్కాలిక పద్ధతిన పనిచేయుటకు అర్హత గల అభ్యర్థులు కావాలన్నారు. దరఖాస్తులను ప్రకటన వెలువడిన తేదీ నుంచి 21 రోజుల్లోపు కార్యాలయంలో అందజేయాలని, 21వ రోజు సెలవు దినమైతే తరువాత పనిదినం లోపు అందజేయాలని తెలిపారు. దరఖాస్తులు అందజేయాల్సిన చిరునామా, కమిషనరు చేనేత, జౌళిశాఖ, 4వ అంతస్తు, ఐహెచ్‌సి కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా ఫోన్ నెంబరు 08645 232466, ఇతర వివరాలకు http//www.handlooms.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

ముగ్గురు సీనియర్ ఐపిఎస్‌లు బదిలీ

- ఎసిబి డిజిగా అతుల్ సింగ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరు ఎ రవిశంకర్‌ను సిఐడి అడిషనల్ డిజిగా వేశారు. అలాగే ఎపిఎస్‌పి బెటాలియన్స్ అడిషనల్ డిజిగా వున్న అతుల్ సింగ్‌ను ఎసిబి డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. అలాగే ల్యాండ్ అండ్ ఆర్డర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శంఖబ్రత బాగ్చీని విశాఖపట్నం సిటీ కమిషనరుగా వేశారు.

చేనేతకు రూ.200 కోట్లు కేటాయించాలి

- ఎపి చేనేత కార్మిక సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం జులైలో శాసనసభలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో చేనేత పరిశ్రమను రక్షించడానికి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో బందరు రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా శివదుర్గారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. చేనేతపై జిఎస్‌టిని రద్దు చేయాలని, మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికుడికీ నేతన్న నేస్తం పథకం ఇవ్వాలని, బోగస్ చేనేత సహకార సంఘాలను రద్దు చేయాలని వారు కోరారు. చేనేత కార్మికులకు మూడు సెంట్లు స్థలంలో మగ్గం షర్టుతో కూడిన ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, పట్టు జరీ నూలు ధరలను 2021 నాటి ధరలకు తగ్గించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వృత్తిదారుల రాష్ట్ర కన్వీనరు మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ.. 30 శాతం రిబేటు సంవత్సరం మొత్తం కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికులకు వెల్ఫేర్ ఫండ్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామర్తి రాజు, సహాయ కార్యదర్శులు దోకిపర్తి రామారావు, వాసా గంగాధరరావు, మురుగుడు సత్యనారాయణ, భరణి కాలప్ప, కనికె లక్ష్మన్న, గోరురాజు దీపాల సత్యనారాయణ, కటికట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలవరం పనుల్లో వ్యూహాత్మక, సమన్వయ లోపం

- 2021లోనే నిపుణుల కమిటీ నివేదిక
- శ్వేతపత్రంలో పేర్కొన్న ప్రభుత్వం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గత ప్రభుత్వం తీసుకున్న పోలవరం ప్రాజెక్టు కాంట్రాక్టరును మార్చడం, రీటెండరింగ్ ఒప్పందం తదితర నిర్ణయాల కారణంగా సమన్వయ లోపం తలెత్తి తీవ్ర నష్టం వాటిల్లిందని హైదరాబాద్ ఐఐటి నిపుణులు తేల్చారు. ఈ మేరకు ఆ నిపుణుల కమిటీ 2021లోనే ఇచ్చిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రంలో పొందుపరిచింది. ప్రాజెక్టు పనులపై థర్డ్ పార్టీ తనిఖీ కోసం పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఐఐటిని అభ్యర్థించిన విషయం తెలిసిందే. దీంతో ప్రాజెక్టును పరిశీలించిన ఐఐటి నిపుణులు ఈ మేరకు నివేదిక ఇచ్చినట్లు శ్వేతపత్రంలోని అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. 2021 ఆగస్టులో పరిశీలన కమిటీని నియమిస్తే అదే ఏడాది నవంబరు ఐదోతేదీన నివేదిక ఇచ్చినట్లు ఆయన చెప్పారు. శ్వేతపత్రంలోని నివేదికలో పేర్కొన్న అంశాల మేరకు రీటెండరింగ్ పేరుతో ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీని మార్చడం వల్ల పనుల్లో పురోగతి లేదని తెలిపింది. అదే సంవత్సరం కోవిడ్ వల్ల కూడా పనులు మందగించాయని పేర్కొంది. 'ఎగువ కాఫర్ డ్యామ్‌లో ఏర్పడిన ఖాళీలను సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల ఎర్త్ కమ్ రాక్ ఫిల్(ఇసిఆర్‌ఎఫ్) పనులకు తీవ్ర నష్టం జరిగింది. ఇచ్చిన బడ్జెట్‌ను కూడా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ పూర్తిగా వినియోగించుకోలేకపోయింది. అసంబద్ధ ప్రణాళిక, డిజైన్ల ఎంపికలో లోపం, యంత్రాల సమీకరనలో జాప్యంవల్ల ఖర్చు పెరిగి, సమయం మించిపోవడానికి కారణమైంది.' అని నివేదికలో నిపుణులు పేర్కొన్నారు.

ప్రాజెక్టు అథారిటీ చెప్పినా...

ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీని మార్చవద్దని సాక్షాత్తు పోలవరం ప్రాజెక్టు అథారిటీ చెప్పినా గత ప్రభుత్వం వినలేదని చంద్రబాబు చెప్పారు. ఈ మేరకు 2019 ఆగస్టు 16న లెటర్ నెంబరు 3/10/2016/పిపి/2177 నెంబరుతో జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి పిపిఎ లేఖ రాసిందని, దీనిలో పలు సూచనలు చేసిదని తెలిపారు. ప్రస్తుత కాంట్రాక్టును రద్దు చేడయానికి ఎటువంటి కారణాలూ కనిపించడం లేదని, ఇది అనూహ్య పరిణామాలకు దారితీయడంతోపాటు ప్రాజెక్టు పనుల్లో అనిశ్చిత ఏర్పడుతుందనీ తెలిపింది. పైగా తీవ్ర ప్రతికూల ఆర్థిక, సామాజిక ప్రభావాన్ని కలిగిస్తుందనీ వివరించారు. అలాగే ఏజెన్సీని మార్చడం వల్ల ఖర్చు పెరుగుతుందని కూడా పిపిఎ పేర్కొంది.

కొత్త ఒప్పందంతో ఖర్చు పెరుగుదల

గత ప్రభుత్వం చేసుకున్న కొత్త ఒప్పందం వల్ల 628 కోట్ల రూపాయలు మిగిల్చినట్లు చేసుకున్న ప్రచారం నిజం కాదని చంద్రబాబు అన్నారు. ఆ ఒప్పందం తరువాత కొన్ని అదనపు పనులు ఆ సంస్థకు అప్పగించారని చెప్పారు. కొత్త కాంట్రాక్టు ప్రకారం రూ.2268.68 కోట్ల విలువైన పనులను అసలు/అనుబంధం అంశాలుగా తీసుకోకుండా పనులు కేటాయించారన్నారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై అదనపు ఆర్థికభారం పడిందని శ్వేతపత్రంలో పేర్కొన్నారు.

పోలవరం పనులు ఇలా ....

రంగం	2019 వరకు (శాతాల్లో)	2024 మే వరకు (శాతాల్లో)
సివిల్ వర్కులు	71.93	75.77
పిపిహెడ్‌వర్కులు	65.6	72.63
రైట్‌కెనాల్	91.14	92.75
లెఫ్ట్‌కెనాల్	70.99	73.07
ఎల్/ఆర్‌అండ్‌ఆర్	18.66	22.56
ఖర్చు రూ. కోట్లలో	11,762.47	4167(2019-24)

పోలవరం పునరావాసంలో సమస్యలు : చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టు పునరావాసంలో సమస్యలున్నాయని, ముంపు వల్ల పక్క రాష్ట్రాలతోనూ సమస్యలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. శ్వేతపత్రంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. గతంలో వచ్చిన వరదలు నిర్దేశించిన ప్రాంతానికన్నా ఎక్కువగా వచ్చాయని, దీనిపై సర్వే ఏమైనా చేయిస్తున్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ ముంపు సమస్య ఉందని, అలాగే ప్రాజెక్టు కూడా సున్నితమైన వ్యవహారమని చెప్పారు. ఇప్పటికే ఒడిస్సా కోర్టులో కేసు కూడా వేసిందని చెప్పారు . మొదటిదశ పూర్తికి 38,060 కుటుంబాలను తరలించాలని వారిలో 12,797 కుటుంబాలను తరలించారని పేర్కొన్నారు. ఇంకా 25,263 కుటుంబాలను తరలించాల్సి ఉందని, 2026 నాటికి ఆ పని పూర్తిచేస్తామన్నారు. 2017-18 రివైజ్డ్ కాస్ట్ ఎస్టిమేట్ ప్రకారం పూర్తి రిజర్వాయర్ లెవల్‌కు 1,06,006 కుటుంబాలను తరలించాలని అంచనా వేశారని, అనంతరం జరిగిన సామాజిక సర్వేలో దాన్ని 96,660కు కుదించారని పేర్కొన్నారు. దీంతో 41.15 మీటర్ల నుండి 45.72 మీటర్ల మధ్య తరలించాల్సిన కుటుంబాలు ఇంకా 58,600 ఉన్నాయని వివరించారు.

హైడ్రోపవర్లో రూ.3000 కోట్ల నష్టం

పోలవరం హైడ్రో పవర్ ప్రాజెక్టులోని మొదటి మూడు యూనిట్లను నవంబరు 2021నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారని, మిగిలిన ఆరు యూనిట్లను ఆరు నెలల్లోపు ప్రారంభించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వీటిని కమిషన్ చేయకపోవడంతో రాష్ట్రానికి చౌకగా విద్యుత్ లభించలేదని, దీనివల్ల 2024 మే వరకూ రూ.3000 కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి గడువు పెరిగే కొద్దీ ఈ నష్టం పెరుగతుందనీ పేర్కొన్నారు.

మహిళపై హత్యాచారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఒప్పిచర్లలో మహిళపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో ఇద్దరు నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పల్నాడు జిల్లా ఎస్‌పి మల్లికాగర్గ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఒప్పిచర్లలో గండికోట విజయలక్ష్మి అనధికారికంగా మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన రమావత్ బాబు నాయక్, బాణావత్ బాలూనాయర్ అనే ఇద్దరు వ్యక్తులు విజయలక్ష్మి వద్ద మద్యం కొనుగోలు చేస్తుండేవారు. అయితే ఎప్పటిలాగా బుధవారం రాత్రి మద్యం కొనుగోలు చేసేందుకు వారిద్దరూ విజయలక్ష్మి వద్దకు వెళ్లారు. మద్యానికి డబ్బులు ఇవ్వకపోవడం, గతంలో ఉన్న బకాయిల గురించి వారి మధ్య వాగ్వావాదం చోటు చేసుకుంది. దీంతో ఆమెపై దాడి చేశారు. అనంతరం అత్యాచారం చేసి కర్రతో దాడిచేసి హత్య చేశారు. మృతురాలి భర్త వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరు నింధితులను గుర్తించి అరెస్ట్ చేసినట్టు ఎస్‌పి తెలిపారు. ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో జరిగిన వివాదం అత్యాచారం, హత్యకు దారితీశాయన్నారు. అరెస్టు చేసిన ఇద్దరు నిందితులను కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్‌పి తెలిపారు.

వైసిపికి అలీ రాజీనామా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రముఖ సినీ హాస్య నటుడు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా మాజీ ప్రభుత్వ సలహాదారు అలీ వైసిపికి రాజీనామా చేశారు. శుక్రవారం ఈ మేరకు వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తన రాజీనామా లేఖను పంపారు. అలీ 2019 ఎన్నికలకు ముందు వైసిపిలో చేరారు. ఆ ఎన్నికల్లో గుంటూరు నుండి అసెంబ్లీ టికెట్‌ను ఆశించారు. కానీ టికెట్ దక్కలేదు. ఆ తర్వాత వైసిపి అధికారంలోకి వచ్చాక అలీని రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా నియమించింది. 2024 ఎన్నికల్లో ఆయన నంద్యాల ఎంపి టికెట్‌ను ఆశించారు. అయితే టికెట్‌ను పార్టీ నిరాకరించడంతో ఆయన ఎక్కడా ప్రచారం చేయకుండా వుండిపోయారు. ఆ తర్వాత ఎన్నికల్లో వైసిపి ఓటమిపాలై టిడిపి ప్రభుత్వం ఏర్పాటవడంతో అలీ వైసిపికి రాజీనామా చేసినట్లు తెలిసింది. ఆయన శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటున్నట్లు ప్రకటన చేశారు.

భూ సమస్య పరిష్కరించకపోతే ఉద్యమం

- దాడిచేసిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం
- పోలీసుల సమక్షంలో చర్చలు
- పరిష్కారానికి అధికారుల హామీ

ప్రజాశక్తి - గరుగుబిల్లి (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలంలోని శివ్వాం గ్రామం దళితులకు చెందిన భూములను పెత్తందారులు ఆక్రమించుకునేందుకు గత అనేక సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే గురువారం దళితులు సాగు చేస్తున్న భూముల వద్దకు వచ్చి వారిపై దాడికి పాల్పడ్డారని సిపిఎం నాయకులు ఎం.కృష్ణమూర్తి, వై.మన్మధరావు, బివి రమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.గంగునాయుడు అన్నారు. శుక్రవారం శివ్వాం దళితుల భూ సమస్యపై మండల తహశీల్దార్ జయ, పాలకొండ డిఎస్‌పి కృష్ణారావు, సిఐ మంగరాజు, ఎస్ఐ అమ్మన్నరావు ఆధ్వర్యంలో బాధితులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. 1970లో ప్రభుత్వం శివ్వాం గ్రామంలోని 14 దళిత కుటుంబాలకు సర్వే నెంబర్లు 20, 21, 23 ,26, 29, 30 లలో 22 ఎకరాల 80 సెంట్లకు డి-పట్టాలు మంజూరు చేసిందని, అప్పటినుంచి దళితులు ఆ భూములను సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే శివ్వాం గ్రామానికి చెందిన కొంతమంది బిసి వ్యక్తులు సర్వేనెంబర్ 102లోని భూమికి కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చి ఆ ఆర్డర్ ఈ దళితుల భూములపై తెచ్చినట్లు అధికారులను నమ్మబలికించి వారిని వెళ్లగొట్టారని వివరించారు. దళితులకు సదరు భూములు అప్పగించాలని, ఇతరులను ఆ భూమిలోకి రాకుండా నిరోధించాలని, ఆక్రమణలకు పాల్పడుతున్న పెత్తందారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ జయ, డిఎస్‌పి కృష్ణారావు స్పందిస్తూ.. శివ్వాం దళితుల భూ సమస్య న్యాయమైనదని, ఈ సమస్య పరిష్కారానికి కొద్దిరోజుల్లోనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులతో పాటు బాధితులు పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కృష్ణమూర్తి, తదితరులు

భద్రత రద్దుపై పెద్దిరెడ్డి పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

మంత్రిగా ఉన్నప్పుడున్న 5 ప్లస్ 5 భద్రతను కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులివ్వాలంటూ పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తనకున్న 4 ప్లస్ 4 భద్రతను యథాతథంగా ఉండేలా ఉత్తర్వులివ్వాలని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు వేశారు. వీటిని శుక్రవారం జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి విచారణ జరిపారు. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించారు. పెద్దిరెడ్డి న్యాయవాది నరసింహారావు వాదిస్తూ.. పిటిషనర్‌కు ప్రాణహాని ఉందని, గత భద్రతను కొనసాగింపు ఉత్తర్వులివ్వాలని కోరారు. మంత్రిగా ఉండగా ఉన్న 5 ప్లస్ 5 భద్రతను ఉపసంహరించడంపై పోలీసులు వివరణ కూడా ఇవ్వలేదన్నారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ, మంత్రిగా ఉండగా 5 ప్లస్ 5 భద్రతను మంత్రి కానప్పుడు కూడా ఇవ్వాలా? అని ప్రశ్నించింది. భద్రత విషయంలో ఉన్న నియమ, నిబంధనలు తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరింది. అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదిస్తూ, భద్రత వ్యవహారంపై 1997లో జిఓ 655 ప్రకారమే భద్రత ఉంటుందని చెప్పారు. ఇప్పుడు సాధారణ ఎమ్మెల్యేకు ఇచ్చే భద్రత ఉంటుందని చెప్పారు. ప్రాణహాని ఉందనుకుంటే అదనపు భద్రత కోసం జిల్లా ఎస్‌పికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిథున్‌రెడ్డికి గతంలో ఉన్న భద్రతను కొనసాగించేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలని న్యాయవాది వాదించారు. పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన హైకోర్టు విచారణను 8కి వాయిదా వేసింది.

జులై 21,22 తేదీల్లో ప్రపంచ కమ్మ మహాసభలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో జులై 21,22 తేదీల్లో జరిగే ప్రపంచ తొలి కమ్మ మహాసభలకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలతో పాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు మహాసభ వ్యవస్థాపకుడు జెట్టి కుసుమకుమార్ శుక్రవారం తెలిపారు. దేశ జనాభాల్లో 1.5 శాతం, ప్రపంచవ్యాప్తంగా 2.1కోట్ల మంది కమ్మ సామాజికతరగతుల వారు వర్గీయులు ఉన్నారని, వీరందరినీ ఒక వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రెండు రాష్ట్రాల్లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇద్దరు సిఎంలు కలవబోతున్నారనే వార్త తెలుగు రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చనీయాంశమైంది.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు రూ.50 కోట్లతో ప్రత్యేక డ్రైవ్

- మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వర్షాకాలంలో పట్టణ ప్రాంతాల్లో ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నియంత్రించేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సుమారు రూ.50 కోట్ల అంచనా వ్యయంతో తాగునీటి సరఫరా పైపుల లీకేజీల నియంత్రణకు, కాలువల్లో చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచేందుకు ఈ డ్రైవ్‌లో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సచివాలయంలో శుక్రవారం రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల వారీ ఆర్థిక స్థితిగతులు, పారిశుధ్య పరిస్థితుల మెరుగుదలతోపాటు సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై మంత్రి సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 17 కార్పొరేషన్ల కమిషనర్లు, నగర పంచాయతీల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ప్రాంతాల్లో తాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకు పైపుల లీకేజీని 24 గంటల్లో అరికట్టాలని ఆదేశించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 24 గంటలపాటు తాగునీరు అందించడంతోపాటు మురుగునీటి పారుదల పైపులు, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, వరద నీటి పారుదల కాలువలు ఏర్పాటు పనులు చేపట్టామన్నారు. ఇందుకోసం ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు ద్వారా రూ.5,350 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం నిధుల వినియోగానికి రాష్ట్ర వాటాను కేటాయించకుండా నిరుపయోగంగా వదిలేసిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయి ఉంటే కనీసం 50 శాతం మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య ఉండేది కాదన్నారు. ఈ నెలాఖరు కల్లా ఆ ప్రాజెక్టు అమలు గడువు కూడా ముగియనుందన్నారు. ఈ ప్రాజెక్టు కింద మిగిలిన నిధులను ఉపయోగించుకునేందుకు ప్రాజెక్టు కాలపరిమితిని పెంచాలని కోరుతూ ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులకు లేఖ రాశామన్నారు. అమృత-1 పథకం కింద కేటాయించిన నిధులు రూ.3,362 కోట్లలో కేవలం రూ.2,213 కోట్లను, అమృత-12 పథకం కింద కేటాయించిన నిధులు రూ.8,078 కోట్లలో కేవలం రూ.360 కోట్లను గత ప్రభుత్వం వెచ్చించిందన్నారు.

20 వేల బ్లాక్ స్పాట్‌లను గ్రీన్ స్పాట్లుగా మార్పు

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంతాల్లో చెత్తను ఎక్కువగా వేసే దాదాపు 20 వేల బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటిని గ్రీన్‌స్పాట్లుగా మార్చేందుకు రాష్ట్ర కార్యాలయంలో డ్యాష్ బోర్డు ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈ వ్యవస్థను కూడా గత ప్రభుత్వం నీరుగార్చిందని, మరో వారం రోజుల్లో ఈ వ్యవస్థను పునరుద్ధరించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

ఈ సమావేశంలో పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, ఎపి అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి హరిత పాల్గొన్నారు.

రూ.3385 కోట్ల మళ్లింపు

- పోలవరం నిధులలుపక్కదారి
- శ్వేతపత్రంలో వెల్లడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన 3,385 కోట్ల రూపాయలను గత ప్రభుత్వం దారి మళ్లించినట్లు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన శ్వేతపత్రంలో ఈ విషయం పేర్కొన్నారు. ఆ నిధుల వివరాలను సమర్పించకపోవడంతో కేంద్రం ఇవ్వాల్సిన నిధులనూ తొక్కిపట్టింది. శ్వేతపత్రంలో పేర్కొన్న అంశాల ప్రకారం 2014 నుండి 2019 వరకూ రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై రూ.11,762 కోట్లను ఖర్చు చేసింది. వాటిల్లో రూ.6764.16 కోట్లను కేంద్రం విడుదల చేసింది. మిగతా నిధుల చెల్లింపులో జాప్యం చేసిందని పేర్కొన్నారు. '2019లో ప్రభుత్వం మారిన తరువాత నుండి 2024కి మధ్యలో కేంద్రం రూ.8,382.11 కోట్లను రాష్ట్రానికి ఇచ్చింది. వీటిల్లో రూ.4996.53 కోట్లను ప్రాజెక్టు పనులకు ఖర్చు చేశారు. మిగిలిన నిధుల్లో రూ.3,385.58 కోట్లను వేరే అవసరాలకు మళ్లించారు. దీంతో ప్రాజెక్టు పనులు చేసేందుకు నిధుల కొరత ఉత్పన్నమైంది. 2024 మే 31 నాటికి రూ.2697 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి ఇది భూసేకరణ, పునరావాసం, పునర్నిర్మాణం పనులపై ప్రభావం చూపింది.' అని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. బిల్లులు ఇవ్వకపోవడంతో ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలన్నీ పనులు నిలిపేసినట్లు తెలిపారు.

మరోవైపు 2020లో వచ్చిన వరదల వల్ల ఎగవకాఫర్ డ్యామ్‌లో గ్యాప్‌లను పూడ్చకపోవడంతో నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉండటం వల్ల దిగువన ఉన్న డయాఫ్రం వాల్ దెబ్బతిందని తెలిపారు. వాల్ ఎదురుభాగంలో 50 అడుగులకుపైగా గుంటలు పడటంతో డయాఫ్రం వాల్ ఎంత దెబ్బతింది అనేది అంచనా వేయలేకపోయినట్లు పేర్కొన్నారు. రెండు సంవత్సరాల ఆరునెలల తరువాత అంచనా వేసినట్లు తెలిపారు. 'దీనిపై పరిశీలనకు నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్(ఎన్‌హెచ్‌పిసి)ని నియమించారు. పరిశీలించిన నిపుణులు ప్రస్తుతం దెబ్బతిన్న ప్రాంతాల్లో రింగ్ బండ్ పద్ధతిలో నిర్మాణం చేపట్టాలని, లేదా మొత్తం గోడ నిర్మించాలని సూచించారు. దీన్ని 2023 మార్చి ఐదోతేదీన జరిగిన డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్ అంగీకరించింది. దీన్ని అప్పటి ఏజెన్సీ మేఘా, బావర్ కంపెనీలూ అంగీకరించాయి. అయితే మరమ్మతులు చేసిన తరువాత అది పటిష్టంగా ఉంటుందా లేదా అనే అంశంపై ఎన్‌హెచ్‌పిసి ఎటువంటి హామీని ఇవ్వలేదు. దీంతో బావర్ కంపెనీ మరో ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ప్రస్తుతం డయాఫ్రం వాల్‌తోపాటు నదిపొడవున మరొకవాల్ నిర్మించాలని సూచించింది. దీన్ని సిడబ్ల్యుసికి పంపించారు. తొలుత సిడబ్ల్యుసి నిపుణులు పరిశీలించి కొత్తవాల్ నిర్మాణం లేదా రిపేర్లకు అనుమతించారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. అక్కడ పెండింగ్‌లో ఉంది.' అని వివరించారు. కొత్త వాల్ నిర్మాణానికి రూ.970 కోట్ల వరకూ అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు.

'ఉక్కు'పై స్పందించరేం ?

- ప్రగతిశీల మహిళా సంఘం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుంటామని ఎన్నికల ముందు చెప్పిన టిడిపి, జనసేన నేతలు అధికారంలోకి వచ్చాక మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.లక్ష్మి అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారమూ కొనసాగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను రద్దు చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటన చేయాలని, సొంత గనులు కేటాయించి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ యార్డులను అమ్మడం, లీజుకు ఇవ్వడం చేయొద్దని, ఉక్కు భూములను పరిరక్షించాలని కోరారు. గంగవరం పోర్టును గత జగన్ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అదానీకి అప్పజెప్పిందని, ఆ ఒప్పందాన్ని రద్దు చేసి ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణ కారణంగా సామాజిక రిజర్వేషన్లకు విఘాతం కలుగుతుందని తెలిపారు. దీక్షల్లో పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డికెఎస్.రోహిణి దేవి, సభ్యులు నిర్మల, లక్ష్మి పాల్గొన్నారు.

ఎయు, ద్రవిడ వర్సిటీల విసిలు రాజీనామా

- బాధ్యతల నుంచి వైదొలిగిన ఎయు రిజిస్ట్రార్

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆంధ్రా యూనివర్సిటీ విసి, రిజిస్ట్రార్, ద్రావిడ వర్సిటీ విసిలు శుక్రవారం తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఆ మేరకు వారి రాజీనామా పత్రాలను రాష్ట్ర గవర్నర్‌కు పంపారు. ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతిగా పివిజిడి.ప్రసాద్ రెడ్డి 2020లో బాధ్యతలు చేపట్టారు. 2023లో ఆయన పదవీకాలం ముగిసినా రెండోసారి ఆయన్నే మరలా నియమించారు. దీంతో ఈ ఏడాది జనవరి 17న బాధ్యతలు చేపట్టారు. మరో రెండున్నరేళ్ల పదవీ కాలం మిగిలి ఉండగానే రాజీనామా చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆంధ్ర యూనివర్సిటీ ప్రతిష్టను ఆయన దెబ్బతీశారని విద్యార్థి సంఘాలు, ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ కమిటీ 13 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న నేపథ్యంలో విసి రాజీనామా ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ఆచార్య వి.కృష్ణమోహన్ పదవీకాలం ముగియడంతో ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జేమ్స్ స్టీఫెన్ కూడా గురువారం సాయంత్రం తన అదనపు బాధ్యతల నుండి వైదొలిగారు. ఆయన స్థానంలో ఎయు అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబుకు రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

చిత్తూరులోని ద్రావిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక అన్ని వర్సిటీల విసిలు, రిజిస్ట్రార్లు రాజీనామాలు చేస్తున్న క్రమంలో మధుజ్యోతి కూడా తన పదవీ నుంచి తప్పుకున్నారు.

మొదటిదశ పూర్తికి నాలుగేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీ వారి సూచనల మేరకు నిపుణులను నియమించామని చెప్పారు. అలాగే కెనడా, అమెరికాకు చెందిన ఇద్దరేసి నిపుణులు ప్రాజెక్టును పరిశీలించి భవిష్యత్‌లో ఏమి చేయాలనే అంశంపై సలహాలు ఇస్తారని పేర్కొన్నారు. ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్(ఇసిఆర్‌ఎఫ్) గ్యాప్-1, గ్యాప్-2కు సంబంధించి వైబ్రోస్టోన్ కాలమ్ విధివిధానాలను నిపుణులు ప్రాతిపాదిస్తారని, దీన్ని ఆమోదించాల్సి ఉందని పేర్కొన్నారు.. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో రూ.4167.53 కోట్ల విలువైన పనులు జరిగాయని, ఒడిస్సా, చత్తీస్‌ఘడ్, తెలంగాణాలతో ముంపు వివాదాలను పరిష్కరించడం, ప్రాజెక్టుకు సంబంధించిన 2వ సవరణ అంచనాకు ఆమోదం పొందడం వంటివాటికి సంబంధించి ఎటువంటి స్పష్టమైన చర్య కూడా లేదని వివరించారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ సూచనను పెడచెవిన పెట్టి ఏజెన్సీని మార్చడం అత్యంత నష్టకరమని చెప్పారు. ఎగువ కాపర్‌డ్యామ్ గ్యాపులు పూడ్చకపోవడం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతిందని నిపుణులు చెప్పారన్నారు. పిపిఎ సమావేశంలోనూ అప్పటి వరకూ ఉన్న నవయుగ ఏజెన్సీని మార్చాల్సిన అవసరం లేదని సూచించారని, అలా జరిగితే నష్టం జరుగుతుందని చెప్పినా ప్రభుత్వం ఎటువంటి అనుమతులూ లేకుండా పనులు నిలిపేయించిందని చెప్పారు. కొత్త కాంట్రాక్టర్‌ను నియమిస్తే పనులు ప్రారంభానికి పదినెలల సమయం పడుతుందని, ఇది ప్రాజెక్టును పూర్తి చేయడంలో ఆలస్యానికి కారణమవుతుందని సూచించారు. అలాగే ఏదైనా సమస్య తలెత్తితే ఎవరు బాధ్యత వహించాలనేదానిపై సమస్య వస్తుందనీ పిపిఎ అథారిటీ పేర్కొందని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీని మార్చడం వల్ల అదనపు వ్యయం అవుతుందని పిపిఎ సూచించిందనీ అయినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పైగా చట్టసభల్లోనూ ఏడాదికి ఆ ఏడాది ప్రాజెక్టు పూర్తి గడువునూ పెంచుకుంటూ పోయారని అన్నారు. 2021 ఖరీఫ్‌కు నీరిస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి 2024లో మాట్లాడుతూ 2025 ఖరీఫ్‌కు నీరిస్తామని చెప్పారని ఇంకతంటే అన్యాయం మరొకటి లేదని పేర్కొన్నారు. అలాగే ఇటీవల వచ్చిన వరదలకు ప్రాజెక్టు ప్రస్తుత లెవల్‌కు నీరు చేరకముందే ఎగువ ప్రాంతాల్లో ప్రతిపాదిత ముంపు కంటే ఎక్కువ ప్రాంతాలు మునిగిపోయాయని, దీనిపై పున:సమీక్ష చేసే అవకాశం ఉందా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సిఎం స్పందిస్తూ కేంద్రం సాయంతో అన్ని పనులూ చేస్తామని వివరించారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అన్యాయం వల్ల గిరిజనులు ఇబ్బందులు పడ్డారని, పక్క రాష్ట్రాలతోనూ సమస్యలు ఉత్పన్నం అయ్యాయని పేర్కొన్నారు. దీనిపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో అప్పులబాధతో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు శుక్రవారం చోటుచేసున్నాయి. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం కుమారకాల్వ గ్రామానికి చెందిన కౌలు రైతు గడ్డం రాజా (44) ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని గత కొన్నేళ్లుగా వరి, వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటలను సాగు చేస్తున్నారు. పంటల సాగు కోసం రూ.10 లక్షల వరకు అప్పులు చేశారు. ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. అప్పులు తీర్చలేక, రుణదాతల ఒత్తిళ్లు ఎక్కువ కావడంతో వేంపల్లెలోని ఐటిఐ కళాశాల వెనుక పురుగుల మందు తాగారు. బంధువులకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్న విషయం చెప్పారు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా రాజా మృతి చెంది ఉన్నారు. ఆయన భార్య సునీత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలోని చైతన్య కాలనీకి చెందిన ముంటిమడుగు నాగన్న (45) తనకున్న 1.30 ఎకరాల పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల తన పొలంలో రెండుసార్లు బోర్లు వేయించినా నీరు పడలేదు. కుటుంబ పోషణ, పొలం పెట్టుబడులు, బోరు బావుల నిమిత్తం సుమారు రూ.15 లక్షల వరకు అప్పులు చేశారు. నీటితడి సరిగా అందక, దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయారు. అప్పులు తీర్చే మార్గం లేక మనోవేదనతో పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు ఆయన్ను అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. నాగన్న భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - పెనుగొండ

పొలంలో తెగిపడిన విద్యుత్ తీగ తగిలి కౌలు రైతు మృతి చెందిన సంఘటన పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడలి గ్రామానికి చెందిన తానేటి గంగయ్య (58) ఎకరం పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. పొలంలో దమ్ము చేయించేందుకు గురువారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లారు. పొలంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైరును గమనించకుండా దానిపై కాలు వేశారు. దీంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. పొలానికి వెళ్లిన గంగయ్య ఇంటికి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు గుర్తించారు. పెనుగొండ ఎస్ఐ షేక్ సుభాని కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై విద్యుత్ శాఖ ఎఇ పి.రాంబాబు మాట్లాడుతూ.. డమ్మీ వైరు తెగి ఎల్‌టి లైన్‌కు తగలడంతో విద్యుత్ ప్రవహించి గంగయ్య మృతి చెందినట్లు భావిస్తున్నామని తెలిపారు.

ప్రతి కార్యకర్త సమస్యనూ పరిష్కరిస్తా..

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు
- లోకేష్ సమక్షంలో బాధ్యతలు స్వీకరణ

టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావును అభినందిస్తున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రతి కార్యకర్త సమస్యనూ పరిష్కరిస్తానని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. కార్యకర్తలకు న్యాయం చేయకుంటే తన పాత్రను సక్రమంగా చేయనట్లు భావిస్తానని చెప్పారు. ప్రతి నాయకుడికీ, కార్యకర్తకూ అండగా ఉంటానని తెలిపారు. ఏ పని ఉన్నా పార్టీ కార్యాలయానికి వస్తే కచ్చితంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో నూతన అధ్యక్షులుగా పల్లా బాధ్యతలు స్వీకరించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, సీనియర్ నాయకులు టిడి జనార్ధన్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సభలో శ్రీనివాసరావు మాట్లాడారు. అధికారం ఉందని ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా వ్యవహరించొద్దన్నారు. అందరం ప్రజాస్వామ్యవాదులమని, మన మూలాలు ప్రజాస్వామ్యం అని చెప్పారు. గత ప్రభుత్వం అధికారాన్ని అపహాస్యం చేస్తూ ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి అణగదొక్కేందుకే అధికారాన్ని వినియోగించిందని పేర్కొన్నారు. సీనియర్ నేతలకు సముచిత స్థానం కల్పిస్తూనే యువతను ప్రోత్సహించాలని చెప్పారు. చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. లోకేష్ నుంచి యువత నాయకత్వ విలువలను నేర్చుకోవాలని సూచించారు.

3 నెలల్లో రాజకీయ ప్రేరేపిత కేసులు తొలగింపు

రాజకీయ ప్రేరేపిత కేసులను మూడు నెలల్లో తీయించేలా కృషి చేస్తామని శ్రీనివాసరావు అన్నారు. ఎఫ్ఐఆర్ అయ్యి కోర్టులో ఉన్న కేసులను సంవత్సరంలో తొలగించేలా చూస్తామన్నారు. పోలవరం, రాజధాని అమరావతి, ఆర్థిక రాజధానిగా విశాఖ, రాయలసీమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నాయకులు పివిఎన్ వర్మ, తెనాలి శ్రావణ్ కుమార్, కెఎస్ జవహర్, రామరాజు, అశోక్‌బాబు, పోతినేని శ్రీనివాస్ తదితరులు పల్లాకు అభినందనలు తెలిపారు.

పార్టీకి, ప్రభుత్వానికి వారధి : లోకేష్

పార్టీకి, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పల్లా కృషి చేయాలని నారా లోకేష్ ఆకాంక్షించారు. పార్టీ అధ్యక్షులుగా బిసి నేత పల్లాను ఎంపిక చేయడం టిడిపి బిసిలకు ఇచ్చే ప్రాధాన్యతకు మరో నిదర్శనమని తెలిపారు.

పార్టీ మరింత బలోపేతం కావాలి: చంద్రబాబు

టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావుకు అభినందనలు తెలుపుతూ టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు పెట్టారు. పల్లా బాధ్యతలు స్వీకరించిన తరువాత చంద్రబాబును ఉండవల్లిలోని నివాసంలో కలిశారు. మీ సమర్ధ నాయకత్వంలో పార్టీ మరెన్నో విజయాలను సాధిస్తుందని, మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నానని పల్లానుద్దేశించి చంద్రబాబు పేర్కొన్నారు.

పోలవరం పాపం చంద్రబాబుదే

- మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్టును నాశనం చేసింది చంద్రబాబు నాయుడేనని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టుపై పూర్తి అబద్ధాలు, అసత్యాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని రకాల అనుమతులు సాధించి పనులు మొదలు పెట్టింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చాక పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కేవలం డబ్బులు దండుకునే కార్యక్రమంగా చంద్రబాబు నాయుడు చేపట్టారని అన్నారు. కేంద్రం నిర్మించాల్సిన జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు తామే నిర్మిస్తామని ఎందుకు తీసుకున్నారో చెప్పాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఎటిఎంగా వాడుకుంటున్నారని అన్నారని గుర్తుచేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు, నదీ డైవర్షన్ పనులు పూర్తికాకుండానే డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టడం వల్లే ఈ విధ్వంసం జరిగిందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు అంశంలో చంద్రబాబు తప్పులు చేసి జగన్‌మోహన్‌రెడ్డిపైకి నెడుతున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో ఎలాంటి తప్పులు జరగలేదని, తప్పులన్నీ చంద్రబాబు ప్రభుత్వం చేసి తమపై నెపం నెట్టడం సరైందికాదని అన్నారు.

సీనరేజ్‌లో భారీ మార్పులు

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఖనిజాలకు సంబంధించిన సీనరేజ్‌లో మార్పులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో గతంలో జారీ చేసిన మార్గదర్శకాలను మార్పు చేసేందుకు గనుల శాఖ సన్నాహాలు ప్రారంభించింది. అన్ని చిన్న తరహా ఖనిజాలపై సీనరేజ్‌ను ఒకే తరహాలో ఉంచేలా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. సీనరేజ్ రుసుమును 2020 ఫిబ్రవరిలో ఒకసారి సవరించగా, 2021 జూన్‌లో మరోసారి సవరించారు. ఆ తరువాత 2023లో మరోసారి సవరించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. అప్పట్లో తీసుకున్న నిర్ణయం మేరకు గ్రానైట్ మినహా మిగిలిన ఖనిజాలకు వంద శాతం సీనరేజ్‌గా నిర్ణయించగా, గ్రానైట్‌కు 50 శాతంగా నిర్ణయించారు. ఇప్పుడు అన్ని రకాల ఖనిజాలకు ఒకే విధంగా సీనరేజ్ ఉండేలా చూడాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

అలాగే గనులకు సంబంధించిన వార్షిక లీజు మొత్తంపై మూడు రెట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా వసూలు చేసే విధానం ఉండగా, దానిని కూడా మార్పు చేయాలని యోచిస్తున్నారు. ఈ మొత్తాన్ని ఇప్పటివరకు ఒకే విడతగా వసూలు చేస్తున్నారు. దీనిని కూడా కొంతవరకు మార్పులు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది గనుల అనుమతులను పునరుద్ధరించే సమయంలో పది రెట్లు డీడ్ నిధులను వసూలు చేసే విధానం ఉండగా, దానిపైనా కొత్త విధానాన్ని తీసుకువచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

పక్క రాష్ట్రాల్లో అధ్యయనం

మార్పులకు సంబంధించి కొంత మేరకు కసరత్తు జరిగినప్పటికీ, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను కూడా అధ్యయనం చేయాలని నిర్ణయించారు. గనుల లీజులు తీసుకుంటున్న స్టేక్ హోల్డర్లతో కూడా సంప్రదింపులు చేసి తుది నిర్ణయం తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

రైతు భరోసా కేంద్రం వద్ద ధర్నా చేస్తున్న రైతులు

ధాన్యం బకాయిలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ధాన్యం బకాయి సొమ్ములను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏలూరు సుంకరవారితోటలోని రైతుభరోసా కేంద్రం వద్ద రైతులు, కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. ధాన్యం సొమ్ములివ్వకపోతే సార్వా సాగు చేయలేమంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని నినదించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ధాన్యం బకాయి సొమ్ము చెల్లింపుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ధాన్యం అమ్మి రెండు నెలలు దాటిపోతున్నా సొమ్ములు చెల్లించకపోవడం అన్యాయమని అన్నారు. ధాన్యం బకాయిల కోసం అన్నదాతలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో దాదాపు రూ.240 కోట్లు రైతులు, కౌలు రైతులకు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఖరీఫ్ సాగు సమయం కావడంతో పెట్టుబడికి సొమ్ములు లేక అన్నదాతలు అల్లాడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు భరోసా కేంద్రం అధికారికి వినతిపత్రం అందజేశారు.

విపత్తుల పట్ల అప్రమత్తం

- హోంమంత్రి వంగలపూడి అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో తుపాను, భారీ వర్షాలు, పిడుగుల పట్ల అప్రమత్తంగా వుండాలని అధికారులను హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయానికి మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం వెళ్లారు. కార్యాలయంలోని ఎమర్జెన్సీ అలర్ట్ కేంద్రాన్ని సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె అక్కడి నుండే ఎనిమిది జిల్లాల కలెక్టర్లు, డిఆర్‌ఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ద్రోణి ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తంగా వుంచాలన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుండాలన్నారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, కృష్ణా, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినట్లు మంత్రి దృష్టికి అధికారులు తెచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధిలో అత్యధికంగా 184 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. భారీ వర్షాల వల్ల సంభవించే పరిస్థితులపై అధికారులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. నాసిక్, భద్రాచలం వంటి ప్రాంతాల్లో వర్షాలు, వరదల పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుని గోదావరి తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విపత్తుల నిర్వహణశాఖ ఇడి సి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపాదనలకే జింకల పార్కు

- ఏటా వేల ఎకరాలు నష్టపోతున్న రైతులు
- గతంలో ఇచ్చిన హామీని చంద్రబాబు నెరవేర్చాలి

ఆలూరు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న జింకలు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

వరుణుడిపై భారం వేసి ఖరీఫ్ సీజన్‌లో రైతులు విత్తనాలు నాటారు. పొలంలో పొడుచుకొచ్చిన మొలకలు చూసి మురిసిపోయారు. సకాలంలో చినుకులు రాలుతుంటే చిరునవ్వులు చిందించారు. ఎదుగుతున్న పంటలను జింకలు మేసేయడంతో లబోదిబోమంటున్నారు. ఇదీ కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంతో పాటు పరిసర మండలాల్లోని రైతుల పరిస్థితి. ఖరీఫ్ సీజన్‌లో అత్యధికంగా పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, కంది పంటలను అన్నదాతలు సాగు చేశారు. ప్రస్తుతం విత్తనాలను, మొలకలు వచ్చిన, చిగురించిన పంటలను జింకలు తినేస్తున్నాయి.

కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని ఆదోని, ఆలూరు, ఆస్పరి, పత్తికొండ, దేవనకొండ, తుగ్గలి, హాలహర్వి, ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, గూడూరు, కల్లూరు, ఓర్వకల్లు, మిడుతూరు మండలాల పరిధిలోని వేల ఎకరాల్లో పంటలు జింకల దాడిలో దెబ్బతింటున్నాయి. గతేడాది ఖరీఫ్‌లో 25 వేల ఎకరాలకు పైగా పంటలను నాశనం చేసినట్లు అంచనా. సుమారుగా రూ. వంద కోట్ల మేర అన్నదాతలకు నష్టం వాటిల్లింది. ప్రతి ఏడాది ఇదే తంతు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో నల్లరేగడి పొలాలు విశాలంగా ఉండడంతో జింకల సంచారం ఎక్కువగా ఉంది. ఒక్కో మందకు 15 నుంచి 20 జింకలు సంచరిస్తూ పొలాల్లో తిరుగుతూ పంటలను నాశనం చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారుల సర్వేలో తొమ్మిది వేలకు పైగా జింకలున్నట్లు గుర్తించారు.

2014లో కర్నూలులో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జింకల పార్కు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఏడాది ఆలూరు నియోజకవర్గం హోళగుంద మండల పరిధిలోని దేవరగట్టు ప్రాంతంలో జింకల పార్కు ఏర్పాటుకు 250 ఎకరాల భూమిని సర్వే చేశారు. దీనికోసం గతంలో రూ.53.26 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. అటవీశాఖ అధికారులు తుంగభద్ర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలోని 35, 36, 37 బీట్ కంపార్ట్‌మెంట్‌లో 12 అడుగుల ఎత్తులో కంచె వేయాలని నిర్ణయించారు. దీనికోసం రూ.29.65 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. అలా కాకుండా పార్కు ఏర్పాటు చేస్తే రూ.14.72 కోట్లు అవుతుందని, ఐదేళ్లపాటు జింకల నిర్వహణకు రూ.29.65 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం జింకల పార్కుపై దృష్టి సారించలేదు. అప్పటి కార్మిక శాఖ మంత్రిగా ఉన్న గుమ్మనూరు జయరాం కూడా పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ కూడా ఆచరణకు నోచుకోలేదు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో ఇప్పుడైనా జింకల పార్కు ఏర్పాటు చేసి రైతుల పొలాలు జింకల బారిన పడకుండా కాపాడాలని రైతులు కోరుతున్నారు.

రూ.30 వేల వరకూ నష్టం

గత ఏడాది రెండెకరాల్లో పత్తి పంట వేసాను. విత్తనం వేసినప్పటి నుంచి కాపు వచ్చేంత వరకు జింకల బెడద నుండి కాపాడుకునేందుకు రాత్రి, పగలు కాపలా కాశాం. అయినా జింకలు గుంపులుగా వచ్చి పంటను తిని నాశనం చేశాయి. ఎకరాకు రూ.60వేల వరకూ పెట్టుబడి పెట్టాను. జింకలు పంటను తినేయడం వల్ల రూ.30వేల వరకూ నష్టం వచ్చింది.

- మహాదేవ, మనేకుర్తి, ఆలూరు మండలం.

తగిన చర్యలు చేపట్టాలి

ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని రైతుల పంట పొలాలను కాపాడాలి. అనేకసార్లు జిల్లా అధికార యంత్రాంగానికి వినతి పత్రాలు ఇచ్చాం. ఆందోళనలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఏమాత్రం ఫలితం లేదు.గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీని ఇప్పుడైనా నెరవేర్చాలి. జింకల బారి నుంచి రైతాంగాన్ని ఆదుకునేందుకు తగిన చర్యలు చేపట్టాలి.

- జి.రామకృష్ణ, రైతు సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి

పరిహారం అందించేందుకు చర్యలు

గతంలో జింకల పార్క్‌కు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. ప్రస్తుతం తుంగభద్ర ప్రాంతంలో జింకలు తినేందుకు ప్రత్యేకంగా పంటలు పండిస్తున్నాం. జింకల వల్ల పంటలు నష్టపోయిన రైతులు... మండల వ్యవసాయ అధికారి ద్వారా పంట నష్టపోయినట్లు ధృవీకరణ పత్రం తీసుకుని, దానిని తమకు అందజేస్తే ప్రభుత్వానికి పంపి అటవీ శాఖ ద్వారా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

తేజస్విని,
ఫారెస్ట్ రేంజ్ అధికారి

బోనులో చిక్కిన చిరుత

ఎట్టకేలకు చిక్కిన చిరుత

- తిరుపతి జూకు తరలింపు

ప్రజాశక్తి - మహానంది (నంద్యాల జిల్లా)

నంద్యాల జిల్లా మహానంది శిరివెళ్ల మండలాల పరిధిలోని పచ్చర్ల గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ షేక్ మెహమున్నీసాను తీవ్రంగా గాయపరిచి చంపిన చిరుత పులి ఎట్టకేలకు శుక్రవారం బోనులో చిక్కింది. నంద్యాల ప్రాజెక్టు టైగర్ ఫీల్డ్ డైరెక్టర్ బిఎన్ఎన్ మూర్తి, నంద్యాల సబ్ డిఎఫ్ఒ శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు మూడు బోన్లు, సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. పచ్చర్ల టోల్‌గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన బోనులో శుక్రవారం తెల్లవారుజామున చిరుత చిక్కింది. చిరుతను పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు తీవ్రంగా శ్రమించారు. దీంతో పచ్చర్ల గ్రామ వాసులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. చిరుతను చూడడానికి స్థానికులతో పాటు ప్రయాణికులు ఎగబడ్డారు. అధికారులు చిరుతకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి తిరుపతి జూకు తరలించారు.

100 కోట్ల జనం జేబుకు చిల్లు

- మొబైల్ ఛార్జీల మోత
- జియో బాటలో ఎయిర్‌టెల్
- త్వరలోనే వొడాఫోన్ ఐడియా దెబ్బ
- ఆదాయాలు పెరిగినా భారీగా వడ్డింపు
- వినియోగదారుల ఆందోళన

న్యూఢిల్లీ : దేశంలో ఇప్పటికే అధిక ధరలతో అల్లాడుతోన్న ప్రజలపై తాజాగా మొబైల్ కంపెనీలు ఛార్జీల బాదుడును ప్రారంభించాయి. రిలయన్స్ జియో తమ వినియోగదారులపై 25 శాతం వరకు అదనపు భారం మోపగా.. అదే బాటలో భారతీ ఎయిర్‌టెల్ నిర్ణయం తీసుకుంది. మరో ప్రయివేటు టెల్కో వొడాఫోన్ ఐడియా త్వరలోనే ఛార్జీల పెంపునకు సమయత్తం అవుతోంది. దిగ్గజ మూడు టెల్కోల నిర్ణయాలతో దాదాపు 100 కోట్ల మంది వినియోగదారుల జేబులకు చిల్లు పడనుంది. వరుసగా మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ ధరల పెంపులో తొలి గిఫ్ట్ ఇదే కావడం గమనార్హం.

టెలికం పరిశ్రమలో పోటీ, టెక్నాలజీ కోసం పెట్టుబడులు పెరిగాయనే సాకుతో ఎన్‌డిఎ ప్రభుత్వ మద్దతుతో మొబైల్ నెట్‌వర్క్ కంపెనీలు టారిఫ్ ధరల పెంపును చేపట్టాయి. చివరి సారిగా 2021 డిసెంబర్‌లో దాదాపు 20 శాతం టారీఫ్‌లను పెంచాయి.

జియో మార్కెట్లోకి వచ్చిన 2016 చివర సమయంలో రూ.149కే అపరిమిత ఉచిత కాల్స్, డేటాను అందించింది. ఆ తర్వాత డేటాను తగ్గించడమే కాకుండా ఈ ప్లాన్ ధరను రూ.209కి చేర్చింది. తాజాగా 249కి పెంచింది. ఈ లెక్కన ఇకపై ఒక్కో వినియోగదారుడిపై ఏడాదికి కనీసం రూ.1200 భారం పెరిగినట్లు. ఇదే బాటలో మిగితా ప్రయివేటు టెల్కోలు ప్రయాణించాయి. చాపకింద నీరులా దాదాపుగా మూడు, నాలుగు సార్లు చార్జీలను పెంచాయి.

2024 ఫిబ్రవరి ముగింపు నాటికి రిలయన్స్ జియో 42.67 కోట్ల వినియోగదారులతో 40.18 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. భారతీ ఎయిర్‌టెల్ 38.26 కోట్లతో 32.97 శాతం వాటాను, వొడాఫోన్ ఐడియా 19.38 కోట్ల వినియోగదారులతో 18.93 శాతం వాటాలను కలిగి ఉంది. 2024 మార్చి ముగింపు నాటికి జియోకు ప్రతీ వినియోగదారుడి నుంచి రాబడి (ఎఆర్‌పియు) రూ.181.7గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్ ఎఆర్‌పియు రూ.209గా ఉంది. తాజా పెంపునతో ఆ కంపెనీలకు మరింత రాబడి పెరగనుంది.

పొంతన లేని లెక్కలు..

పలు ప్రపంచ దేశాల వినియోగదారల సగటు మొబైల్ బిల్ వ్యయంతో పోల్చితే భారత్‌లో తక్కువ ధరలు ఉన్నాయని టెలికం కంపెనీలు ప్రధాన వాదన. అందులో ప్రధానంగా సింగపూర్, మలేషియా, చైనా, ఫిలిప్పిన్స్, జపాన్, ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ దేశాల వినియోగదారుల సగటు వ్యయంతో పోల్చితే భారత్‌లో తక్కువ మొబైల్ చార్జీలు అమల్లో ఉన్నాయని పేర్కొంటున్నాయి. అయితే ఆయా దేశాల ప్రజల తలసరి ఆదాయంతో పోల్చితే భారతీయుల ఆదాయం అత్యల్పమన్న విషయాన్ని టెలికం కంపెనీలు చెప్పడం లేదు. అదే విధంగా భారత్‌తో పోల్చితే ఆయా దేశాల్లో వినియోగదారుల సంఖ్య చాలా తక్కువ. భారత్‌లో వాడకందారులు ఎక్కువ కాబట్టి.. ఛార్జీలు తక్కువగా ఉన్న ఎక్కువగా రెవెన్యూ వస్తుందనేది వాస్తవం.

ఐదేళ్లలో ఆదాయాలు రెట్టింపు..

తమకు ఆదాయాలు సరిపోవడం లేదని.. ఛార్జీలు మరింత పెంచాల్సిన అవసరం ఉందని టెలికం కంపెనీలు పదే పదే చేస్తున్న ప్రకటనలకు వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. గత ఐదేళ్లలో వాటి ఆదాయాలు దాదాపు రెట్టింపు అయ్యాయి. ఆర్థిక సంవత్సరం 2018-19 నాటి ఆదాయాలతో పోల్చితే.. 2023-24లో టెల్కోల రెవెన్యూ ఏకంగా 87 శాతం పెరిగి రూ.2.39 లక్షల కోట్లకు చేరిందని గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ సిఎల్ఎస్ఎ ఇటీవల వెల్లడించింది. 2023-24లో జియో స్థూల రెవెన్యూ 10.4శాతం పెరిగి రూ.1 లక్ష కోట్లను చేరగా.. నికర లాభాలు 11.48 శాతం ఎగిసి రూ.20,607 కోట్లుగా నమోదయ్యాయి. భారతీ ఎయిర్‌టెల్ నికర లాభాలు 10.5 శాతం తగ్గి రూ.7,467 కోట్లుగా ప్రకటించింది. కాగా.. సంస్థ రెవెన్యూ 7.8 శాతం పెరిగి రూ.1.50 లక్షల కోట్లకు చేరింది. 2023-24లో వొడాఫోన్ ఐడియా మార్కెట్ వాటా స్వల్పంగా తగ్గినప్పటికీ.. రెవెన్యూ మాత్రం యథాతథంగా రూ.42,382 కోట్లుగా చోటు చేసుకుంది. భారత టెల్కోలు లాభాలు, రెవెన్యూలను దండిగానే ఆర్జిస్తున్నప్పటికీ.. వినియోగదారులపై మళ్లీ భారం మోపాలనే యోచన ఆందోళకరం. ఇది ప్రజల పొదుపు శక్తిని దెబ్బతీయనుంది.

ఎయిర్‌టెల్ ఛార్జీలకు రెక్కలు

రిలయన్స్ జియో బాటలోనే భారతీ ఎయిర్‌టెల్ తమ వినియోగదారులపై భారం మోపింది. గురువారం జియో ప్లాన్లపై సరాసరి 12.5 శాతం నుంచి గరిష్టంగా 25 శాతం వరకు ధరలు పెంచేసింది. ఇదే క్రమంలో శుక్రవారం భారతీ ఎయిర్‌టెల్ తన వివిధ ప్లాన్‌లపై టారిఫ్‌లను 10-21 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రతీ వినియోగదారుడిపై సగటు రాబడి (ఎఆర్‌పియు) రూ.300 కంటే ఎక్కువగా ఉండాల్సిన అవసరం ఉందని ఎయిర్‌టెల్ పేర్కొంది. పెంచిన మొబైల్ టారిఫ్‌లు జులై 3 నుంచి అమల్లోకి రానున్నాయని తెలిపింది. ప్రస్తుతం ప్రధానంగా ఫీచర్ ఫోన్లలో ఉపయోగించే రూ.179గా ఉన్న ప్లాన్ ధరను ఇప్పుడు రూ.199కి చేర్చింది. మరో బేస్ ప్లాన్ రూ.265ను రూ.299కు చేర్చగా, రూ.299గా ఉన్న ప్లాన్ వ్యయాన్ని రూ.349కు పెంచింది.

ఆన్‌లైన్‌లోనూ ప్రత్యక్ష పన్ను వసూళ్ల సేవలు : బంధన్ బ్యాంక్

ముంబయి : తమ బ్యాంక్ ఆన్‌లైన్‌లోనూ ప్రత్యక్ష పన్నుల వసూళ్ల సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిందని బంధన్ బ్యాంక్ తెలిపింది. దేశ వ్యాప్తంగా తమ కస్టమర్లతో పాటు ఇతర ఖాతాదారులు కూడా దీన్ని ఉపయోగించుకోవచ్చని పేర్కొంది. ఆదాయపు పన్ను శాఖకు చెందిన టిన్ 2.0 ప్లాట్‌ఫాం ద్వారా ఈ సేవలను అందించనున్నట్లు తెలిపింది. తమ 1700 పైగా శాఖల ద్వారా ఆఫ్‌లైన్‌లో కూడా ప్రత్యక్ష పన్నుల చెల్లింపులను స్వీకరిస్తున్నట్లు గుర్తు చేసింది.

శ్రీరామ్ ఫార్మ్ నుంచి ఐదు పంట సంరక్షణ ఉత్పత్తులు

హైదరాబాద్ : ఐదు రకాల నూతన తరం పంట సంరక్షణ, స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులను ఆవిష్కరించినట్లు శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ తెలిపింది. హైదరాబాద్‌లో వీటిని ఛానెల్ భాగస్వాముల సమక్షంలో విడుదల చేసినట్లు ఆసంస్థ పేర్కొంది. కలుపు నిర్వహణ పరిష్కారానికి శ్రీరామ్ బికుటాను పరిచయం చేసినట్లు వెల్లడించింది. అదే విధంగా తన క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోలో శ్రీరామ్ సైషో, శ్రీరామ్ క్రోన్, శ్రీరామ్ ట్రెక్చురల్, స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ అయినా శ్రీరామ్ ప్రోటోబజ్‌ను పరిచయం చేసినట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ చబ్రా తెలిపారు.

సంపాదకీయం

స్వోత్కర్షలు...

గడచిన పదేళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం చేసిన రాజ్యాంగ వ్యవస్థల విధ్వంస పాలనను పదేపదే మెచ్చుకుంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి గురువారం చేసిన ప్రసంగం వెగటు పుట్టించింది. ఎన్నికల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన ఈ ప్రసంగం పాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోషులను శిక్షిస్తామనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలను లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా పేర్కొనకపోవడం సబబు కాదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని ప్రస్తావించకుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా ఉత్తరాదిన చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. పార్లమెంటరీ వ్యవస్థపై విశ్వాసం గురించి సుదీర్ఘంగా సూక్తులు వల్లించిన ఆ ప్రసంగంలో 17వ లోక్‌సభలో ప్రతిపక్షాలు మాట్లాడేందుకు ప్రభుత్వం అనుమతించలేదనే విషయాన్ని ఉద్దేశపూర్వకంగానే విస్మరించారు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటెన్ చేయడం, సభలో హోం మంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ మరచిపోయి పార్లమెంటు సక్రమంగా జరగాలని రాష్ట్రపతి హితోపదేశం చేయడం సర్కారు నిరంకుశ చరిత్రను కప్పిపెట్టే ప్రయత్నం తప్ప వేరేమీ కాదు.

గత పదేళ్లుగా దేశంలో మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేసి తగ్గినట్టుగా చూపగా అదంతా మోడీ సర్కారు గొప్పతనంగా ముర్ము పేర్కొనడం మసిబూసి మారేడు కాయ చేయడమే! వివక్షాపూరితమైన పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)ను గొప్పగా ప్రస్తుతించారు. మత పరంగా వివక్ష చూపుతున్న ఆ చట్టానికి వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా ఆందోళనలు సాగితే దాని గురించి ప్రస్తావించకుండా విదేశాల నుంచి వచ్చే శరణార్థులకు హుందాగా జీవించేందుకు ఇది ఉపయోగపడుతుందని రాష్ట్రపతి సెలవివ్వడం వక్రభాష్యం చెప్పడమే. ప్రజాస్వామ్య ప్రియులు ఆందోళనలు చేసినా పట్టించుకోకుండా పార్లమెంటు ఉభయ సభల్లో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకున్న కొత్త క్రిమినల్ చట్టాలు జులై ఒకటి నుంచి అమలులోకి రానున్నాయని రాష్ట్రపతి చెప్పడం మోడీ సర్కారు నిరంకుశ చర్యలను మరింత ముందుకు నెట్టడమే! రాజ్యాంగంలోని 370 అధికరణం రద్దు గురించి కూడా రాష్ట్రపతి గొప్పగా చెప్పడం దారుణమైన విషయం. ప్రకృతి సేద్యాన్ని గురించి, గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆర్గానిక్ పంటలకు ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. గరీబ్ కల్యాణ్ యోజన, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాలను వల్లె వేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం ఇంకా ఆచరణకు రాకపోయినా మహిళా సాధికారతకు ఎంతగానో తోడ్పడుతుందని చెప్పడం అంతుపట్టని అంశం. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎఫ్‌పిఓలతో పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసిందని గొప్పగా పేర్కొన్న రాష్ట్రపతి మద్దతు ధరల చట్టం గురించి మాట్లాడకపోవడం అన్నదాతల పట్ల ఈ సర్కారు చిన్నచూపునకు నిదర్శనం.

రాష్ట్రపతి ప్రసంగం ఆసాంతం స్వోత్కర్ష, పరనిందగానే సాగడం విచారకరం. గడచిన రెండు సాధారణ ఎన్నికలకు భిన్నంగా భారత ప్రజలు బిజెపికి సొంతంగా మెజార్టీని ఇవ్వకపోయినా మోడీ-అమిత్ షా ద్వయం గతంలో మాదిరిగానే పాలన సాగించాలని ప్రయత్నిస్తున్నారనడానికిది తాజా తార్కాణం. ప్రజలిచ్చిన తీర్పును తుంగలో తొక్కాలని చూస్తున్న ఇటువంటి ప్రయత్నాలను ప్రతిపక్షాలు ఉమ్మడిగా ప్రతిఘటించాలి. భారత రాజ్యాంగానికి, దాని మౌలికమైన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజాన్ని దెబ్బ తీస్తున్న కార్పొరేట్ మతతత్వ సర్కారు ఆటలు సాగనివ్వరాదు.

మహనీయుల మాట

మూఢ విశ్వాసాలను, హేతువాదానికి నిలబడని వాదనలను విశ్వసించకూడదు. సమాజం చైతన్యవంతంగా రూపొందాలంటే కాలాన్ని అనుసరించి పురోగమించాలి.

- డా॥ బి.ఆర్. అంబేద్కర్,

భారత రాజ్యాంగ నిర్మాత.

వ్యాఖ్య

తీరు మారని మోడీ రాజ్యం

ఈ దఫా మోడీ నాయకత్వంలో ఏర్పడింది ఎన్‌డిఎ మిశ్రమ ప్రభుత్వం గనక బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ నిరంకుశ, మతతత్వ కార్పొరేట్ ఎజెండాతో ముందుకు పోవడంలో తీవ్రమైన చిక్కులు ఎదుర్కోవలసి రావచ్చని కొన్ని వర్గాల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ ఆశాభావాల్లో కొన్ని అతి అంచనాలేనని చెప్పాలి. బిజెపి మెజార్టీ కోల్పోయి లోక్‌సభలో 240 స్థానాలకే పరిమితమైంది గనక మోడీ మూడో దఫా పాలనలో ఆయనగానీ ఆరెస్సెస్, బిజెపిలుగానీ అమలు చేయాలనుకున్న ఎజెండాలో కొన్నిటికి అదుపు చేయడం, నెమ్మదించడం జరగొచ్చు. ప్రజాస్వామ్య వ్యవస్థను, లౌకిక సూత్రాలను మరింత దెబ్బ తీసి ఏకీకృత నియంతృత్వాన్ని మళ్లీ రుద్దే విధంగా రాజ్యాంగ మార్పులు చేయడం ఇప్పుడు సాధించడం కష్టమే కావచ్చు. అయితే ఆర్థిక రంగంలో మోడీ విధానాల పరంగానూ, వ్యవస్థలను దెబ్బ తీసి నిరంకుశత్వం పెంచే పోకడలలోనూ మోడీ ప్రభుత్వ వైఖరిలో గుణాత్మకమైన మార్పేమీ వుండదు. ప్రతిపక్షంతో మోడీ సర్కారు ఘర్షణాత్మక వైఖరి, పార్లమెంటరీ సంప్రదాయాల పట్ల తృణీకరణ పార్లమెంటు సమావేశాల ప్రారంభంలోనే కనిపించింది. కొత్త స్పీకర్‌ను ఎన్నుకునే సందర్భంలో ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ స్థానం ఇవ్వడానికి ప్రభుత్వం నిరాకరించింది. ఆ విధంగా ఎన్నికపై ఏకాభిప్రాయం లేకుండా చేసింది. కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారం తర్వాత కొద్ది రోజులలోనే దాని నిరంకుశ నిర్బంధ పాలన నిర్మాణ చట్రం రంగంలోకి వచ్చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కింది కోర్టు బెయిల్ ఇస్తే హైకోర్టు కొట్టివేసింది. కేజ్రీవాల్ జైలు నుంచి బయటికి రాకుండా చేసేందుకై సిబిఐ అదే కేసులో మరోసారి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచింది. రచయిత్రి అరుంధతీ రాయ్‌పై ఒక కేసు నమోదైన తర్వాత 14 ఏళ్లకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఉపా కింద విచారణ జరిపేందుకు అనుమతి మంజూరు చేశారు. జులై 1 నుంచి మూడు నేర స్మృతులు (కోడ్స్) అంతకు ముందున్న నేర స్మృతులు శిక్షా స్మృతుల స్థానంలో అమలులోకి రానున్నాయి. ఈ కొత్త కోడ్స్‌లోని అనేక నిబంధనలు పౌరుల ప్రజాస్వామిక హక్కులపై అనేక రకాలైన ఆంక్షలు పెంచబోతున్నాయి. పౌరులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడంలో పోలీసులకు మరిన్ని అధికారాలు కల్పించడమే గాక...రాజద్రోహం వంటి వాటిని శిక్షించేందుకు కర్కోటకమైన అధికారాలు కట్టబెట్టనున్నాయి.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారం తర్వాత కొద్ది రోజులలోనే దాని నిరంకుశ నిర్బంధ పాలన నిర్మాణ చట్రం రంగంలోకి వచ్చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కింది కోర్టు బెయిల్ ఇస్తే హైకోర్టు కొట్టివేసింది. కేజ్రీవాల్ జైలు నుంచి బయటికి రాకుండా చేసేందుకై సిబిఐ అదే కేసులో మరోసారి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచింది. రచయిత్రి అరుంధతీ రాయ్‌పై ఒక కేసు నమోదైన తర్వాత 14 ఏళ్లకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ 'ఉపా' కింద విచారణ జరిపేందుకు అనుమతి మంజూరు చేశారు. జులై 1 నుంచి మూడు నేర స్మృతులు (కోడ్స్) అంతకు ముందున్న నేర స్మృతులు శిక్షా స్మృతుల స్థానంలో అమలులోకి రానున్నాయి. ఈ కొత్త కోడ్స్‌లోని అనేక నిబంధనలు పౌరుల ప్రజాస్వామిక హక్కులపై అనేక రకాలైన ఆంక్షలు పెంచబోతున్నాయి. పౌరులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడంలో పోలీసులకు మరిన్ని అధికారాలు కల్పించడమే గాక రాజద్రోహం వంటి వాటిని శిక్షించేందుకు కర్కోటకమైన అధికారాలు కట్టబెట్టనున్నాయి.

నిర్బంధ చట్టాలకు కోరలు

అమిత్ షాను మళ్లీ హోంమంత్రిగా నియమించడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ తదితర సంస్థలు ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని తమ కార్యకలాపాలు కొనసాగించబోతున్నాయి. తమకు వ్యతిరేకమైన ఏ ఇతర వ్యక్తులను లేదా వ్యవస్థలను, తమ అవసరాల కోసం బెదిరించి లొంగదీసుకోవలసిన వారి విషయంలోనూ ఇదే జరగబోతుంది. గత ప్రభుత్వ పాలన ఆఖరి దశలో తీసుకొచ్చిన టెలికాం చట్టం, ఐ.టి చట్టం నిబంధనలు ఇప్పుడు అమలులోకి రానున్నాయి. టెలికాం చట్టం 2023 జనవరి 26న పాక్షికంగా నోటిఫై అయ్యింది కూడా. బహిరంగ ఎమర్జన్సీ సమయంలో ఏ విధంగానైతే ఏదైనా మెసేజ్‌ను ఇంటర్నెట్ ద్వారా చేరవేయకుండా నిరోధించవచ్చునో ఆ విధంగా అడ్డుకోవడానికి ఈ చట్టం ప్రభుత్వానికి అవకాశమిస్తుంది. హోం శాఖ కార్యదర్శి అనుమతి వుంటే చాలు కేంద్ర సంస్థలు ఏ టెలికాం ప్రసారాన్నయినా ఆపేయడానికి 4 కేంద్ర సంస్థలకు అధికారం ఇస్తుంది.

కార్పొరేట్ హిందూత్వ కూటమి దాడి

ఎన్నికల తరుణంలో బడా వాణిజ్య వర్గం నిర్ద్వంద్వంగా నరేంద్ర మోడీకి మద్దతు ఇచ్చింది. బిజెపికి మెజార్టీ రాలేదని వార్తలు రాగానే స్టాక్ మార్కెట్ వణికిపోయింది. అయితే మోడీ నాయకత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వ ఏర్పాటు గురించి ప్రకటన రాగానే ఒక్కసారిగా పైకి లేచి కూచుంది. ఆర్థిక మంత్రిగా మళ్లీ నియమితమైన నిర్మలా సీతారామన్ తన తొలి ప్రకటనలోనే తదుపరి దఫా సంస్కరణలు తక్షణం చేపడతామని ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో పొందుపరచవలసిన తమ కోర్కెల జాబితాతో బడా వాణిజ్య వర్గం ఆర్థిక మంత్రి దగ్గర మంతనాలు జరుపుతున్నది. మోడీ మూడో సర్కారు ఏర్పాటుతో కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద విధానాలు పూర్తి ఊపుగా కొనసాగబోతున్నాయనే సంకేతం వస్తున్నది. నేషనల్ మానెటైజేషన్ పైప్‌లైన్ (ఎన్‌ఎంపి) వంటి ప్రైవేటీకరణ చర్యలు మరింతగా విచ్చుకుంటాయని భావించవచ్చు. ప్రభుత్వంలో మిత్ర పక్ష భాగస్వాములుగా వున్న తెలుగుదేశం పార్టీ, జెడి(యు) వంటి వాటి స్వభావం రీత్యా కూడా ఈ ఆర్థిక విధానాలకు ఎలాంటి ప్రతిఘటన వుండబోదని అర్థమవుతుంది.

హిందూత్వ రాజకీయాల కొనసాగింపు, మైనార్టీలను లక్ష్యంగా చేసుకునే దాడుల విషయంలోనూ ఎలాంటి విరామం వుండబోదు. మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి కొద్ది రోజులలోనే ఈ విషయం స్పష్టమైంది. ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లిములను లక్ష్యంగా చేసుకుని అనేక దాడి ఘటనలు జరిగాయి. చత్తీస్‌గఢ్‌లో రాయ్‌పూర్ సమీపంలోని అరంగ్‌లో పశువుల రవాణాదారులైన ముగ్గురిని మూక చంపివేసింది. పశువుల వ్యాపారం చేయడమే వారి నేరమైంది. బిజెపి పాలిత మధ్య ప్రదేశ్ మాండ్ల జిల్లాలో తమ ఇంటి రిఫ్రిజిరేటర్లలో పశుమాంసం నిల్వ పెట్టుకున్నారనే ఆరోపణలతో పదకొండు మందిని అరెస్టు చేశారు. ఆ తదనంతరం స్థానిక యంత్రాంగం అక్రమాక్రమణలనే నెపంతో ఆ పదకొండు మంది వ్యక్తుల ఇళ్లను కూల్చివేసింది. రాజస్థాన్ లోని జోధ్‌పూర్‌లో మత ఘర్షణల్లో 51 మంది అరెస్టయ్యారు. మతపరమైన విభజనతో సమీకరణలు చేయడం, మైనార్టీలు లక్ష్యంగా దాడులు జరపడం హిందూత్వ శక్తుల జీవ ధాతు రాజకీయం. కేంద్ర ప్రభుత్వం వీటిని అడ్డుకోవడం, అదుపు చేయడం జరగదు.

కేంద్రంలో జెడియు, టిడిపి

గుర్తించవలసిన విషయమేమంటే ఈ మిశ్రమ కూటమిలో బిజెపి ప్రధాన శక్తి. ఇద్దరు ప్రధాన మిత్రులుగా వున్న పార్టీలు టిడిపి, జెడి(యు)లకు ఏదైనా రాజకీయ విధానపరమైన వైఖరి తీసుకోగల శక్తిగాని, గట్టిగా నిలబడాలనే ఆసక్తి గాని లేవు. టిడిపికి సంబంధించినంత వరకూ దాని నాయకుడైన చంద్రబాబు నాయుడు దృష్టి ఆంధ్రప్రదేశ్‌లో తన స్థానం పటిష్టం చేసుకోవడంపైనే కేంద్రీకరించి వుంది. కేంద్రం పట్ల ఆయన వైఖరి ఎ.పి లో తన ప్రాధాన్యతా ప్రాజెక్టులకు నిధులు, ప్యాకేజీల గురించి సంప్రదింపులకు పరిమితమై వుంటుంది. ఇక జెడియు వరకూ తీసుకుంటే బీహార్ సరిహద్దుల పరిధి మించి వారికి మరేమీ పట్టదు. వచ్చే ఏడాది జరిగే శాసనసభ ఎన్నికల దృష్ట్యా తన స్థానాన్ని గట్టిపర్చుకోవడంపైనే జెడియు దృష్టి. ప్రతిపక్ష ఐక్యత కోసం పని చేసే సమయంలో ఈ వాస్తవాన్ని బుర్రలో పెట్టుకోవాలి.

విశాల ఐక్యత, వామపక్ష కీలక పాత్ర

పార్లమెంటులో ప్రతిపక్షం బలం పెరిగిన నేపథ్యంలో మోడీ ప్రభుత్వ విధానాలపై పోరాటం మరింత మెరుగ్గా సాగించవచ్చుననే విషయంలో సందేహం లేదు. ప్రభుత్వ దుశ్చర్యలను మరింత బాగా బహిర్గత పరచడానికిది దోహదపడుతుంది. అయితే ప్రజాస్వామ్యంపై మోడీ ప్రభుత్వ నిరంకుశ దాడులపై ప్రతిఘటన పెంపొందించడం మరింత ముఖ్యం. నయా ఉదారవాద విధానాలతో ప్రజల జీవనోపాధిపై సాగించే దాడులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు, నిరసనలు పెంపొందించాలి. ఈ సందర్భంలోనే వామపక్షాల పాత్ర కీలకమవుతుంది. ఎందుకంటే నయా ఉదారవాద విధానాలను హిందూత్వ భావజాలాన్ని నికరంగా నిరంతరంగా వ్యతిరేకించేది వామపక్షమే.

రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యం, సమాఖ్యతత్వం కాపాడుకోవడం వంటి విషయాల్లో ఇండియా వేదిక, విశాల ప్రతిపక్ష ఐక్యత ప్రధాన పాత్ర వహించాల్సి వుంటుంది. ప్రజల దైనందిన పోరాటాలలో ప్రజలను సమీకరించడంలో వామపక్షాలు కీలక పాత్ర పోషించాలి, నయా ఉదారవాద విధానాలపై మొత్తం వ్యతిరేక ఉద్యమాలతో వీటిని అనుసంధానం చేయాల్సి వుంటుంది. తద్వారా ప్రత్యామ్నాయ విధానాలను ఒక విశ్వసనీయ వేదికగా రూపొందించాలి. వామపక్షాలతో ముడిపడిన వివిధ ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వేదికలు అత్యంత విశాల ఐక్య కార్యాచరణను పెంపొందించాలి. హిందూత్వ కార్పొరేట్ కూటమికి వ్యతిరేకంగా ప్రతిఘటనను తీవ్రం చేయడానికి కొంత రాజకీయావరణం (జాగా) లభించిందనేది లోక్‌సభ ఎన్నికల పలితాల నుంచి తీసుకోదగిన ప్రధాన పాఠం.

(జూన్ 26 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సందర్భం

అందరికీ వైద్యం!

డెబ్బై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా అందరికీ వైద్యం కలగానే మిగిలింది. 144 కోట్లకు పైనే జనాభా కలిగిన మన దేశంలో ప్రజారోగ్యానికి ఖర్చు పెడుతున్నది జిడిపిలో 1.35 శాతం మాత్రమే అంటే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. పేద దేశమైనటువంటి క్యూబా తన జాతీయ ఆదాయంలో 12 శాతం ప్రజారోగ్యం కోసం ఖర్చు పెడుతుంది. బ్రిటన్, అమెరికా, స్వీడన్, జపాన్, జర్మనీ తదితర దేశాలు తమ జిడిపిలో దాదాపు పది శాతం ఖర్చు పెడుతున్నాయి. ప్రభుత్వం బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించదు. డాక్టర్ల ఖాళీ స్థానాలను భర్తీ చేయదు. మిషన్లను బాగు చేయదు. ప్రభుత్వ ప్రోత్సాహం ప్రైవేట్ ఆసుపత్రుల వైపే వుండటం వలన ధర్మాసుపత్రులు ధర్మానికి నడుస్తున్నాయి. దిక్కులేనివారు, అప్పు పుట్టనివారు, ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చులను భరాయించలేని వారికే ప్రభుత్వ వైద్యం దిక్కయింది.

వైద్యం వ్యాపారమైంది

మొత్తం 706 మెడికల్ కాలేజీలున్నాయి. అందులో 386 ప్రభుత్వ కళాశాలలు, 320 ప్రైవేటు మెడికల్ కాలేజీలున్నాయి. లక్షకు పైగా ఎంబిబిఎస్ సీట్లున్నాయి. అందులో సగం సీట్లు ప్రభుత్వ కాలేజీలోనూ మరో సగం సీట్లు ప్రైవేటు కాలేజీల్లో వున్నాయి. ప్రతి సంవత్సరం దాదాపు లక్ష మంది డాక్టర్లవుతున్నారు. లక్ష ఎంబిబిఎస్ సీట్లకు 24 లక్షల మంది నీట్ పరీక్ష రాశారు. ప్రభుత్వ కాలేజీలలోనూ ఫీజులు లక్షల్లో వసూలు చేయడానికి పూనుకుంటున్నారు. సీటు కొని ఎంబిబిఎస్ పూర్తయ్యేసరికి కోటి రూపాయలు ఖర్చవుతుంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ స్పెషలిస్ట్ అవ్వాలన్నా, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్ లాంటి మిషన్లు కొని ఆసుపత్రి ప్రారంభించాలన్నా మరి కొన్ని కోట్లు పెట్టుబడి పెట్టాలి. పెట్టుబడి లాభాలను కోరుకుంటుంది. లాభాలు రావాలంటే రోగుల దగ్గర నుండి రాబట్టాలి. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన డాక్టరు, ప్రాక్టీసు పెట్టిన మొదటిరోజు నుండి, అసలు, వడ్డీ ఎట్లా రాబట్టాలా అనే ఆలోచనలోనే వుంటాడు. డాక్టరుకు-రోగికి మధ్య డబ్బు ప్రమేయం లేనపుడే అందరికీ మెరుగైన వైద్యం లభిస్తుంది.



డా॥ కొల్లా రాజమోహన్

వైద్య వృత్తిలోకి కార్పొరేట్ హాస్పిటళ్లు, వైద్య రంగంలోకి విదేశీ పెట్టుబడులు ప్రవేశించటం వైద్యం వ్యాపారం కావాడానికి మరో కారణం. దాంతో ప్రభుత్వాసుపత్రుల స్థానాన్ని, కుటుంబ వైద్యుల స్థానాన్ని కార్పొరేట్ హాస్పిటళ్లు ఆక్రమించేశాయి. అపోలో హాస్పిటల్స్ భారతదేశంలోనే పూర్తి స్థాయి కార్పొరేట్ హాస్పిటల్‌గా అభివృద్ధి చెందింది. 10,000 పడకలతో 73 ఆసుపత్రులు వున్నాయి. విదేశీ పెట్టుబడుల ప్రవాహం అపోలోలో ఎక్కువగా వుంది.

మణిపాల్ హాస్పిటల్స్ భారతదేశంలో రెండవ అతి పెద్ద హాస్పిటల్ చైన్. దాని వెబ్‌సైట్ ప్రకారం, డజనుకు పైగా నగరాల్లో 33 కంటే ఎక్కువ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటళ్లను నిర్వహిస్తోంది. సింగపూర్ మల్టీ నేషనల్ కంపెనీ టెమా సెక్ మణిపాల్ హాస్పిటల్స్‌లో తన వాటాను 2023లో 59 శాతానికి పెంచింది. పాయ్, ఇతర పెట్టుబడిదారుల నుండి వాటాలను కొనుగోలు చేసింది. దీని విలువ 4.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆస్టర్ డీఎమ్ హెల్త్ కేర్ లిమిటెడ్ అనే మల్టీ నేషనల్ కంపెనీ సౌదీ, ఖతార్, జోర్డాన్, కువైట్, ఇండియాలలో వున్నది. ఇది రమేష్ హాస్పిటళ్లతో విలీనమైంది. మార్కెట్ కేపిటలైజేషన్ రూ. 17,588 కోట్లు.

“వైద్యం సరుకైంది. వైద్యం వ్యాపారమై, ఖరీదైపోయింది. కొద్దిమంది ధనవంతులు ఎంత ఖర్చయినా భరించి రోగాల నుంచి బయట పడుతున్నారు. మరణాన్ని వాయిదా వేస్తున్నారు. రోగం వచ్చి హాస్పిటల్‌లో చేరితే ఆస్తులు అమ్ముకోవాల్సిందే అనేది సామాన్య ప్రజల అనుభవం. వైద్య ఖర్చులు భరించలేక ప్రతి సంవత్సరం కోట్లాది మంది పేదరికం లోకి జారిపోతున్నటువంటి అవస్థ అందరికీ తెలిసిందే. సంవత్సరానికి ఆరు కోట్ల మంది ప్రజలు వైద్య ఖర్చులు భరించలేక పేదరికంలోకి నెట్టబడుతున్నారని ఓ సర్వే చెప్తున్నది.”

జులై 1 డాక్టర్స్ డే

వైద్యం ఖరీదైపోయింది

అమెరికా, యూరప్ దేశాల్లోని ఆధునిక వైద్య పద్ధతులు, ఆధునిక పరికరాలన్నీ మన దేశంలోనూ అందుబాటులో వున్నాయి. వ్యాధి నిర్ధారణకు సైన్స్ ఇతోధికంగా ఉపయోగపడింది. ఇదివరకు అసాధ్యం అనుకున్నటువంటి అనేక జబ్బులకు మందులు కనుక్కోగలిగారు. రకరకాలయిన ఆపరేషన్లు కొత్త పరికరాలతో సులువుగా చేయగల్గుతున్నారు. నూతన చికిత్సా పద్ధతులను కనుగొన్నారు. ఫిజిక్స్ అభివృద్ధి కావడం వలన లాపరోస్కోపిక్ సర్జరీ, రోబో సర్జరీ, న్యూక్లియర్ మెడిసిన్ అభివృద్ధి అయ్యాయి. సైన్స్ విజయం వైద్యంలో రోగ నిర్ధారణకు, చికిత్సకు ఎనలేని అవకాశాలను కల్పించింది. ఇటువంటి అత్యాధునిక వైద్యం కార్పొరేట్ ఆసుపత్రులలోనే లభ్యమవుతుంది. విశాల ప్రజానీకానికి ఉపయోగపడవలసిన సైన్స్ కార్పొరేట్ వ్యాపార సంస్థల చేతుల్లోకి వెళ్ళింది. వైద్యం సరుకైంది. వైద్యం వ్యాపారమై, ఖరీదైపోయింది. కొద్దిమంది ధనవంతులు ఎంత ఖర్చయినా భరించి రోగాల నుంచి బయట పడుతున్నారు. మరణాన్ని వాయిదా వేస్తున్నారు. రోగం వచ్చి హాస్పిటల్లో చేరితే ఆస్తులు అమ్ముకోవాల్సిందే అనేది సామాన్య ప్రజల అనుభవం. వైద్య ఖర్చులు భరించలేక ప్రతి సంవత్సరం కోట్లాది మంది పేదరికం లోకి జారిపోతున్నటువంటి అవస్థ అందరికీ తెలిసిందే. సంవత్సరానికి ఆరు కోట్ల మంది ప్రజలు వైద్య ఖర్చులు భరించలేక పేదరికంలోకి నెట్టబడుతున్నారని ఓ సర్వే చెప్తున్నది.

మందుల తయారీ లోనూ కార్పొరేట్ కబ్జా

మొత్తం ఆరోగ్య వ్యయంలో ఔషధ వ్యయం వాటా 29.6 శాతం వుంది. మేధో సంపత్తి హక్కులు, పేటెంట్ చట్టాలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందాల పేరున మందుల ఖరీదు రోజురోజుకూ పెరిగిపోతుంది. కార్పొరేట్ మందుల కంపెనీల లాభాలు ప్రతి సంవత్సరం పెరుగుతూ నేవున్నాయి. మందుల రేట్లు పెరుగుతూనే వున్నాయి. లాభాలు పెంచుకోవటం కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. నాసిరకం మందులు, నకిలీ మందులను అరికట్టని ప్రభుత్వాన్ని ఏమీ చేయలేని స్థితిలో ప్రజలున్నారు. పేటెంట్ పేరుతో మందుల ధరలు విపరీతంగా పెంచుకుంటూ పోతున్న కంపెనీలను అదుపు చేసే శక్తి ప్రభుత్వానికి లేదు. తక్కువ ధరకు నాణ్యమైన మందులను అందించిన ఐడిపిఎల్ లాంటి ప్రభుత్వ సంస్థలను మూసేశారు. ముడి సరుకుగా బేసిక్ మందును టన్నులలో కొని, మిల్లీ గ్రాములతో మందును తయారు చేసి భారీ లాభాలను సంపాదిస్తున్న కంపెనీలకు ప్రభుత్వం ప్రోత్సాహాలిస్తున్నది. అడ్డదారులకు అండగా వుండటం కోసం పాలకవర్గ పార్టీలకు కోట్ల రూపాయలను మందుల కంపెనీలు ఇస్తున్నాయి. మద్యం కుంభకోణంలో అరెస్టయిన అరబిందో ఫార్మా డైరెక్టర్లలో ఒకరు మొత్తం రూ.52 కోట్లకు ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన డబ్బు సగానికి పైగా భారతీయ జనతా పార్టీకి వెళ్ళినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. భారతీయ జనతా పార్టీకి (బిజెపి) రూ.34.5 కోట్లు, భారత రాష్ట్ర సమితికి (బిఆర్ఎస్) రూ.15 కోట్లు, తెలుగుదేశం పార్టీకి (టిడిపి) రూ.2.5 కోట్లు విరాళంగా అందజేసింది. మందుల పరిశ్రమ ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటి? సామాన్య వ్యాపార లాభాల కోసం కాదు కదా. నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా మందులు తయారు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాడటం కోసమే. మందు క్వాలిటీ తగ్గినా పర్వాలేదు. లాభాలు అమాంతంగా పెరగాలి. అసలు మందు ఉంటే రోగం తగ్గుతుంది. మందులో మందే లేకపోతే రోగం తగ్గదు. రోగం తగ్గకపోతే బాధ్యత డాక్టర్‌దే! డాక్టర్ పని పట్టాల్సిందే అంటూ భౌతిక దాడులు పెరుగుతున్నాయి. పెరిగిన వైద్య ఖర్చులకు బాధ్యత డాక్టర్‌దే అని ప్రజలు నిర్ధారించడం కొసమెరుపు.

క్యూబా ఆదర్శం

మనకు డాక్టర్ల సంఖ్య తక్కువగానే ఉంది. వెయ్యి మంది జనాభాకి 2.6 అంటే ముగ్గురు కూడా లేరు. అదే క్యూబాలో వెయ్యి మంది జనాభాకి 8.4 దాదాపు 9 మంది ఉన్నారు. బ్రిటన్, క్యూబా లాంటి అనేక దేశాలలో, డాక్టర్లందరూ ప్రభుత్వాసుపత్రుల్లోనే పని చేస్తారు. ప్రజల మధ్య నివసిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటమే క్యూబా దేశ ప్రత్యేకత. బ్రిటన్‌లో కూడా డాక్టర్లందరూ ప్రభుత్వం లోనే పనిచేస్తారు. కానీ అమెరికా, ఇండియా, జపాన్‌లో డాక్టర్లు ఎక్కువ మంది ప్రైవేట్ ప్రాక్టీస్ లోనే వుండటం వలన పేద ప్రజలకి అందుబాటులో లేరు. పట్టణాలలో ఎక్కువమంది డాక్టర్లు, స్పెషలిస్టులు ఉన్నారు. నూటికి 99 మంది దగ్గర ఆ స్థాయి వైద్యం చేయించుకోవడానికి డబ్బులుండవు. వ్యవసాయ కుటుంబ నెలసరి ఆదాయం రూ.10,218. పది వేల రూపాయల ఆదాయంతో వైద్య ఖర్చులు భరించే పరిస్థితి లేదు.

డబ్బుల ప్రమేయం లేకుండా ప్రజలకు వైద్యం అందించే దేశాలలో...క్యూబా, బ్రిటన్, కెనడా, జర్మనీ లాంటి దేశాలున్నాయి. క్యూబాలో అడవులు, కొండలలో కూడా ప్రజల మధ్య డాక్టర్ నివసించటం ప్రత్యక్షంగా చూశాను. జీవన సూచికలలో అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలకన్నా ముందుంది. దేశం చిన్నదైనా దృఢ దీక్షతో ఏ దేశ ప్రజలకు విపత్తు సంభవించినా తన డాక్టర్లను పంపి ప్రాణ సహాయం చేస్తున్నది. ఆఫ్రికాలో అంటువ్యాధి ఎబోలా రోగులకు వైద్యం చేయటానికి అమెరికాతో సహా అందరూ నిరాకరించినా క్యూబా డాక్టర్లు ధైర్యంగా ఎబోలా రోగ బాధితులను కాపాడి డాక్టర్లకు ఆదర్శంగా నిలిచారు. కరోనాకు వైద్యం చేయటమే కాక వ్యాక్సిన్ కనుక్కొని లాటిన్ అమెరికా దేశాలకు చౌకగా అందించారు. సామాజిక కర్తవ్యంగా వైద్యం చేస్తున్న అక్కడి డాక్టర్లకు జేజేలు. అందుకు పునాదులు వేసిన డాక్టర్ చే గువేరా అభినందనీయులు.

మన దేశంలో అందరికీ వైద్యం అందేలా యూనివర్సల్ హెల్త్ కోసం పోరాడుదాం.

/ వ్యాసకర్త సెల్ : 9000657799 /

సందర్భం

గణాంకాలలో మేటి

గణాంకాలు, ఆర్థిక ప్రణాళికలో ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ చేసిన సేవలకు గుర్తుగా ఈయన పుట్టిన రోజు జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవంగా మన దేశం పాటిస్తుంది. డాక్టర్ మహలనోబిస్ ఒక ప్రముఖ భారతీయ గణాంక శాస్త్రవేత్త. ఆయన భారతీయ గణాంకాల పితామహుడిగా కూడా పరిగణించ బడ్డాడు. స్వాతంత్ర్యానంతరం భారతదేశపు మొదటి ప్రణాళికా సంఘంలో సభ్యుడు కూడా. ఆయన ఆవిష్కరించిన "మహాలనోబిస్ డిస్టెన్స్" పద్ధతి అనేది గణాంక డేటా విశ్లేషణలో అత్యంత ప్రజాదరణ పొందిన కొలమానాలలో ఒకటి. గణాంక విశ్లేషణలో నమూనా పద్ధతుల ప్రాముఖ్యతను సూచించే భావనగా పైలట్ సర్వేలను ప్రవేశ పెట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. డాక్టర్ మహలనోబిస్ 1931లో కలకత్తాలో స్థాపించబడిన ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపక సభ్యుడు కూడా. ఈ సంస్థ గణాంక పరిశోధనతో పాటు విద్య కోసం ఒక ప్రధాన సంస్థగా ఉద్భవించింది. 1950 లలోనే మన దేశానికి మొదటి డిజిటల్ కంప్యూటర్ తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించారు. దీన్ని బట్టి చూస్తే ఆయనకు గణాంక రంగంలో ఎంత ముందు చూపు ఉందో ఇట్టే తెలుసుకోవచ్చు. గణాంక రంగంలో ఆయన ఎన్నో పరిశోధనలు చేశారు. భారతీయ గణాంక సంస్థకు కార్యదర్శిగా, భారత ప్రభుత్వ కేబినెట్‌కి గణాంక సలహాదారుడుగాను పని చేశారు. ఆయన దేశానికి చేసిన సేవకు 1968లో పద్మవిభూషణ్ కూడా లభించింది.

- జనక మోహన రావు దుంగ,
సెల్ : 8247045230

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ప్రీ-సేల్ నోటీసు

టు: 1) డి.శ్రీ నాగేశ్వరి గోల్డ్ వర్క్స్, డోర్ నెం.11-57/1-27, షాప్ నెం.1 12, కోట్ల కాంప్లెక్స్, చాకలి సందు, శివాలయం స్ట్రీట్, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్. **ఇక్కడ కుడా:** డి.నెం.1-1155, డోర్ నెం.283/ఏ1, వార్డ్ నెం.1, అసిస్ట్ నెం.1023001504, జిటి రోడ్, శ్రీనివాస మహల్ రోడ్, మంగళగిరి, గుంటూరు-522003. **ఇక్కడ కుడా:** నెం.1-1175, మున్సిపల్ వార్డ్ నెం.1, అసెస్‌మెంట్ నెం:1023006775, డోర్ నెం.276/బి1, బస్టాండ్ దగ్గర, జిటి రోడ్, మంగళగిరి గుంటూరు-522503. **2) కంచర్ల శివశంకర్**, డి.నెం.1-1175, పార్క్ రోడ్ 1వ లైన్, శ్రీనివాస మహల్ వెనుక, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్, **3) కంచర్ల వెంకట లక్ష్మి**, డోర్ నెం.1-1175, పార్క్ రోడ్ 1వ లైన్, శ్రీనివాస మహల్ వెనుక, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్.
డియర్ సర్/ మేడమ్,
విషయం: ప్రీ-సేల్ నోటీసు
రిఫరెన్స్: శ్రీ నాగేశ్వరి గోల్డ్ వర్క్స్ పేరున రుణ ఖాతా నెం.6519237/ 29998559కు సంబంధించి.
1) పైన పేర్కొన్న సదుపాయాన్ని పొందేందుకు, మీరు క్రింద మరింత ప్రత్యేకంగా వివరించిన షెడ్యూలు ఆస్తికి సంబంధించి టైటిల్ డీడ్‌లను తనఖాగా ఉంచడం ద్వారా **రుణ ఖాతా నెం.6519237/ 29998559** కింద క్రెడిట్ సదుపాయాన్ని మీరు పొందారు. రికార్డుల ప్రకారం, మీరు వడ్డీ చెల్లింపులు మరియు సదుపాయం యొక్క ప్రధాన వాయిదాలలో డిఫాల్ట్‌గా ఉన్నారు మరియు మీ లోన్ ఖాతా నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. దానికి అనుగుణంగా మేము సెక్షన్ 13(2) ప్రకారం **22.05.2023 తేదీన డిమాండు నోటీసు**ను జారీ చేసాము, దీని ద్వారా **11.05.2023** నాటికి **రూ.85,30,076/- (రూపాయలు ఎనభైఐదు లక్షల ముప్పైవేల డెబ్బైఆరు మాత్రమే)** చెల్లింపు తేదీవరకు దానిపై తదుపరివడ్డీ, ఇతర ఖర్చులను చెల్లించవలెనని మీకు తెలుసు. అయితే, మీరు పైనపేర్కొన్న నోటీసును పాటించలేదు మరియు తత్ఫలితంగా, **26.09.2023 నాటి స్వాధీనతా నోటీసు** ద్వారా పైనపేర్కొన్న ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకోవాల్సి వచ్చింది మరియు **13-06-2024**న షెడ్యూలు ఆస్తిని **భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు.
2) మేము క్యాప్షన్ చేయబడిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నామని మీకు తెలుసు మరియు సెక్యూరిటిఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 సబ్ రూల్(5) &(6)తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) (ఎ) క్రింద ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా లేదా పబ్లిక్ వేలం నిర్వహించడం ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా క్యాప్షన్ చేయబడిన ఆస్తిని విక్రయించడానికి మాకు అధికారం ఉంది:
3) ఇప్పుడు, దయచేసి **28.06.2024** నాటికి **రూ.1,04,76,680/-** మొత్తాలు మీ లోన్ ఖాతాలో పూర్తి బాకీపడిన బకాయి ఉంది అని గమనించగలరు మరియు **రూ.1,04,76,680/-**లను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించవలసిందిగా మీరందరూ కోరుతున్నారు, విఫలం చెందితే క్యాప్షన్ స్థిరాస్తి పబ్లిక్ వేలం ద్వారా విక్రయించబడుతుంది.
4) SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)తో చదవగల సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) & (6) క్రింద బకాయిలను చెల్లించుటకు ముప్పైరోజుల నోటీసు మీకు ఇవ్వబడుతున్నది, విఫలమైతే మీ రుణ ఖాతాలో ఉన్న బాకీని రికవరీలో భాగంగా తనఖా ఆస్తిని అమ్మకానికి పెట్టడానికి మేము ఉంచుతామని దయచేసి గమనించండి.

షెడ్యూలు: స్థిరాస్తి వివరణ: మంగళగిరి గ్రామం, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ మంగళగిరి అధికార పరిధి, ఆం.ప్రలోని డోర్ నెం.1-1175, డోర్ నెం.276/బి1, మున్సిపల్ వార్డు నెం.1 కలిగిన 60చ.గ.లు లేదా 50.16చ.మీ.ల విస్తీర్ణంతో నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులతోకూడిన ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్. సరిహద్దులుగా: **ఉత్తరం:** పసుపులేటి నరసింహారావు ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ బజార్, **తూర్పు**: మున్సిపల్ బజార్, **పడమర:** అప్పికట్టల వెంకటేశ్వర్లు ఆస్తి.
సెక్యూరిటిల షెడ్యూలు-2: మంగళగిరి గ్రామం, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ మంగళగిరి అధికార పరిధి, ఆం.ప్రలోని డోర్ నెం.1-1175, డోర్ నెం.283/ఏ1ఏ, మున్సిపల్ వార్డు నెం.1 కలిగిన 105చ.గ.లు లేదా 87.87 చ.మీ.ల విస్తీర్ణంతో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్.
ఉత్తరం: షేక్ బీబీ జాన్‌ఆస్తి 28.8" అ.లు, **దక్షిణం:** మున్సిపల్ బజార్ 28.8"అ.లు, **తూర్పు:** మున్సిపల్ బజార్ 33.6" అ.లు, **పడమర:** జాయింట్ గల్లీ బజార్ 32.6" అ.లు.

తేది: 28-06-2024
ప్రదేశం: మంగళగిరి
సం/- ఆధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ప్రీ-సేల్ నోటీసు

టు: 1) సాయి అంజన ప్లైవుడ్, ఆర్‌టిసి వర్క్ షాప్ ఎదురుగా, డోర్ నెం:1-4-220, రవీంద్ర భారతి స్కూల్ పక్కన, భవానీపురం, విజయవాడ-520012, ఆంధ్రప్రదేశ్, **2) ఎస్ఎస్‌వి భాస్కరరావు**, డి.నెం:3-604, ఉండవల్లి, గుంటూరు-522501, ఆంధ్రప్రదేశ్, **3) సందు రాజేశ్వరి**, డి.నెం:3-604, ఉండవల్లి, గుంటూరు-522501, ఆంధ్రప్రదేశ్
డియర్ సర్/ మేడమ్,
విషయం: ప్రీ-సేల్ నోటీసు
రిఫరెన్స్: సాయి అంజన ప్లైవుడ్ పేరున రుణ ఖాతా నెం.12187130కు సంబంధించి.
1) పైన పేర్కొన్న సదుపాయాన్ని పొందేందుకు, మీరు క్రింద మరింత ప్రత్యేకంగా వివరించిన షెడ్యూలు ఆస్తికి సంబంధించి టైటిల్ డీడ్‌లను తనఖాగా ఉంచడం ద్వారా రుణ ఖాతా నెం.8340684 కింద క్రెడిట్ సదుపాయాన్ని మీరు పొందారు. రికార్డుల ప్రకారం, మీరు వడ్డీ చెల్లింపులు మరియు సదుపాయం యొక్క ప్రధాన వాయిదాలలో డిఫాల్ట్‌గా ఉన్నారు మరియు మీ లోన్ ఖాతా నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. దానికి అనుగుణంగా మేము సెక్షన్ 13(2) ప్రకారం **30.09.2022 తేదీన డిమాండు నోటీసు**ను జారీ చేసాము, దీని ద్వారా 28.09.2022 నాటికి **రూ.40,70,888/- (రూపాయలు నలభైలక్షల డెబ్బైవేల ఎనిమిది వందల ఎనభైఎనిమిది మాత్రమే)** చెల్లింపు తేదీవరకు దానిపై తదుపరివడ్డీ, ఇతర ఖర్చులను చెల్లించవలెనని మీకు తెలుసు. అయితే, మీరు పైన పేర్కొన్న నోటీసును పాటించలేదు మరియు తత్ఫలితంగా, **07.12.2022 నాటి స్వాధీనతా నోటీసు** ద్వారా పైనపేర్కొన్న ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకోవాల్సి వచ్చింది మరియు **13-06-2024**న షెడ్యూలు ఆస్తిని **భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు.
2) మేము క్యాప్షన్ చేయబడిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నామని మీకు తెలుసు మరియు సెక్యూరిటిఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 సబ్ రూల్(5) &(6)తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) (ఎ) క్రింద ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా లేదా పబ్లిక్ వేలం నిర్వహించడం ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా క్యాప్షన్ చేయబడిన ఆస్తిని విక్రయించడానికి మాకు అధికారం ఉంది:
3) ఇప్పుడు, దయచేసి **28.06.2024** నాటికి **రూ.44,86,160/-** మొత్తాలు మీ లోన్ ఖాతాలో పూర్తి బాకీపడిన బకాయి ఉంది అని గమనించగలరు మరియు **రూ.44,86,160/-** లను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించవలసిందిగా మీరందరూ కోరుతున్నారు, విఫలం చెందితే క్యాప్షన్ స్థిరాస్తి పబ్లిక్ వేలం ద్వారా విక్రయించబడుతుంది.
4) SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)తో చదవగల సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) & (6) క్రింద బకాయిలను చెల్లించుటకు ముప్పైరోజుల నోటీసు మీకు ఇవ్వబడుతున్నది, విఫలమైతే మీ రుణ ఖాతాలో ఉన్న బాకీని రికవరీలో భాగంగా తనఖా ఆస్తిని అమ్మకానికి పెట్టడానికి మేము ఉంచుతామని దయచేసి గమనించండి.

సెక్యూరిటిల షెడ్యూలు-1: సేల్ డీడ్ నెం.15918/2015, **1వ ఐటం:** ఉండవల్లి పంచాయతీ, డోర్ నెం.3-604, అసెస్‌మెంట్ నెం.1388, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ మంగళగిరి, ఆం.ప్ర పరిధిలోని సర్వే నెం.132/ఏ కలిగిన ఉండవల్లి పంచాయతీలోని 194.44 చ.గ.లు లేదా 162.57చ.మీ.లలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్, సరిహద్దులు: ఈ నాలుగు సరిహద్దులలోపు 194.44 చ.గ.లు లేదా 162.57చ.మీ.లలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్, అన్ని ఈస్‌మెంట్ హక్కులతో. **ఉత్తరం:** మేచర్లచెరువు లక్ష్మీ ప్రసన్న ఇంటి ఆస్తి 54.0 అ.లు, **దక్షిణం:** సందు పెద సాంబశివరావు ఇంటి ఆస్తి 52.1 అ.లు, **తూర్పు:** సాదు శ్రీనివాసరావు ఆస్తి మరియు 2వ ఐటం రామ్మడి దారి 33.0 అ.లు, **పడమర**: టేకెళ్లపాటి సాంబిరెడ్డి ఆస్తి 33.0అ.లు.
సెక్యూరిటిల షెడ్యూలు-2: 2వ ఐటం రామ్మడి దారి సరిహద్దులు: ఉత్తరం: మేచర్లచెరువు శ్రీలక్ష్మి స్వంత ప్రహారి గోడ 46.0అ.లు, **దక్షిణం**: సందు శ్రీనివాసరావు ఆస్తి 46.0 అడుగులు, **తూర్పు:** పంచాయతీ బజార్ 3.0 అ.లు, **పడమర:** 1వ ఐటం 3.0 అ.లు.

తేది: 28-06-2024
ప్రదేశం: ఉండవల్లి
సం/- ఆధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

2030 నాటికి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం మూసివేత

ఫ్లోరిడా : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని (ఐఎస్ఎస్) 2030 నాటికి నిలిపివేస్తున్నట్లు నాసా ప్రకటించింది. దీనిని త్వరలో భూవాతావరణంలోకి తీసుకొచ్చి, పసిఫిక్ మహాసముద్రంలో విడిచిపెడతామనియుఎస్ స్పేస్ అధికారులు తెలిపారు. స్పేస్‌ఎక్స్ ప్రత్యేక అంతరిక్ష నౌక ద్వారా ఈ పని చేస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం ఎలోన్ మస్క్‌కి చెందిన స్పేస్‌ఎక్స్ కంపెనీతో నాసా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రత్యేక అంతరిక్ష నౌక సహాయంతో జనావాస ప్రాంతాలకు ఎలాంటి ప్రమాదం కలుగకుండా అంతరిక్ష కేంద్రం సురక్షితంగా నిర్మూలించబడుతుందని నిర్ధారించారు. ఐఎస్ఎస్ యొక్క మొదటి దశ 1998లో ప్రారంభం కాగా, 2000 నుండి వ్యోమగాములు స్టేషన్‌లోనే ఉండి అనేక ప్రయోగాలు, పరిశీలనలు చేస్తున్నారు. సాంకేతిక సమస్యలు ప్లాంట్ పనితీరును ప్రభావితం చేశాయి. ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉనికిని గుర్తించారు. ఇంతలో బోయింగ్ స్టార్‌లైనర్ ప్రోబ్ దెబ్బతినడంతో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి సునీతా విలియమ్స్ తిరుగు ప్రయాణం అనిశ్చితంగా మారింది. బుధవారం జరగాల్సిన తిరుగు ప్రయాణం మళ్లీ వాయిదా పడింది. ప్రోబ్ సాంకేతిక లోపం పరిష్కారం కాలేదు. నాసా మరో ప్రోబ్‌ని పంపే ఆలోచనలో ఉంది. అంతకుముందు రోజు జరగాల్సిన స్పేస్‌వాక్ స్పేస్ సూట్‌లో లోపం కారణంగా రద్దయింది.

दिल्ली विश्वविद्यालय
ఢిల్లీ విశ్వవిద్యాలయం

ప్రకటన నం. ఆర్& పి/302/2024 — తేది: 05.06.2024

శాశ్వత ప్రాతిపదికన విశ్వవిద్యాలయం యొక్క ఇంజినీరింగ్ విభాగంలో ఖాళీలను భర్తీచేయుట కొరకు అర్హతగల అభ్యర్థుల నుండి నిర్ణీత దరఖాస్తు ఫారంలో ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది : ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి రెండు వారాలులోగా. వివరాల కొరకు, దయచేసి విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.du.ac.in ను చూడండి మరియు "జాబ్స్ అండ్ అపార్చునిటీస్" అండర్ ది హెడ్ "వర్క్ విత్ డియు"ను క్లిక్‌చేయండి.
ఏవేని సవరణలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ పై మాత్రమే పోస్టుచేయబడుతుంది.
రిజిస్ట్రార్

ముఖ్యమైన గమనిక: విద్యార్హతలు, అనుభవం, పరీక్ష స్కీమ్ మొ॥ వివరాలు ఈ ప్రకటనతోపాటు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.du.ac.in పై అందుబాటులో ఉంటాయి. ఫారంను నింపుటకు ముందు ఈ వివరాలను చదువవలసిందిగా అభ్యర్థులను కోరబడుచున్నది.

CBC 21231/12/0002/2425

రికవరీ అధికారి కార్యాలయం-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్, 31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020

Form-17
(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 53 చూడుము)
విక్రయ ప్రకటన పరిష్కరించేందుకు నోటీసు
ఆర్.పి.నెం.1134 ఆఫ్ 2019 లో ఓ.ఎ.నెం.66 ఆఫ్ 2015
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఇ-ఆంధ్రాబ్యాంక్), గుడివాడ శాఖ, కృష్ణాజిల్లా
వర్సెస్
శ్రీ పెడియాన ఉదయ్ కుమార్ & ఇతరులు

(CD-1) శ్రీ పెడియాన ఉదయ్ కుమార్, తండ్రి: శ్రీ పి.వెంకటేశ్వరరావు, డి.నెం.23-20-2,సుబ్బారావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ **(CD-2) శ్రీ పీసీపాటి నాగ ఆంజనేయ శ్రీనివాస్, తండ్రి:పి.కాశి విశ్వనాథ్,** డి.నెం.23-24-9, సాయి టవర్స్, బిఎస్ స్ట్రీట్, సత్యనారాయణపురం, విజయవాడ

ఓ.ఎ.నెం.66 ఆఫ్ 2015, తేది 28-06-2022 రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన **రూ.71,96,147/-** కి భవిష్యతులో వడ్డీ **13.75%** గౌరవ ప్రిసైడింగ్ అధికారి, డెట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ద్వారా **28-01-2015** నుండి రియలైజ్ అయ్యే త్రైమాసిక వడ్డి కలిపి, క్రింద పేర్కొన్న స్థిరాస్తులను విక్రయించాలని దిగువ సంతకం దారు ఆదేశించినారు.

మీరు. పైన పేర్కొన్న సర్టిఫికేట్ ఋణగ్రహీతలు/ప్రతివాదులు ఈ నోటీసు యొక్క సర్వీసు తేది నుండి 15వ రోజున లేదా ఆ తర్వాత విక్రయ ప్రకటనను రూపొందించడానికి మరియు దాని నిబంధనలను సెటిల్ చేయడానికి నిర్ణయించబడింది అని దీని ద్వారా తెలియచేయడమైయంది.దిగువ ఉదహరించి అస్థలు లేదా దాని లో భాగానికి అనుబంధంగా వున్నా ఏవైనా భారాలు చార్జీలు క్లైములు లేదా బాధితులను దిగువ సంతకం చేసిన వారిని దృష్టికి తీసుకురావాలని మీరు అభ్యర్థించబడ్డారు.

ఆస్థి వివరములు-షెడ్యూల్-బి
ఆస్తి పీసీపాటి నాగ ఆంజనేయ శ్రీనివాస్ గారికి చెందిన ఆస్తి,దస్తావేజు నెం.8554/2010,తేదీ: 21.12.2010
రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, జి హెచ్ ఏం సి సర్కిల్, జీడిమెట్ల గ్రామం, 4840 చ.గ లేదా 4046.24 చ.మీ (11.374 చ.గ భూమి లేదా ఏ సి.2-14 గుంటలు) విస్తీర్ణంలో ఉన్న ఖాళీ భూమి సర్వే నెం.285లోని మొత్తం భాగం మరియు పరిమితులు విస్తీర్ణంనకు హద్దులు : **తూర్పు :** సర్వే నెం.285 భాగం, **ఉత్తరం:** ధూలపల్లి గ్రామం శివారు, **పడమర :** సర్వే నెం.285 భాగం, **దక్షిణం:** హెచ్.టి లైన్ 100 వైడ్ రోడ్
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 07 మే, 2024న జారీ చేయబడినది
(బి.యన్.యస్.వి.యస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్, విశాఖపట్నం

రికవరీ అధికారి కార్యాలయం-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్, 31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020

Form-17
(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 53 చూడుము)
విక్రయ ప్రకటన పరిష్కరించేందుకు నోటీసు
ఆర్.పి.నెం.822 ఆఫ్ 2017 లో ఓ.ఎ.నెం.725 ఆఫ్ 2016
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఇ-ఆంధ్రాబ్యాంక్), గుడివాడ శాఖ, కృష్ణాజిల్లా
వర్సెస్
శ్రీమతి మండవ ప్రతిమ & ఇతరులు

(CD-1)శ్రీమతి మండవ ప్రతిమ, భర్త: సుబ్రహ్మణ్యేశ్వరరావు, డోర్ నెం.4171, నాగయతిప్ప, మోపిదేవి మండలం, కృష్ణా జిల్లా
(CD-2) శ్రీ.నిమ్మగడ్డ రామకృష్ణ, డోర్ నెం.237-27ఎ, గిరి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ

ఓ.ఎ.నెం.725 ఆఫ్ 2016, తేది 19-04-2017 రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన **రూ.90,32,213/-** భవిష్యతులో వడ్డీ **13.50%** గౌరవ ప్రిసైడింగ్ అధికారి, డెట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ద్వారా **28-06-2016** నుండి రియలైజ్ అయ్యే త్రైమాసిక వడ్డి కలిపి, క్రింద పేర్కొన్న స్థిరాస్తులను విక్రయించాలని దిగువ సంతకం దారు ఆదేశించినారు.

మీరు. పైన పేర్కొన్న సర్టిఫికేట్ ఋణగ్రహీతలు/ప్రతివాదులు ఈ నోటీసు యొక్క సర్వీసు తేది నుండి 15వ రోజున లేదా ఆ తర్వాత విక్రయ ప్రకటనను రూపొందించడానికి మరియు దాని నిబంధనలను సెటిల్ చేయడానికి నిర్ణయించబడింది అని దీని ద్వారా తెలియచేయడమైయంది.దిగువ ఉదహరించి అస్థలు లేదా దాని లో భాగానికి అనుబంధంగా వున్నా ఏవైనా భారాలు చార్జీలు క్లైములు లేదా బాధితులను దిగువ సంతకం చేసిన వారిని దృష్టికి తీసుకురావాలని మీరు అభ్యర్థించబడ్డారు.

ఆస్థి వివరములు
నిమ్మగడ్డ రామకృష్ణ గారికి చెందిన ఆస్తి, డాక్ నెం.1322/2010, సేల్ డీడ్ తేదీ: 21.04.2010
హైదరాబాద్‌లోని, గోల్కొండ మండలం,ఇబ్రహీం బాగ్, ఎస్.నెం.1163/ఏ మరియు 163/ఏఏ లోని 10300 చ.గ ఖాళీ నివాస స్థలం దీనికి హద్దులు ఉన్నాయి: తూర్పు: హెచ్.నెం.9-5-2/ఎ/ 1/డి, దక్షిణం: సర్వే నెం.165, పశ్చిమం: హెచ్.నెం.9-5-2/ఎ/1/బి, ఉత్తరం: సర్వే నెం.161
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 07 మే, 2024న జారీ చేయబడినది
(బి.యన్.యస్.వి.యస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్, విశాఖపట్నం

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ప్రీ-సేల్ నోటీసు

టు: 1) ఆర్‌కె కట్ పీసెస్ అండ్ రెడీమేడ్, డోర్ నెం.6-92, మజీద్ స్ట్రీట్, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్, **2) తాటికొండ లక్ష్మి యమునా**, డోర్ నెం:11-450/ఎం, ఎన్‌సిసి రోడ్, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్ర ప్రదేశ్, **3) తాటికొండ లక్ష్మణరావు**, డోర్ నెం:11-450/ఎం, ఎన్‌సిసి రోడ్, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్ర ప్రదేశ్, **4) తాటికొండ శ్రీనివాసరావు**, డోర్ నెం:11-450/ఎం, ఎన్‌సిసి రోడ్, మంగళగిరి , గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్, **5) తాటికొండ అనురాధ**, డోర్ నెం:11-450/ఎం, ఎన్‌సిసి రోడ్, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్.
డియర్ సర్/ మేడమ్,
విషయం: ప్రీ-సేల్ నోటీసు
రిఫరెన్స్: ఆర్‌కె కట్ పీసెస్ అండ్ రెడీమేడ్ పేరుగల రుణ ఖాతా నెం.8340684కు సంబంధించి.
1) పైన పేర్కొన్న సదుపాయాన్ని పొందేందుకు, మీరు క్రింద మరింత ప్రత్యేకంగా వివరించిన షెడ్యూలు ఆస్తికి సంబంధించి టైటిల్ డీడ్‌లను తనఖాగా ఉంచడం ద్వారా రుణ ఖాతా నెం.8340684 కింద క్రెడిట్ సదుపాయాన్ని మీరు పొందారు. రికార్డుల ప్రకారం, మీరు వడ్డీ చెల్లింపులు మరియు సదుపాయం యొక్క ప్రధాన వాయిదాలలో డిఫాల్ట్‌గా ఉన్నారు మరియు మీ లోన్ ఖాతా నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. దానికి అనుగుణంగా మేము సెక్షన్ 13(2) ప్రకారం **20.07.2022 తేదీన డిమాండు నోటీసు**ను జారీ చేసాము, దీని ద్వారా **12.07.2022** నాటికి **రూ.72,13,031.83/- (రూపాయలు డెబ్బైరెండు లక్షల పదమూడువేల ముప్పైఒకటి & ఎనభైమూడు పైసలు మాత్రమే)** చెల్లింపు తేదీవరకు దానిపై తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులను చెల్లించవలెనని మీకు తెలుసు. అయితే, మీరు పైన పేర్కొన్న నోటీసును పాటించలేదు మరియు తత్ఫలితంగా, **07.09.2022 నాటి స్వాధీనతా నోటీసు** ద్వారా పైనపేర్కొన్న ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకోవాల్సి వచ్చింది మరియు **13-06-2024**న షెడ్యూలు ఆస్తిని **భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు.
2) మేము క్యాప్షన్ చేయబడిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నామని మీకు తెలుసు మరియు సెక్యూరిటిఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 సబ్ రూల్(5) &(6)తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) (ఎ) క్రింద ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా లేదా పబ్లిక్ వేలం నిర్వహించడం ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా క్యాప్షన్ చేయబడిన ఆస్తిని విక్రయించడానికి మాకు అధికారం ఉంది:
3) ఇప్పుడు, దయచేసి **28.06.2024** నాటికి **రూ.94,60,788/-** మొత్తాలు మీ లోన్ ఖాతాలో పూర్తి బాకీపడిన బకాయి ఉంది అని గమనించగలరు మరియు **రూ.94,60,788/-**లను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించవలసిందిగా మీరందరూ కోరుతున్నారు, విఫలం చెందితే క్యాప్షన్ స్థిరాస్తి పబ్లిక్ వేలం ద్వారా విక్రయించబడుతుంది.
4) SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)తో చదవగల సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) & (6) క్రింద బకాయిలను చెల్లించుటకు ముప్పైరోజుల నోటీసు మీకు ఇవ్వబడుతున్నది, విఫలమైతే మీ రుణ ఖాతాలో ఉన్న బాకీని రికవరీలో భాగంగా తనఖా ఆస్తిని అమ్మకానికి పెట్టడానికి మేము ఉంచుతామని దయచేసి గమనించండి.

సెక్యూరిటిల షెడ్యూలు-1:
మంగళగిరి మున్సిపల్, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిలాలోని మంగళగిరి మున్సిపల్, ఆర్.ఎస్.నెం.204/ఏ, 204/బి & 205, అసెస్‌మెంట్ నెం.1023011219, డోర్ నెం.11-450ఎంలోని ఆర్‌సిసి బిల్డింగ్‌తో సైట్ 75.7చ.గ.లు లేదా 63.29చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం సరిహద్దులు: **ఉత్తరం:** 2-ఐటంల ఆస్తి (తాటికొండ శ్రీనివాసరావు), **దక్షిణం:** చెరుకు మల్లయ్య ఆస్తి, **తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:**: చిన వెంకటేశ్వరులు ఆస్తి.
సెక్యూరిటిల షెడ్యూలు-2:
మంగళగిరి మున్సిపల్, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిలాలోని మంగళగిరి మున్సిపల్, ఆర్.ఎస్.నెం.204/ఏ, 204/బి & 205, అసెస్‌మెంట్ నెం.1023011219, డోర్ నెం.11-450ఎంలోని ఆర్‌సిసి బిల్డింగ్‌తో సైట్ 75 చ.గ.లు లేదా 62.7 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం సరిహద్దులు: **ఉత్తరం:** తాటికొండ వరదయ్య ఆస్తి, **దక్షిణం:** ఐటం-1 ఆస్తి (తాటికొండ లక్ష్మణరావు), **తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:**: చిన వెంకటేశ్వరులు ఆస్తి.

తేది: 28-06-2024
ప్రదేశం: మంగళగిరి
సం/- ఆధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

(అనుబంధం-4) స్వాధీనతా ప్రకటన
చూడండి రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ అక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8& 9తో చదువగల &సెక్షన్ 13(12) (3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, **రుణ ఖాతానెం.14126633-9596761-1131115**లోని దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు: **1) మురళి అండ్ కంపెనీ**, డోర్ నెం.27-16-185, మోడరన్ కేఫ్ బిల్డింగ్, బీసెంట్ రోడ్, గవర్నర్‌పేట్, కృష్ణా జిల్లా, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్, **ఇక్కడ కుడా:** డోర్ నెం: 59ఏ-6/1-17, ఫ్లాట్ నెం.14, 1వ లేన్, ఆర్టీసి కాలనీ, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. **2) హెజమడి టి రాధా మురళీధర్**, డోర్ నెం.59ఏ-6/1-17, 1వ లేన్, ఆర్టీసి కాలనీ, సాయిబాబా దేవాలయం దగ్గర, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. **3) హెజమాడి తాటి లక్ష్మీ రావు**, డోర్ నెం.59ఏ-6/1-17, 1వ లేన్, ఆర్టీసికాలనీ, సాయిబాబా దేవాలయం దగ్గర, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్, **4) హెజమాడి టి ఉదయ శంకర్**, డోర్ నెం.59ఏ-6/1-17, 1వ లేన్, ఆర్టీసి కాలనీ, సాయిబాబా దేవాలయం దగ్గర, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్, **5) హెజమాడి తాటి మురళీధర్ రావు**,డోర్ నెం.59ఏ-6/1-17, 1వ లేన్, ఆర్టీసికాలనీ, సాయిబాబా టెంపుల్ దగ్గర, విజయవాడ-520008,ఆంధ్రప్రదేశ్, **6) హెజమాడి తాటి మురళీధర్ రావు**, డోర్ నెం.59ఏ-6/1-17, 1వ లేన్, ఆర్టీసికాలనీ, సాయిబాబా టెంపుల్ దగ్గర, విజయవాడ-520008 ఆంధ్రప్రదేశ్, **7) హెజమడి టి రాధామురళీధర్**, డోర్ నెం:59ఏ-6/1-17, 1వ లేన్, ఆర్టీసికాలనీ, సాయిబాబా టెంపుల్ దగ్గర, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్, **8) హెజమడి టి రాధా మురళీధర్**, డోర్ నెం. 27-16-185, మోడరన్ కేఫ్ బిల్డింగ్, బీసెంట్‌రోడ్, గవర్నర్‌పేట్, కృష్ణా జిల్లా, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్, **9) హెజమాడి తాటి లక్ష్మీ రావు**, డోర్ నెం.27-16-185, మోడరన్ కేఫ్ బిల్డింగ్, బీసెంట్‌రోడ్, గవర్నర్‌పేట్, కృష్ణా జిల్లా, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్, **10) హెజమడి టి ఉదయశంకర్**, డోర్ నెం.27-16-185, మోడరన్ కేఫ్ బిల్డింగ్, బీసెంట్ రోడ్, గవర్నర్‌పేట్, కృష్ణా జిల్లా, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్ వారిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్నమొత్తం **15.04.2024** నాటికి **రూ.70,65,513/- (రూపాయలు డెబ్బై లక్షల అరవైఐదువేల ఐదువందల పదమూడు మాత్రమే)**లను తిరిగిచెల్లించమని కోరుతూ **తేది. 18.04.2024నాటి డిమాండ్ నోటీసు** జారీచేసినారు.
దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మొత్తాలనుతిరిగిచెల్లించుటలో విఫలంచెందిన కారణంగా, ఇందుమూలంగా దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్8 &9తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **26 జూన్, 2024**న **స్వాధీనంలోకి తీసుకోవడమైనది.**
దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించ దమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచినవారు **మెసర్స్‌హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్** వారికి **15.04.2024** నాటికి **రూ.70,65, 513/- (రూపాయలు డెబ్బై లక్షల అరవైఐదువేల ఐదువందల పదమూడు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు చార్జీలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.
సెక్యూర్డు అసెట్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 రాప-సెక్షన్ 8 నియమాల క్రింద దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు శ్రద్ధను కోరుతున్నారు.

సెక్యూరిటీల యొక్క షెడ్యూలు-1:
1వ లేన్, ఆర్‌టిసి కాలనీ, పటమట, విజయవాడ, కృష్ణా జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా పరిధిలోని గ్రౌండ్, మొదటి అంతస్తులు మరియు టెర్రస్ ఆర్‌సిసి బిల్డింగ్‌తో 942 చ.గ.ల విస్తీర్ణపు సైటుతో ఆర్ఎస్ నెం.133/3 & 4, మున్సిపల్ వార్డు నెం.31ఏ, పాత ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం.34 936ఎ, న్యూ అసెస్‌మెంట్ నెం.268623, ఫ్లాట్ నెం.5 మరియు 6, డోర్ నెం.59ఏ-6/1-17 విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** ఎ.మాధవరావు ఆస్తి, **దక్షిణం:** పి.లక్ష్మీ కనక దుర్గా కుమార్ ఆస్తి, **తూర్పు:** రోడ్డు, **పడమర**: స్టెల్లా కాలేజ్ కాంపౌండ్.

తేది: 26-06-2024
ప్రదేశం: విజయవాడ
సం/- ఆధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

(అనుబంధం-4) స్వాధీనతా ప్రకటన
చూడండి రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ అక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8& 9తో చదువగల &సెక్షన్ 13(12) (3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, **రుణ ఖాతా నెం.10714025**లోని దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు: [illegible]
... **15.04.2024** నాటికి **రూ.70,80,703/-** [illegible] **తేది. 18.01.2022 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసినారు.
కెఎంబిఎల్ కు తాకట్టుపెట్టిన స్థిరాస్తుల వివరణ: తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: ఆస్తి-1: కృష్ణా జిల్లా, విజయవాడ, విజయవాడ జిల్లా-రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, సత్యనారాయణపురం, విజయవాడ గ్రామ భాగం, భగత్‌సింగ్ రోడ్, ఆర్.ఎస్.నం.126/2, మున్సిపల్ వార్డు నం.23, కొత్త వార్డు నం.47, పాత అసెస్మెంట్ నం. 17768, సబ్సీక్వెంట్ అసెస్మెంట్ నం.17768/1, కొత్త అసెస్మెంట్ నం.125312, ప్రస్తుత అసెస్మెంట్ నం.435495, డోర్ నం.23-2-35గల దానిలో గ్రౌండ్& మొదటి అంతస్తు ఆర్‌సిసి భవనముతోపాటు 243.77చ.గ.లు (203.82చ.మీ.) విస్తీర్ణంల సైటు, సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.11472/2017తో కవరైన ఆస్తి యొక్క షెడ్యూలు. **సరిహద్దులు: ల్యాండ్‌కు సరిహద్దులు: తూర్పు:** కలిదండి వెంకటపాటి రాజు ఇతరులకు విక్రయించిన ఆస్తి. **దక్షిణం:** ములుగు శ్రీనివాస్ ఆస్తి, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** కడియాల వేంకటేశ్వర్ రావు ఇతరులకు విక్రయించిన ఆస్తి, **ఆస్తి-2:** కృష్ణా జిల్లా, విజయవాడ, విజయవాడ జిల్లా-రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, సత్యనారాయణపురం, విజయవాడ గ్రామ భాగం, భగత్‌సింగ్ రోడ్, ఆర్.ఎస్.నం.126/2, మున్సిపల్ వార్డు నం.23, కొత్త వార్డు నం.47, పాత అసెస్మెంట్ నం. 17768, సబ్సీక్వెంట్ అసెస్మెంట్ నం.17768/1, కొత్త అసెస్మెంట్ నం.125312, తో డోర్ నం.23-2-35గల దానిలో గ్రౌండ్& మొదటి అంతస్తు ఆర్‌సిసి భవనముతోపాటు 257.23చ.గలు (215చ.మీ.) విస్తీర్ణంతో సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.11473/2017 తేది: 17.10.2017 పరిధిలో కవరైన ఆస్తి యొక్క షెడ్యూలు. **సరిహద్దులు: ల్యాండ్‌కు సరిహద్దులు: తూర్పు:** కలిదండి వెంకటపాటి రాజు ఇతరులకు విక్రయించిన ఆస్తి, **దక్షిణం:** సగి భగవాన్ ఆస్తి, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** వెండీకి చెందిన ఆస్తి. ప్రసుతం& భవిష్యత్ రెండింటిలో నేలకు అటాచ్‌చేయబడిన ఏదేని శాశ్వత ఫాస్టనింగ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన ప్లాంట్ & మిషనరీలు, అన్ని ఫిక్షర్స్& ఫర్నీచర్స్ మరియు దానిపై అదనంగా ఉన్న అన్నీ& సదరు తాకట్టు తేదీ తరువాత ఏదేని సమయం నుండి/ తరువాత నుండి ఎరెక్టెడ్/నిర్మించిన భవనాలు& నిర్మాణాలు మరియు దానిపై అన్ని ప్రస్తుతమున్న భవనాలు& నిర్మాణాలన్నింటితోసహ.

తేది: 29.06.2024, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్& పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచి)
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ | సిపిసి - నెల్లూరు | 22/1223/ఎ-1 1వ అంతస్తు | జి టి రోడ్డు | నెల్లూరు - 524003

డిమాండ్ నోటీసు

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే. మీ, దిగువ పేర్కొన్న వ్యక్తుల అభ్యర్థన పై, బ్యాంకు పేరున వివిధ ఆస్తులను తాకట్టుపెట్టి ఆర్థిక సహాయం రూపేనా సమయానుసారం వివిధ రుణ సదుపాయాల మంజూరు పొందియున్నారు. బ్యాంకు పేరున టైటిల్ డీడ్స్ హామీగా డిపాజిట్‌చేసి మీ చేత తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు ఇందు దిగువ పేర్కొనబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయి పడిన డెట్ ను తిరిగి చెల్లించుటలో విఫలంచెందుట ద్వారా, **రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా**చే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయిగా ఉన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోకరుతూ, ఇందు దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసులు రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి కాని అవి తపాలా శాఖచేత వెనుదిరిగినవి, అందుకుగాను ఈ నోటీసు జారీచేయబడుచున్నది.

క్ర. సం	దరఖాస్తుదారు పేరు/సహ-అభ్యర్థి/ హామీదారులు/ఖాతా నం.	బకాయి రూ.లలో	ఈక్విటేబుల్ తాకట్టు ఆఫర్‌చేసిన ఆస్తులు
1	**1. శ్రీ కంచి రఘు ప్రవీన్,** తండ్రి రామారావు, 16-100, సోమసీతా గార్డెన్స్, తిరువూరు, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521235. **2. శ్రీమతి పొలిశెట్టి రేఖా స్వప్న,** భర్త పి. శ్రీనివాస గోపిచంద్, ఫ్లాట్-ఎజి, ఇ.నం. 2-2-3/ఎ/ఎ/5, సి-73, డిడి కాలనీ, శివం రోడ్, జామా ఉస్మానియా, హైదరాబాద్-500007, తెలంగాణ. **3. శ్రీమతతి ఎటుకుల రత్న మాధురి,** భర్త ఇ. నాగభూషన్, 17-1,391/1/1, సుబ్రమణ్యం నగర్, సైదాబాద్ కాలనీ దగ్గర, హైదరాబాద్-500059, తెలంగాణ. **లోన్ ఖాతా నం.:** 916030005558804, **డిమాండ్ నోటీసు తేది:** 22.05.2024, **ఎన్‌పిఏ తేది:** 01.05.2024.	ఒప్పందం నిలిపివేయు వరకు బకాయి మొత్తాలుగా **01.05.2024 నాటికి రూ.59,33,331/-** (యాభై తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల మూడు వందల ముప్పై ఒకటి మాత్రమే)(ఈ మొత్తాలు **02.05.2024** నుండి తదుపరి వడ్డీతో ప్లస్ 01.05.2024 వరకు వడ్డీ ప్లస్ ఛార్జీలు)	తిరువూరు ఎస్ఆర్ఓ వద్ద డాక్యుమెంట్ నం.66/2010 తేది: 18.01.2010 ఆధారంగా శ్రీమతి పి. రేఖా స్వప్న పేరునగల 1143.43చ.గ.ల విస్తీర్ణంలో ఆర్ఎస్ నం.247/3ఎ, 248/2బి1 మరియు 249/2 లో ప్లాట్ నం.లు 8ఎ, 11, 56, 57 & 81గలవి తిరువూరు మండలం, నదీం తిరువూరు గ్రామం వద్దగల ఖాళీ సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **ప్లాట్ నం.8ఎ విస్తీర్ణం 175.15చ.గ.లు: తూర్పు:** ప్లాట్ నం.9, **పడమర:** ప్లాట్ నం.8, **ఉత్తరం:** తిరువూరు నుండి కోకిలం పాడు కు పోవు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నం.11. **ప్లాట్ నం.11 విస్తీర్ణం 241.44చ.గ.ల విస్తీర్ణంకు సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.10, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం.8 & 8ఎ, **దక్షిణం:** ప్లాట్ నం.12. **ప్లాట్ నం.56 విస్తీర్ణం 241.28చ.గ.లకు సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.57, **పడమర:** త20అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం.51, **దక్షిణం:** ప్లాట్ నం.82, **ప్లాట్ నం.57 విస్తీర్ణం 241.28చ.గ.లకు సరిహద్దులు: తూర్పు:** 20అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నం.56, **ఉత్తరం:** ప్లాట్ నం.50, **దక్షిణం:** ప్లాట్ నం.81. **ప్లాట్ నం.81 విస్తీర్ణం 241.28చ.గ.లకు సరిహద్దులు: తూర్పు:** 20 అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నం.82, **ఉత్తరం:** ప్లాట్ నం.57, **దక్షిణం:** 27అ.ల వెడల్పు రోడ్డు, పై సరిహద్దుల్లో అన్ని ఈజిమెంట్ హక్కులతో 1143.43చ.గ.లు విస్తీర్ణం.

ఒకవేళ పై పేర్కొన్న వ్యక్తులైన మీరు ఈ నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు యొక్క నియమాలలో పైన చూపినట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులుతో మీచేత బకాయిపడిన పై పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినయో, బ్యాంకు, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు సదరు చట్టం యొక్క ఇతర వర్తించు నియమాలు అనుసరించి అన్ని లేదా ఏవేని అధికారాలను వినియోగిస్తుంది. చట్టం యొక్క ఏవేని ఇతర నియమాల క్రింద ఇది అవసరమైనట్లుగా అట్టి ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలు ప్రారంభించుటకు బ్యాంకుకుగల

తేది: 29.06.2024, ప్రదేశం: కృష్ణా
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

విదేశాంగ కార్యదర్శిగా విక్రమ్ మిస్రి

న్యూఢిల్లీ : తదుపరి విదేశాంగ కార్యదర్శిగా డిప్యూటీ జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఎ) విక్రమ్ మిస్రిని నియమించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. 1989 బ్యాచ్ ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)కి చెందిన మిస్రి నియామకం జులై 15 నుండి అమల్లోకి రానుంది. వినయ్ మోహన్ క్వాట్రా స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ఏడాది మార్చిలో ఆయనకు ఆరు మాసాల పొడిగింపును మంజూరు చేశారు. మంత్రివర్గ నియామకాల కమిటీ మిస్రి నియామకాన్ని ఆమోదించిందని ఆ ఉత్వర్వుల్లో పేర్కొన్నారు. డిప్యూటీ ఎన్ఎస్ఎగా మిస్రి కాలపరిమితి కుదింపును కూడా ఆమోదించారు.

ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో మందకొడిగా పోలింగ్

టెహరాన్ : ఇరాన్ అధ్యక్ష ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకే ముగియాల్సి ఉంది. అయితే పోలింగ్ మందకొడిగా సాగడంతో మరో రెండు గంటలపాటు అంటే రాత్రి 8గంటల వరకు పొడిగించారు. మొత్తం అర్హులైన ఓటర్లు 6.1 కోట్ల మందికి పైగా వున్నారు. 2021లో అధ్యక్షుడిగా ఎన్నికైన ఇబ్రహీం రైసి మే 19న హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోవడంతో ఈ ఎన్నికలు అవసరమయ్యాయి. పోలింగ్ ప్రారంభమైన కొద్ది నిముషాలకే ఇస్లాం మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థను కాపాడుకోవడానికి ఈ ఎన్నికల్లో పాల్గొనడం కీలకమని వ్యాఖ్యానించారు. ప్రధానంగా నలుగురు అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొంది. వీరిలో ప్రస్తుత పార్లమెంట్ స్పీకర్, అత్యున్నత జాతీయ భద్రతా మండలి సభ్యుడు, సిట్టింగ్ ఎంపి వున్నారు. టెహరాన్ మేయర్ మాజీ ఎంపి సహా ముగ్గురు అభ్యర్థులు బుధ, గురువారాల్లో తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకున్నారు.

మహారాష్ట్ర తలసరి ఆదాయానికి గుజరాత్ గండి

- పరిశ్రమల తరలింపు ఎఫెక్ట్
- ఆరో స్థానంలో మహారాష్ట్ర, ఏడో స్థానంలో ఆంధ్రప్రదేశ్

ముంబయి : మహారాష్ట్ర ప్రజల తలసరి ఆదాయాల పెరుగుదలకు గుజరాత్ గండి కొడుతోంది. తలసరి ఆదాయాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉండగా.. మహారాష్ట్ర ఆరో స్థానానికి పడిపోయింది. ఆంధ్రప్రదేశ్ ఏడో స్థానంలో ఉంది. మహారాష్ట్ర ఎకనామిక్ సర్వే 2022-24 ప్రకారం.. తలసరి ఆదాయంలో రూ.3,11,649తో తెలంగాణ అగ్రస్థానంలో ఉండగా.. తర్వాత స్థానాల్లో రూ.3,04,474తో కర్ణాటక, రూ.2,96,592తో హర్యానా నిలిచాయి. తమిళనాడు రూ.2,75,583తో, గుజరాత్‌లో రూ.2,73,558గా ఉంది. మహారాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,52,389గా నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్ రూ.2,19,881తో, ఉత్తరప్రదేశ్‌లో తలసరి ఆదాయం రూ.83,636గానే ఉండటం విశేషం. 2014లో మహారాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,25,260 కాగా, గుజరాత్‌ది రూ.1,13,139గా ఉంది. 2024 నాటికి మహారాష్ట్ర ఆదాయం రూ.2,52,389గా.. గుజరాత్‌లో తలసరి రూ.2,73,558కు పెరగడం విశేషం. "మహారాష్ట్ర కంటే గుజరాత్ ఎలా పుంజుకుందో ఈ సంఖ్యలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. పారిశ్రామిక నైపుణ్యానికి పేరు గాంచిన మహారాష్ట్ర తలసరి ఆదాయంలో ఒకప్పుడు స్థిరంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచింది. అయితే ఇటీవలి పలు పోకడలు ఇబ్బందికరమైన క్షీణతకు కారణమయ్యాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం లోపభూయిష్ట విధానాలు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మహారాష్ట్ర తలసరి ఆదాయంలో వెనుకబడి పోయింది." అని ఎన్‌సిపి(ఎస్‌పి) అధికార ప్రతినిధి మహేష్ తపసే అన్నారు. "ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా నేతృత్వంలో కీలక ప్రాజెక్టులు మహారాష్ట్ర నుండి గుజరాత్‌కు తరలించబడ్డాయి. అహ్మదాబాద్ గిఫ్ట్ నగరాన్ని ప్రత్యామ్నాయ ఆర్థిక కేంద్రంగా ప్రచారం చేస్తూ ముంబయి ప్రాముఖ్యతను తగ్గిస్తున్నారు. 2.5 లక్షల కోట్ల అప్పులతో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రంపై భారం మోపిందని మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే విమర్శించారు. మహారాష్ట్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. దీంతో తలసరి ఆదాయంలో ఆరవ స్థానానికి పడిపోయిందన్నారు.

4న దేశవ్యాప్త బంద్

నీట్, యుజిసి నెట్ పేపర్ లీక్‌కు నిరసనగా ఎస్‌ఎఫ్‌ఐ పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నీట్, యుజిసి నెట్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ జులై 4న దేశవ్యాప్తంగా విద్యార్థులు బంద్ పాటించాలని ఎస్‌ఎఫ్‌ఐ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూఖ్ బిశ్వాస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందన్నారు. తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాసాలతో నీట్-పిజి పరీక్షను వాయిదా వేసిందని తెలిపారు. జూన్ 4న ప్రకటించిన నీట్-యుజి పరీక్ష ఫలితాలు పారదర్శకంగా లేవని, పేపర్ లీక్‌పై ఫిర్యాదులు వెల్లువెత్తాయని పేర్కొన్నారు. యుజిసి నెట్ పరీక్షను పేపర్ లీక్ కారణంగా రద్దు చేశారని తెలిపారు. దీంతో వచ్చే వారంలో షెడ్యూల్ చేసే సిఎస్ఐఆర్ నెట్‌ను ఎన్‌టిఎ వాయిదా వేసిందన్నారు. ఈ జాప్యంతో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఫర్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బిఇ) చివరి నిమిషంలో నీట్-పిజి ప్రవేశ పరీక్షలను వాయిదా వేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు.

సియుఇటి, నీట్ వంటి కేంద్రీకృత పరీక్షలు విద్యను ప్రైవేటీకరించడాన్ని, కోచింగ్ సెంటర్ల సంస్కృతిని పెంపొందించడాన్ని ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. అట్టడుగు వర్గాలకు విద్య అందుబాటులో లేకుండా, భరించలేనిదిగా చేశారని దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థులు ఏళ్ల తరబడి ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. 'వన్ నేషన్, వన్ ఎగ్జామ్' ముసుగులో మొత్తం పరీక్షా వ్యవస్థ కుప్పకూలిందని, విద్యార్థుల విద్యా భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందని విమర్శించారు.

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌ఎఎ) 25 మంది కంటే తక్కువ శాశ్వత సిబ్బందితో 25 పరీక్షలను నిర్వహిస్తుందని, అందువల్లే ఇలాంటి ఘటనలు ఉత్పన్నం అవుతున్నాయని విమర్శించారు. ఈ పరిస్థితిని గుర్తించకుండా, కొంతమంది వ్యక్తులపై నిందలు మోపుతున్నారని, కేంద్ర విద్యాశాఖ బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్‌టిఎ, విద్యా మంత్రిత్వశాఖ వైఫల్యానికి పూర్తిగా అసమర్థులైన ఆర్ఎస్ఎస్ సభ్యులతో పని చేయడమే కారణమని విమర్శించారు.

నీట్, యుజిసి నెట్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు (ఫైల్)

ఉన్నత విద్యలో మాత్రమే కాకుండా, పాఠశాల విద్య పరిస్థితి దారుణంగా ఉందన్నారు. బిజెపి పాలనలో గత దశాబ్ద కాలంలో సంబంధిత శాఖలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత, ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గడం, ఉపాధ్యాయుల కొరత, స్థూల నమోదు నిష్పత్తి తగ్గాయని పేర్కొన్నారు. '2018-19, 2021-22 మధ్య దేశంలో మొత్తం పాఠశాలల సంఖ్య 15,51,000 నుండి 14,89,115కు తగ్గాయి. 61,885 పాఠశాలలు మూసివేశారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గుదల, మరోవైపు ప్రైవేటు పాఠశాలల సంఖ్య పెరుగుదల జరుగుతుంది. ఇది అట్టడుగు వర్గాలకు పెద్ద ప్రశ్నగా మారింది' అని అన్నారు. ఈ పరిస్థితిలో దేశంలో విద్య, ప్రజాస్వామ్యంపై దాడికి వ్యతిరేకంగా ఎస్‌ఎఫ్‌ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ జులై 4న దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చిందన్నారు. విద్యార్థులు తరగతులను బహిష్కరిస్తారని, ప్రతి రాష్ట్రం, దేశ రాజధానిలో మార్చ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ బంద్‌లో విద్యార్థి లోకం పాల్గొనాలని పిలుపునిచ్చారు.

డిమాండ్లు ఇవే..

- ఎన్‌టిఎ వ్యవస్థను రద్దు చేయాలి
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి
- ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి.
- పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి
- ఇప్పటికే ఉన్న అడ్మిషన్ విధానాలను కేంద్రీకృత ప్రవేశ పరీక్షలతో భర్తీ చేసే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలి
- టిఐఎస్ఎస్ ముంబయి, ఐఐటి ముంబయి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు - విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, యూనివర్సిటీల్లో స్వేచ్ఛా వ్యక్తీకరణ, ప్రజాస్వామ్య అణచివేత చర్యలను ఆపాలి
- పాఠశాలల మూసివేతను ఆపాలి

వివాదం నేపథ్యంలో నీట్‌ను రద్దు చేయాలని తీర్మానం చేస్తున్న సభ్యులు

నీట్‌ను రద్దు చేయాల్సిందే!

- ఏకగ్రీవంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

చెన్నై : నీట్ -2024 పరీక్షలో పెద్దయెత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఈ జాతీయ స్థాయి వైద్య విద్య ప్రవేశ పరీక్షా విధానాన్ని రద్దు చేయాలని, దాని స్థానంలో గతంలో మాదిరిగా 12వ తరగతి మార్కుల ఆధారంగా వైద్య విద్యలో ప్రవేశం కల్పించే విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తమిళనాడు అసెంబ్లీ శుక్రవవారం ఏకగ్రీవంగా ఓ తీర్మానాన్ని ఆమోదించింది. తమిళనాడు మొదటినుండి నీట్‌ను గట్టిగా వ్యతిరేకిస్తూ వస్తోంది. నీట్ నుంచి తమిళనాడును మినహాయిస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నరు తొక్కిపట్టారు. జాతీయ స్థాయిలో నీట్‌ను రద్దు చేసేందుకు గానూ జాతీయ మెడికల్ కమిషన్ చట్టానికి అవసరమైన సవరణలు చేయాలని ఆ తీర్మానం సూచించింది. బిజెపి ఎంఎల్‌ఎలు సభ నుండి వాకౌట్ చేయగా, డిఎంకె మిత్రపక్షాలైన కాంగ్రెస్, విసికె, సిపిఐ, సిపిఎం, ఎండిఎంకె, ఎంఎల్‌ఎలు టి.వేలుమురుగన్, ఎంహెచ్.జవహరుల్లా, మనోజ్ పి.పాండ్యన్, బిజెపి మిత్రపక్షం పిఎంకెలు తీర్మానానికి మద్దతు తెలిపాయి. తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. 12వ తరగతిలో సంపాదించిన మార్కుల ప్రాతిపదికగా అడ్మిషన్ వ్యవస్థ వుంటే సామాజిక న్యాయానికి, విద్యార్థులకు సమాన అవకాశాలకు హామీ కల్పించబడుతుందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు ఇందులోవుంటారన్నారు. తద్వారా డాక్టర్లు కూడా అన్ని ప్రాంతాలకు, వర్గాలకు చెందినవార వుంటారని అన్నారు. కానీ నీట్ నిర్వహణలో అనేక అక్రమాలు, అవకతవకలు చోటు చేసుకున్నాయి. అనూహ్యంగా అనేకమంది విద్యార్థులకు పూర్తి మార్కులు వచ్చాయి. లేటయిందనే కారణంతో గ్రేస్ మార్కులు కలిపారు. ఎక్కడా నిబంధనలను పాటించలేదని అన్నారు. వివిధ కేంద్రాల్లో పరీక్షకు ముందు ప్రశ్నా పత్రం లీకయినట్లు వార్తలు వచ్చాయన్నారు. నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ఒక్కటే పోరాడుతోందన్నారు. నీట్ వల్ల తలెత్తుతున్న సమస్యలను గ్రహించి వివిధ రాష్ట్రాల్లో నీట్ పట్ల విముఖత పెరుగుతోందన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీనిపై ప్రధానికి ఒక లేఖ కూడా రాశారని గుర్తుచేశారు. మొత్తంగా నీట్‌ను వ్యతిరేకించడంలో తమిళనాడులో ఏకగ్రీవ అభిప్రాయం నెలకొందని తెలిపారు.

కర్ణాటకలో ఘోరం

- ట్రక్‌ను ఢీకొన్న మినీ బస్ : 13మంది మృతి

బెంగళూరు : నిలిచి ఉన్న ట్రక్‌ను వెనకు నుంచి ఒక మినీ బస్ ఢీకొన్న ప్రమాదంలో 13 మంది మరణించగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం శుక్రవారం తెల్లవారు జామున 3:45 గంటలకు కర్ణాటకలో జరిగింది. హవేరి జిల్లాలో పూణే-బెంగళూరు జాతీయ రహదారిపై గుండెనహల్లి క్రాసింగ్‌కు సమీపంలో ఈ ప్రమాదం జరగ్గా, ఈ సమయంలో మినీ బస్సులో 17 మంది ఉన్నారు. వీరంతా శివమొగ్గ జిల్లాకు చెందిన వారు. బెల్గావి జిల్లాలోని ఒక ఆలయాన్ని సందర్శించి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన నలుగురిని సమీప ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తే ఈ ప్రమాదానికి దారితీసి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. హవేరి జిల్లా ఎస్‌పి అన్షు కుమార్ శ్రీవాత్సవ మాట్లాడుతూ బాధితులంతా చించోలి మాయమ్మ దేవస్థానాన్ని దర్శించుకుని శివమొగ్గ జిల్లాలోని స్వగ్రామం యెమెహత్తికి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.

వ్యవస్థ వైఫల్యాలపై దృష్టేదీ?

- రైలు ప్రమాదాలకు సర్కారు తీరే కారణం
- పీపుల్స్ కమిషన్ వెల్లడి

న్యూఢిల్లీ : వ్యవస్థ వైఫల్యాలపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడమే ఇటీవలి రైలు ప్రమాదాలకు కారణమని ప్రభుత్వరంగ సర్వీసులపై పీపుల్స్ కమిషన్ విమర్శించింది. భారతీయ రైల్వేస్‌లో లోకో పైలట్లపై పనిభారం ఎక్కువగా ఉందని విమర్శించింది. ప్రముఖ విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, పూర్వపు అడ్మినిస్ట్రేటర్లు, కార్మిక యూనియన్ నేతలు, సామాజిక కార్యకర్తలు ఈ పీపుల్స్ కమిషన్‌లో వున్నారు. ఐదు కీలకమైన వ్యవస్థ వైఫల్యాలను పేర్కొంటూ వీటిని నిర్లక్ష్యం చేశారని, దీనివల్ల రైలు ప్రయాణికులు, సరుకు రవాణా భద్రతపై ప్రభావం చూపిస్తోందని ఒక ప్రకటనలో పేర్కొంది. వీటిల్లో సిగ్నల్ విఫలమవడం అన్నింటికంటే టాప్‌లో వుందని పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రక్రియలు, పద్ధతులపై రైల్వే సిబ్బందిలో స్పష్టత కొరవడిందన్నారు. అత్యంత అమానవీయమైన పరిస్థితుల్లో లోకో పైలట్లు పనిచేస్తున్నారని విమర్శించింది. భద్రతా కేటగిరీలో పెద్ద సంఖ్యలో ఖాళీలున్నా వాటిని భర్తీ చేయడం లేదన్నారు.

పైగా ఏ ప్రమాదం జరిగినా దానికి బాధ్యత, కారణం లోకో పైలట్లు, స్టేషన్ మేనేజర్లు, సిగ్నల్, టెలికమ్యూనికేషన్స్, పాయింట్స్‌మన్‌ను తప్పుబడతారని, ఈ ధోరణి రైల్వే అధికారుల్లో బాగా పెరిగిందని ఆ ప్రకటన పేర్కొంది. ఇది కూడా ఒక రకమైన వ్యవస్థ వైఫల్యమేనని వ్యాఖ్యానించింది. రైళ్లు ఢీకొనకుండా నివారించే యాంటీ కొలిజన్ వ్యవస్థ అయిన కవచ్‌ను రూపొందించడంలో అసాధారణ జాప్యం జరుగుతోందని విమర్శించింది. పైగా ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఉన్నతాధికారులు బాధ్యతలు తీసుకోవడానికి బదులుగా కార్మికులను నిందిస్తూ వారిని బలి చేస్తున్నారని పేర్కొంది.

ఈ చర్యలు తీసుకోండి

తగినన్ని నిధులు కేటాయించడం ద్వారా సిగ్నల్ వ్యవస్థను ఆధునీకరించాలని కమిషన్ కేంద్రాన్ని కోరింది. కొత్త పరికరాలపై క్రమం తప్పకుండా రైల్వేసిబ్బంది అందరికీ శిక్షణ ఇవ్వడం తప్పనిసరి చేయాలని కోరింది. ఈ అంశాలను అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించాలని రైల్వే బోర్డును, రైల్వే మంత్రిత్వ శాఖను కమిషన్ కోరింది. లోకోపైలట్ల పనిగంటలను తగ్గించాలని సూచించింది.

ఇజ్రాయిల్ ఆంక్షలతో గాజాలో ఆకలి మంటలు

గాజా : గత తొమ్మిది మాసాలుగా గాజాపై దాడులు కొనసాగిస్తూ, ఆహారం, ఇతర నిత్యావసరాలను ప్రజలకు అందకుండా ఇజ్రాయిల్ ఆంక్షలు కొనసాగిస్తుండడంతో లక్షలాది మంది పాలస్తీనీయులు ఆకలి మంటలతో మలమలలాడుతున్నారు. పోషకాహార లోపం తీవ్రస్థాయిలో వెంటాడుతోంది. రఫా నగరంపై పదాతిదళం దాడులు ప్రారంభించడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. మే 6న ప్రారంభమైన ఈ భూతల దాడులతో పది లక్షలమందికి పైగా ప్రజలు రఫాలోని తమ సొంత నివాసాల నుంచి బలవంతంగా తరమివేయబడ్డారు. మానవతా సాయం సరఫరాలను ఇజ్రాయిల్ అడ్డుకుంటోంది. ఈ దాడులకు ముందు గాజా జనాభాలో దాదాపు సగంమంది రఫాలోనే తలదాచుకున్నారు. కానీ రఫాలో ఊచకోతతో ప్రజలకు ఆహారం అందక 5లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు కరువు కోరల్లో చిక్కుకున్నారని ఐక్యరాజ్య సమితి నిపుణుల బృందం ఆందోళన వ్యక్తం చేసింది. పదాతి దాడుల భయంతో అంతర్జాతీయ సంస్థలు మానవతా సాయాన్ని నిలిపివేశాయి. ఇప్పటికే చేరిన సరఫరాలు కూడా దాడుల భయంతో ప్రజలకు అందే పరిస్థితులు కనిపించడం లేదు. ఆకలి బాధను పడలేక దాడుల భయాన్ని కూడా పక్కనబెట్టి ఆహారం కోసం క్యూల్లో నిలుచున్నవారినీ మిలటరీ వదిలిపెట్టలేదు. రఫాలో దాడులు ప్రారంభమైన తర్వాత ప్రధాన ఆహార సరఫరాల క్రాసింగ్‌లను ఇజ్రాయిల్ మూసివేసింది. పలు ఆంక్షలను విధించింది. రాబోయే మాసాల్లో కరువు మరింత పెచ్చరిల్లే ప్రమాదం వుందని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపిసి) తాజా విశ్లేషణలో వెల్లడైంది.

గాజాలో మానవతా సాయాన్ని పంపిణీ చేసే సహాయక సిబ్బందిని కూడా లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులకు తెగబడుతుందోంటూ ఐక్యరాజ్య సమితి ఘాటుగా విమర్శించింది. ఇజ్రాయిల్ ఆర్మీ కార్యకలాపాలను లేని చోట్ల కూడా సహాయక సిబ్బందిపై దాడి చేసి, కాల్పులు జరిపి హతమారుస్తున్నారని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ మంగళవారం వ్యాఖ్యానించారు. ఉద్దేశ్యపూర్వకంగానే ఇలా ప్రజలు కరువు వాతన బడేలా చేయడం యుద్ధ నేరాల కిందకు వస్తుందని ఐక్యరాజ్య సమితి ప్రత్యేక ప్రతినిధి విమర్శించారు. ఇజ్రాయిల్ విధించిన ఆంక్షల కారణంగా గాజా ప్రజల్లో మెజారిటీ భాగం అంతర్జాతీయ సాయంపైనే ఆధారపడి వున్నారు. పశ్చిమ దేశాలు ప్రతీసారి ఇజ్రాయిల్ చర్యలను ఖండిస్తూ ప్రకటనలు చేయడానికే పరిమితమయ్యాయి తప్ప ఎలాంటి ఆచరణాత్మక చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయి. పాలస్తీనియన్లకు అండగా వుంటామని ప్రకటించిన అరబ్ దేశాలు కూడా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయి.

'భారతీయ న్యాయ సంహిత' వద్దు

- కేంద్ర హోం మంత్రికి ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ లేఖ

ఇండియా న్యూస్ నెట్‌వర్క్- న్యూఢిల్లీ

భారతీయ న్యాయ సంహిత-2023 చట్టం అమలును నిలిపివేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య లేఖ రాసారు. ఈ చట్టంపై రవాణా పరిశ్రమలో సమాఖ్యలు, భాగస్వాములు, ఇతరులతో చర్చలు జరపాలని కోరారు. జులై 1 నుంచి చట్టాన్ని అమల్లోకి తీసుకొస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో హోం మంత్రికి రాసిన లేఖను మీడియాకు విడుదల చేశారు. డ్రైవర్లపై నేరుగా ప్రభావం చూపే న్యాయ సంహితలోని సెక్షన్ 106 (1), (2)లకు వ్యతిరేకంగా ఈ ఏడాది ప్రారంభంలో నిరసనలు, సమ్మె జరిగిన విషయాన్ని మంత్రికి గుర్తు చేశారు. సమ్మె రెండో రోజున ఎఐఎంటిసి నాయకులతో కేంద్ర హోం శాఖ వ్యవహారాల కార్యదర్శి చర్చలు జరిపారని, ఈ చట్టం అమల్లోకి తీసుకురావడానికి ముందు ఎఐఎంటిసితో సంప్రదింపులు జరుపుతామని హామీ ఇచ్చారని ఈ లేఖలో ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ గుర్తు చేసింది. తరువాత ఎలాంటి సంప్రదింపులు లేకుండానే సెక్షన్ 106(2)ను మినహాయించి, ఈ చట్టంలోని అన్ని సెక్షన్లను జూలై 1 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసిందని విమర్శించింది. కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అనేక మంది మేధావులు, సంస్థలు తమ అసంతృప్తి వ్యక్తం చేస్తూ లేఖలు రాశారని, ఈ చట్టానికి వ్యతిరేకంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ నెల 26న తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపింది. దేశవ్యాప్తంగా బార్ అసోసియేషన్లు, రాష్ట్ర బార్ కౌన్సిళ్లు నిరసన తెలిపాయని పేర్కొంది. ఇప్పటి వరకూ ఇండియన్ పీనల్ కోడ్‌లోని ఒక్క సెక్షన్ (సెక్షన్ 104) ప్రకారమే యాక్సిడెంట్ కేసుల్లో జరిమానాలు, శిక్షలు విధించేవారని, ఇప్పుడు భారత న్యాయ సంహితలో దీనిని రెండు సెక్షన్లకు విస్తరించారని విమర్శించింది. కొత్త చట్టంలోని సబ్ సెక్షన్లు 106(1), (2) కింద యాక్సిడెంట్ కేసుల్లో ఐదేళ్ల నుంచి పదేళ్ల వరకూ శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపింది. ఐపిసి సెక్షన్ 304 (ఎ) కింద ఇప్పటి వరకూ 6 నెలల జైలు శిక్ష మాత్రమే విధిస్తున్నారని తెలిపింది. రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లు మాత్రమే కారణం కాదని, ఇంకా అనేక అంశాలు కారణమవుతున్నాయని పేర్కొంది. వాటిపై వివరణాత్మక చర్చలు, దిద్దుబాటు చర్యలు, విధాన నిర్ణయాలు జరగాల్సి ఉందని లేఖలో తెలిపింది. ఈ నోటిఫికేషన్‌ను పక్కన పెట్టాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించింది. రవాణా రంగంలో భాగస్వాములు, ఇతరులతో చర్చలు జరపాలని కోరింది.

రియాల్టీ షోను తలపించిన బైడెన్, ట్రంప్ డిబేట్

- పరస్పర దూషణలు, ఆరోపణలతో సరి
- బైడెన్ అభ్యర్థిత్వంపై పునరాలోచనలో పడ్డ డెమొక్రాట్లు

వాషింగ్టన్ : గత అధ్యక్ష ఎన్నికల్లో తీవ్ర స్థాయిలో గందరగోళం తర్వాత మొదటిసారిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2024 ఎన్నికలకు సంబంధించి గురువారం ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం ఈ డిబేట్ జరిగింది. చర్చా వేదికపైకి రాగానే కరచాలనం కూడా చేసుకోకుండానే ఇరువురు నేతలు ఆశీనులయ్యారు. దాదాపు 90 నిముషాల పాటు సాగిన చర్చ టీవీల్లో రియాల్టీ షోను తలపించింది. అమెరికా యుద్ధోన్మాదం, ఆర్థిక వ్యవస్థ, పెరిగిపోతున్న తుపాకీ సంస్కృతి, పశ్చిమాసియా సంక్షోభం వంటి అంశాలపై ఎవరి వైఖరి ఏమిటో చెప్పకుండా, అధ్యక్షుడిగా నువ్వు చేతకానివాడివని ఒకరంటే, నువ్వు ఓడిపోయినవాడికి అని మరొకరు వ్యక్తిగత దూషణలకే సమయమంతా వెచ్చించారు. అమెరికా రాజకీయాల్లో వృద్ధనేతలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ఈ ఇరువురు అభ్యర్థుల శారీరక పరిస్థితుల పట్ల ప్రజలు ఎక్కువగా దృష్టి కేంద్రీకరించినట్లు కనిపించిందని అంతర్జాతీయ నిపుణులు పేర్కొంటున్నారు. ట్రంప్, బైడెన్ ఇద్దరూ ఈ డిబేట్‌ను రియాల్టీ షో స్థాయికి దిగజార్చారని వారు పెదవి విరిచారు. అమెరికా ఆర్థిక విధానం, ఇమ్మిగ్రేషన్, సరిహద్దు అంశాలు, గర్భస్రావ హక్కులు, విదేశాంగ విధానం, ఆరోగ్య సంరక్షణ, వాతావరణ మార్పులు వంటి అంశాలపై సమగ్రమైన చర్చ జరుగుతుందని ఆశించినవారికి నిరాశే మిగిల్చింది. అమెరికా చరిత్రలోనే అత్యంత అధ్వానమైన అధ్యక్షుడు బైడెన్ అని ట్రంప్ విమర్శించగా, ట్రంప్‌ను దోషి అని బైడెన్ విమర్శించారు. చర్చ సందర్భంగా బైడెన్ చాలాచోట్ల మాట్లాడింది అస్పష్టంగా వుండి అర్థం కాలేదు. బైడెన్ పనితీరుపై డెమొక్రాట్లు నిరాశ చెందారు. బైడెన్ కన్నా ట్రంప్ ఎక్కువ సేపు మాట్లాడారు. నేరుగా అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో తడబడ్డారు.

దీంతో బైడెన్ అభ్యర్థిత్వంపై డెమొక్రాట్లు పునరాలోచనలో పడ్డారు. .మొత్తం మీద ఈ చర్చ సమయం వృథా తప్ప మరేమీ కాదని టెలివిజన్ వీక్షకులు పలువురు సోషల్ మీడియాలో విమర్శించారు. మరోసారి నేతల మధ్య జరిగే ఇలాంటి చర్చల పట్ల అమెరికన్ ఓటర్లు ఉత్సాహంగా లేరని పలు పోల్స్ వెల్లడిస్తున్నాయి. గత 30 ఏళ్లలో ఎన్నడూ లేని రీతిలో ఇరువురు అభ్యర్థుల పట్ల కూడా ఓటర్లు వ్యతిరేకతే కలిగి వున్నారు. రెండో చర్చ సెప్టెంబరు 10న జరగనుంది.

నీట్ స్కామ్‌పై చర్చ జరపాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

నీట్ విద్యార్థుల గొంతు నొక్కడమేనని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. సభ్యుల మైక్రో ఫోన్‌ను తాను నియంత్రించ లేదని స్పీకర్ ఓం బిర్లా చెప్పారు. నీట్ వ్యవహారంలో ప్రభుత్వ తీరును కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ తప్పుపట్టారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్‌తో లక్షలాది విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రతిపక్ష ఇండియా ఫోరం సభ్యులు వాయిదా తీర్మానం ఇచ్చారని, తాను క్రిమినల్ చట్టాల అమలు నిలిపివేయాలని కోరుతూ నోటీస్ ఇచ్చానని మనీష్ తివారీ పేర్కొన్నారు. వీటిపై చర్చ జరగకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఇక దేశంలో వరుసగా జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజ్‌తో యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపి దీపిందర్ సింగ్ హుడా ఆందోళన వ్యక్తం చేశారు.

స్పృహతప్పిపడిపోయిన కాంగ్రెస్ ఎంపి

నీట్ పరీక్షలో అవకతవకలపై ప్రతిపక్షాలు సభలో నిరసన తెలుపుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఛత్తీస్‌గఢ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్యసభ సభ్యులు ఫూలో దేవి నేతమ్ శుక్రవారం ఉదయం స్పృహతప్పి పడిపోయారు. ఆమెను వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

నీట మునిగిన ఢిల్లీ

- 88 ఏళ్ల తరువాత రికార్డు వర్షపాతం
- విమానాశ్రయ టెర్మినల్ పైకప్పు కూలి ఒకరు మృతి

న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తాయి. గురువారం నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వానలతో నగరం జలమయమైంది. అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా, ట్రాఫిక్ జామ్, విద్యుత్-మంచినీటి సరఫరా నిలిచిపోవడం వంటి సమస్యలతో జనజీవనం అస్తవ్యస్థమైంది. 88 ఏళ్ల తర్వాత రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. గురువారం ఉదయం 8.30 నుండి శుక్రవారం ఉదయం 8.30 గంటల వరకు 24 గంటల వ్యవధిలోనే ఢిల్లీలో 228 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ (ఐఎండి) అధికారులు తెలిపారు. 1936 జూన్‌లో 24 గంటల వ్యవధిలో 235.5 మిల్లీమీటర్ల వర్షపాతం తరువాత ఇదే అత్యధికమని చెప్పారు. దేశరాజధానికి రుతుపవనాలు చేరుకున్నాయని అధికారులు తెలిపారు. గురువారం నుంచి కురుస్తున్న వర్షాలతో ఢిల్లీ వాతావరణం చల్లబడింది. గత రెండు నెలల నుంచి ఢిల్లీలో అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సంగతి తెలిసిందే. శుక్రవారం మాత్రం కనిష్ట ఉష్ణోగ్రత 24.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది.భారీ వర్షాలతో ఢిల్లీ రోడ్లన్నీ జలమయమయ్యాయి. సాధారణ ప్రజలే కాదు.. ఎంపీలు సైతం ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై నీరు నిలిచి ఉండడంతో ఎస్‌పి ఎంపి రామ్‌గోపాల్ యాదవ్ పార్లమెంటుకు వెళ్లేందుకు ఇబ్బందిపడ్డారు. ఆయనను సిబ్బంది చేతుల్లో మోసి కారులో కూర్చోబెట్టారు. ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై ఎంపి రామ్‌గోపాల్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. రోడ్డుపై నిలిచిన వర్షం నీటిని మోటార్ ద్వారా తొలగించి ఉంటే బాగుండేదని, ఢిల్లీ అధికారులతో మాట్లాడినా ప్రయోజనం లేకపోయిందన్నారు. తనతోపాటు హోమ్‌శాఖ సహాయ మంత్రి, ఆర్మీ జనరల్స్, నేవీ అడ్మిరల్స్ బంగ్లాలు కూడా జల దిగ్బంధంలో చిక్కుకున్నాయని చెప్పారు. ట్రాఫిక్ జామ్‌లతో పాటు చాలా కాలనీల్లో విద్యుత్, మంచినీటి సరఫరా నిలిచిపోయింది. మింటో రోడ్డులో ఒక ట్రక్కు పూర్తిగా నీట మునిగింది. విద్యుత్ షాక్‌తో రోహిణి ప్రాంతంలో 39 ఏళ్ల వ్యక్తి మరణించాడు.

విమానాశ్రయం టెర్మినల్ 1 పైకప్పు కూలి ఒకరి మృతి, ఆరుగురికి గాయాలు

భారీ వర్షాల కారణంగా ఢిల్లీ విమానాశ్రయం టెర్మినల్-1 పై కప్పు కూలిపోయింది. శుక్రవారం ఉదయం 5:00 గంటల సమయంలో డిపార్చర్ గేట్ 1, గేట్ 2 వద్ద టెర్మినల్ 1 పై కప్పు కూలిపోవడంతో ఈ ప్రమాదంలో ఒక క్యాబ్ డ్రైవర్ మరణించారు. ఆరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని మేదాంత ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వీరి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో నాలుగు వాహనాలు దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంతో టెర్మినల్ 1ను పూర్తిగా ఖాళీ చేసి మూసివేశారు. ప్రమాద ప్రాంతాన్ని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పరిశీలించి, పరిస్థితిని సమీక్షించారు. మృతుని కుటుంబానికి రూ.20 లక్షలు, గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేయడానికి సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఢిల్లీ విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. టెర్మినల్ 1 డిపార్చర్ హాల్‌ను విస్తరణ పనుల తరువాత ఈ ఏడాది మార్చిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు.

విమాన సర్వీసులు రద్దు

టెర్మినల్ 1 పై కప్పు కూలడం, భారీ వర్షాల కారణంగా అనేక విమాన సర్వీసులను శుక్ర, శనివారాల్లో రద్దు చేశారు. కొన్ని సర్వీసులు ఆలస్యంగా నడిచాయి.

ఢిల్లీ ప్రభుత్వ అత్యవసర సమావేశం

ఢిల్లీ ప్రభుత్వం శుక్రవారం మధ్యాహ్నం అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి అతిషి మాట్లాడుతూ రుతుపవన కాలంలో కురవాల్సిన మొత్తం వర్షంలో 25 శాతం వర్షం 24 గంటల్లోనే కురిసిందని చెప్పారు. ఈ సమావేశానికి లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అధ్యక్షత వహించారు. నీటి ముంపును పరిష్కరించడానికి ఎమర్జన్సీ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని, నీటిని తోడివేయడానికి స్టాటిక్ పంపులను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.

మీకోసం

వాటర్ బాటిళ్ల మూతలు వదులుగా మారి నీళ్లు కారిపోతుంటే బాటిల్‌కి రబ్బరు బ్యాండ్లు తొడిగితే మూత బిగుసుకుంటుంది.

జీవన సౌరభం

తన మీద పడే రాళ్లకు భయపడి పారిపోయేవాడు పిరికివాడు. ఆ రాళ్లను తప్పించుకుని ఎదురు తిరిగేవాడు ధైర్యవంతుడు. ఆ రాళ్లతోనే కోటను కట్టుకునేవాడు తెలివైనవాడు.

మొక్క పెంపకం

పెద్దపల్లి అనే గ్రామంలో గోపి అనే తొమ్మిదేళ్ల బాలుడు ఉన్నాడు. గోపికి చెట్లు, పూలు, పక్షులు అంటే చాలా ఇష్టం. గోపి తాతయ్య సుబ్బారావు. మనవడికి రోజూ చెట్ల గురించి, పూల గురించి కథలు చెప్పేవాడు. ఒక రోజు గోపి తాతయ్యతో కలిసి నర్సరీకి వెళ్ళాడు. అక్కడ, తాతయ్య, గోపికి ఒక చిన్న పూల మొక్క కొనిచ్చాడు. 'ఈ మొక్కను మన ఇంటి ముందు నాటు. రోజూ దానికి నీళ్లు పోసి, ఎదిగే దాకా దాని బాగోగులు చూసుకో' అని చెప్పాడు. గోపి మొక్కను తీసుకుని ఇంటికి వెళ్ళాడు. ఇంటి ముందు ఖాళీ స్థలంలో మొక్కను నాటాడు. ప్రతిరోజూ పొద్దున్నే లేచి దానికి నీళ్లు పోసి, ప్రేమగా దాని ఆకుల్ని స్పృశించేవాడు. కొన్ని రోజుల్లో, ఆ మొక్క ఇంకాస్త విస్తరించింది. ఒక రోజు, గోపి పాఠశాల నుంచి ఇంటికి వచ్చేసరికి మొక్క విరిగిపోయి కనిపించింది. అది చూసి, గోపీ చాలా బాధపడ్డాడు. అప్పుడే తాతయ్య వచ్చి 'రాత్రి వీచిన పెను గాలికి దాని కొమ్మ ఒకటి విరిగి, మొక్క పక్కకు వాలినట్టుంది, నువ్వు దాని చిన్న బట్ట ముక్కతో కట్టి, మట్టి సరి చెయ్యి. మళ్ళీ ఎదుగుతుంది' అని చెప్పాడు.

తాతయ్య చెప్పినట్టుగానే గోపీ చేశాడు. ఈసారి మరింత జాగ్రత్తతో పెంచాడు. కొంత కాలానికి, మొక్క మళ్ళీ పచ్చని ఆకులతో ఎదిగింది. అయితే ఈసారి పక్కింటి పిల్లలు ఆ మొక్కను తెంపివేశారు. ఆ మొక్కని చూసి గోపికి దు:ఖం ఆగలేదు. నేలమీద పడిపోయిన మొక్కను తీసుకుని తాతయ్య దగ్గరకు పరుగుతీశాడు. ఏడుస్తున్న గోపీని ఓదార్చి, ఈసారి మొక్కను సురక్షితమైన ప్రాంతంలో నాటమని తాతయ్య చెప్పాడు. తాతయ్య చెప్పినట్టు గోపీ ఈసారి మొక్క చుట్టూ, ఇనుప కంచె లాంటిది ఏర్పాటు చేశాడు. అది ఎదుగుతున్నప్పుడు, దాన్ని ఎవరూ తుంచకుండా చూసుకోవాలని పక్కింటి పిల్లలతో స్నేహం చేశాడు.

కొన్ని నెలల తర్వాత, ఆ చిన్న మొక్క పెద్ద చెట్టుగా మారింది. పూలు పూస్తూ, పక్షులు వాలే చెట్టుగా అవతరించింది. గ్రామంలో అందరూ ఆ చెట్టు అందాన్ని చూసి మెచ్చుకున్నారు.

- డా : చిట్యాల రవీందర్,
77988 91795.

తేడాలు గుర్తించండి

పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో మూడు తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

- పి.దినేష్,
8వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రాంపూర్ మండలం,
నిజాంపేట,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఒత్తిడి మితిమీరితే ప్రమాదం

ఒత్తిడి అనేది జీవితంలో తప్పించుకోలేని అంశం. పుట్టుక ముందు నుంచే ఒత్తిడి అనేది మొదలైపోతుందని కొన్ని అధ్యయనాల్లో తేలింది. కొంతమేరకు ఒత్తిడి సహజం. జీవితంలో సంభవించబోయే అనేక రకాల పరిస్థితులకు ఎలా అనువుగా మారాలో ఈ ఒత్తిడి వల్ల పిల్లలు నేర్చుకుంటారు. అయితే ఈ ఒత్తిడి వల్ల శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యకరమైన పద్ధతిలో ఎలా ప్రతిస్పందించాలో పిల్లలు తల్లిదండ్రుల నుంచి కానీ, ఇతర సంరక్షకుల నుంచి కానీ నేర్చుకోవాలి. ఒక పిల్లవాడు ఎంత మేరకు ఒత్తిడిని ఎదుర్కోగలడో ఆ స్థాయిని దాటాక ఇక ఒత్తిడి వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉండవు, నష్టాలు తప్ప.

తీవ్రమైన, దీర్ఘకాలిక ఒత్తిడి ఆరోగ్యంపై స్వల్పకాల, దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. మెదడు ఎదుగుదల, నరాల రోగ నిరోధక వ్యవస్థల పనితీరును ఈ ఒత్తిడి అడ్డుకుంటుంది. బాల్యంలో ఒత్తిడి వల్ల తర్వాతి జీవితంలో ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఉదాహరణకు తాగుడు, డిప్రెషన్, తిండి సమస్యలు, గుండె జబ్బులు, క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక రోగాలు వచ్చే అవకాశం ఉంది.

స్వల్పకాల ప్రతికూల అనుభవాల వల్ల ఒత్తిడి సంభవిస్తుంది. ఇంజెక్షన్లు తీసుకున్నప్పుడు, కొత్త వ్యక్తుల్ని కలుసుకున్నప్పుడు, చివరకు వాళ్ల ఆటబొమ్మని ఎవరైనా తీసుకున్నప్పుడు, అనవసరంగా తిట్టినప్పుడు కూడా పిల్లలు ఒత్తిడికి గురౌతారు. ఇలాంటి ఒత్తిడి చిన్న చిన్న శారీరక మార్పులు పిల్లల్లో కలుగుతాయి. అంటే గుండె అధికంగా కొట్టుకోవటం, హార్మోన్ల స్థాయిల్లో మార్పులు లాంటివి. ఎప్పుడూ పక్కన సంరక్షించే పెద్దలు ఉండటం వల్ల ఇలాంటి పరిస్థితుల్లో వాళ్ళ పిల్లలకు ఒత్తిడిని ఎలా అధిగమించాలో, ఎలా సమన్వయం చేసుకోవాలో నేర్పుతారు.



పాజిటివ్ ఒత్తిడి అనేది ఎవరికైనా సహజం. పిల్లల ఎదుగుదల క్రమంలో ఇది చాలా ముఖ్యమైన భాగం కూడా. తట్టుకోగల ఒత్తిడి కూడా తీవ్రమైనప్పుడు ప్రతికూల అనుభవాలనిస్తుంది. అయితే స్వల్పకాలానికే పరిమితం.

ఉదాహరణకు అత్యంత ప్రియమైన సన్నిహితుల మరణం, ప్రకృతి వైపరీత్యం, భయంకరమైన ప్రమాదం, కుటుంబంలో కలతలు లాంటివి. ఇవి మొదట్లో తీవ్ర ఒత్తిడి చూపించినా క్రమేపీ వాళ్లు దాని నుంచి బయటపడతారు. కొంతమందిలో మాత్రం పసితనంలో జరిగిన సంఘటనల వల్ల పెద్దయిన తర్వాత కూడా ఆ తీవ్ర ప్రభావం ఉంటుంది.

- పిల్లలు చేసే చిన్న చిన్న పనులను మెచ్చుకుంటే వారికి ప్రోత్సాహకంగా ఉంటుంది. దాంతో నిదానంగా మెండితనం తగ్గిస్తారు. అప్పుడప్పుడు చిన్న చిన్న కానుకలు ఇవ్వటం ద్వారా వారు చేసిన మంచి పనులు ఏంటి? తప్పులు ఏంటి? గ్రహించగలుగుతారు. దాంతో ఏది చేయకూడదో తెలుసుకుంటారు.
- పిల్లల్లో శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండాలంటే మంచి ఆహారం చాలా ముఖ్యం. పోషకాలతో కూడిన ఆహారం ఇస్తూ ఉండాలి. సరైన వ్యాయామాలతో పాటు విహారయాత్రలకు తీసుకెళ్లాలి. కొత్త ప్రదేశాలను చూసినప్పుడు వారిలోఉత్సాహం రెట్టింపవుతుంది.

ఒక పిల్లవాడికి ప్రేమలో సంరక్షించే పెద్దవాళ్ల అండ ఉన్నంతకాలం ఒత్తిడిని సహజంగానే అధిమించగలుగుతారు. చాలా కేసుల్లో తట్టుకోగల ఒత్తిడే సానుకూలంగా మారుతుంది. అది పిల్లల ఎదుగుదలకు బాగా ఉపయోగపడుతుంది. టాక్సిక్ ఒత్తిడికి ఉదాహరణలు: పిల్లల్లో పోషకాహారంలోపం, వారి పట్ల నిరాదరణ చూపటం, విపరీతంగా తిట్టడం, కొట్టడం.

ఈ రకమైన టాక్సిక్ ఒత్తిడిని పిల్లలు ఎదుర్కోలేరు. ఫలితంగా దీర్ఘకాలంపాటు ఒత్తిడి ప్రతిస్పందన వ్యవస్థ పనిచేయటం మొదలు పెడుతుంది. దీనిపట్ల మెదడు ఎదుగుదలలో శాశ్వతమైన మార్పులు సంభవిస్తాయి. టాక్సిక్ ఒత్తిడి వల్ల సంభవించే ప్రతికూల ప్రభావాలు పెద్దల ప్రోత్సాహం వల్ల తగ్గుతాయి. తగిన ప్రోత్సాహం ఇవ్వటం, పెద్దలు జోక్యం చేసుకోవటం వల్ల ఒత్తిడి ప్రతిస్పందన వ్యవస్థ మళ్లీ యథాతథ స్థితికి వస్తుంది. ఒత్తిడిని ఎదుర్కొనే శక్తిని పసితనం నుంచే బ్రెయిన్ సర్క్యూట్స్‌ని, హార్మోన్ వ్యవస్థలు అదుపు చేస్తుంటాయి. ఒక పిల్లవాడు భయపడినప్పుడు హార్మోన్లపై కూడా ఆ ప్రభావం పడుతుంది. మెదడు, ఇంకా అనేక రకాల వినికిడి వ్యవస్థలపైనా ఆ ప్రభావం పలు విధాలుగా పనిచేస్తుంది. టాక్సిక్ ఒత్తిడి బ్రెయిన్ సర్క్యూట్స్ కనెక్షన్లను నిర్వీర్యం చేస్తుంది. ఈ ఒత్తిడి మరీ ఎక్కువైతే మెదడు ఎదుగుదల సక్రమంగా ఉండదు. బాల్యంలో ఎదుగుతున్నప్పుడు బ్రెయిన్ సర్క్యూట్స్‌ని టాక్సిక్ ఒత్తిడి అడ్డుకుంటుంది. దీనివల్ల మున్ముందు జీవితం మొత్తం మీద కొద్దిపాటి ఒత్తిడి కూడా తట్టుకునే శక్తి ఉండకపోవచ్చు. స్ట్రెస్ హార్మోన్లు కార్టిసాల్‌తో సహా శరీర రోగనిరోధక ప్రతిస్పందనను అణచివేస్తుంది. దానివల్ల అనేక రకాల ఇన్ఫెక్షన్లు రావటమే కాకుండా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఇది పిల్లల్లో జ్ఞాపకశక్తిలోనూ, విషయాల్ని నేర్చుకోవటంలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. తర్కంతో ఆలోచించకపోవటం పెద్దయ్యాక కూడా కొనసాగుతుంది. అందుకే పిల్లలు ఒత్తిడికి గురైనట్లు గుర్తించిన పెద్దవాళ్లు వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవటం అత్యవసరం.

- డాక్టర్ విడియాల చక్రవర్తి,
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్,
మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
సెల్ : 9440139025

ఉన్నత విద్య సమూల ప్రక్షాళన

- విద్యార్థుల సర్టిఫికెట్లు త్వరగా అందించేందుకు చర్యలు
- విద్యాశాఖ మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉన్నత విద్యా వ్యవస్థను ఏడాదిలోపు పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కళాశాలలు, యూనివర్సిటీల్లో చేపట్టాల్సిన మార్పులు, ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఉన్నత విద్యాశాఖ అధికారులతో సచివాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉన్నత విద్యలో మార్పులు తెచ్చి, యూనివర్సిటీల ర్యాంకింగ్స్ పెంచాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు ఉపయోగపడేలా కరిక్యులమ్ అప్‌గ్రేడేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంజినీరింగ్ నాలుగేళ్లు చదివిన విద్యార్థికి ఉద్యోగం రాని స్కిల్స్ అమీర్‌పేటలో నాలుగు నెలల శిక్షణ పొందితే ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. కళాశాలల్లోనే శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. ఈజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉంచాలని తెలిపారు. క్రమశిక్షణ, నిజాయతీతో పనిచేసి ప్రమాణాల పెంపునకు కృషి చేద్దామని అన్నారు. ఉన్నత విద్యకు సంబంధించిన ఆస్తుల విభజనపై నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. యూనివర్సిటీల ర్యాంకింగ్ లు పడిపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. న్యాయపరమైన వివాదాలను పరిష్కరించి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక బదిలీలు పారదర్శకంగా జరగాలని చెప్పారు. గత పదేళ్లలో డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల వివరాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. డైరెక్ట్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం తొలగించి గత ప్రభుత్వం విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతో విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం రూ.3,480 కోట్ల బకాయిలు పెట్టిందని, ఈ కారణంతో 6 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాలల్లో నిలిచిపోయాయని వివరించారు. ఆయా విద్యాసంస్థలతో మాట్లాడి ముందు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె రామ్మోహన్‌రావు, ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ కార్యదర్శి సూర్యచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న లోకేష్

రికార్డుల కోసం కాదు..

ప్రభాస్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ ప్రధాన పాత్రలు పోషించిన 'కల్కి 2898 ఏడీ' సినిమా భారీ విజయం దిశగా దూసుకుపోతోంది. వైజయంతీ మూవీస్ బ్యానర్లో అశ్వినిదత్ ఆధ్వర్యంలో ఆయన ఇద్దరు కూతుళ్ల ప్రియాంక దత్, స్వప్న దత్ ఈ సినిమాని నిర్మించారు. ఈ సినిమా మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.180 కోట్లకు పైగా కలెక్ట్ చేసిందని బాక్సాఫీస్ సమాచారం. ఇప్పటికే పలుచోట్ల కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డులను నమోదు చేసింది. ఈ విషయాన్ని మూవీ యూనిట్ అధికారికంగా ప్రకటించలేదు. దీంతో పలువురు నిర్మాతలను కలెక్షన్స్ గురించి అడుగుతున్నట్టు సమాచారం. దీనిపై నిర్మాత స్వప్న దత్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. 'నాకు ఆశ్చర్యంగా ఉంది. చాలామంది నాకు కాల్ చేసి రికార్డులను క్రాస్ చేశామా అని అడుగుతున్నారు. నాకు నవ్వొస్తుంది. ఎందుకంటే రికార్డులు సృష్టించిన వాళ్లెవరూ ఆ రికార్డుల కోసం సినిమాలు తీయరు. ప్రేక్షకుల కోసం, సినిమా మీద ప్రేమతో సినిమాలు తీస్తారు. మేము కూడా అలాగే తీసాం' అని పోస్ట్ చేశారు.

విద్యార్థులకు సాయం

తమిళనాడులో ఇటీవల వచ్చిన పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు తెచ్చుకున్న వారికి విజయ్ బహుమతులు అందించారు. గడిచిన సంవత్సరం కూడా ఇంటర్‌లో మంచి మార్కులు తెచ్చుకున్న ఒక విద్యార్థినికి విజయ్ డైమండ్ నెక్లెస్ కానుకగా ఇచ్చారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మంచి మార్కులు తెచ్చుకున్న వారికి ఆర్థిక సాయం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి విద్యార్థులకు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో.. కొందరు విద్యార్థులను విజయ్ కలిశారు. తిరువాన్మియూర్‌లోని శ్రీరామచంద్ర కళ్యాణమండపంలో పదో తరగతి నుండి ఇంటర్మీడియట్ పాస్ అయిన సుమారు పది జిల్లాలకు చెందిన విద్యార్థులకు అభినందన, ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో.. కన్యాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి, తెంకాసి, విరుదునగర్, మదురై, పుదుకోట్టై, నీలగిరి, సేలం తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు ప్రశంసా పత్రం, రూ. 5,000 ప్రోత్సాహకం అందించారు.

జోరు కొనసాగిస్తే కప్ మనదే!

- నేడు టి20 ప్రపంచకప్ ఫైనల్
- దక్షిణాఫ్రికాతో టీమిండియా ఢీ
- రాత్రి 8.00గం॥ల నుంచి

బార్బొడాస్: టి20 ప్రపంచ కప్ ముగింపు దశకు చేరుకుంది. ఫైనల్‌కు చేరిన భారత్, దక్షిణాఫ్రికా జట్లు ఈ టోర్నమెంట్‌లో ఓటమి ఎరుగని జట్లు. దక్షిణాఫ్రికాజట్టు గ్రూప్‌లో నాలుగు, సూపర్-8లో మూడు మ్యాచ్‌లతోపాటు గెలిచి.. సెమీస్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను చిత్తుచేసి ఫైనల్‌కు చేరింది. ఇక టీమిండియా గ్రూప్‌లో మూడు మ్యాచుల్లో గెలిచినా.. కెనడాతో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. మిగిలిన అన్ని జట్లపైనా తిరుగులేని విజయాలను నమోదు చేసుకొని ఫైనల్‌కు చేరింది. బార్బడోస్‌లోని కెన్సింగ్ టన్ ఓవల్‌లో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య శనివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది. సెమీస్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఆఫ్ఘనిస్తాన్‌పై 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించగా.. భారతజట్టు 68పరుగుల తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌ను చిత్తుచేసి ఫైనల్లోకి దూసుకొచ్చింది. ఈసారి జరిగే టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు ఓ ప్రత్యేకత ఉంది. క్రికెట్ చరిత్రలో దక్షిణాఫ్రికా జట్టు తొలిసారి ఓ ఐసిసి టోర్నమెంట్ ఫైనల్లోకి ప్రవేశించింది. అలాగే టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరడం ఇదే ప్రథమం. దక్షిణాఫ్రికా జట్టు గతంలో వన్డే ప్రపంచకప్‌లలో నాలుగుసార్లు, టి20 ప్రపంచకప్ సెమీస్‌వరకు మాత్రమే చేరగల్గింది. సెమీస్‌కు చేరిన ప్రతి సందర్భంలోనూ రెండడుగుల దూరంలో ఓడి భంగపాటుకు గురవుతోంది. ఈ క్రమంలో కప్ చేజిక్కించు కోవాలని ఆ జట్టుతహతహలాడుతోంది.

ఇక రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా ఈ టోర్నీలో అప్రతిహత విజయాలతో ఫైనల్‌కు చేరింది. ఫైనల్‌కు చేరుకునే క్రమంలో భారతజట్టు లీగ్‌లో పాకిస్తాన్, సూపర్-8లో ఆస్ట్రేలియా, సెమీస్‌లో ఇంగ్లండ్ వంటి టైటిల్ ఫేవరెట్ జట్లను చిత్తుచేసింది. ఈ టోర్నీలో టీమిండియా ఆటగాళ్లు ఆడుతున్న తీరు చూస్తే ఏ జట్టయినా సరే ముచ్చె మటలు పట్టాల్సిందే! టీమిండియా అన్ని విభాగాల్లోనూ పటిష్టంగా ఉండడమే ఇందుకు ప్రధాన కారణం.

17ఏళ్ల కల సాకారమయ్యేనా..?

2007లో ధోనీ సారథ్యంలో టీమిండియా తొలి సారి టి20 ప్రపంచకప్ విజేతగా అవతరించింది. 2014లో మరోదఫా ఫైనల్‌కు చేరినా.. శ్రీలంక చేతిలో ఓడి రన్నరప్‌కే పరిమితమైంది. ఆ తర్వాత 2016, 2022లలో సెమీస్ వరకు మాత్రమే చేరగల్గింది. మరో నాలుగుసార్లు రౌండ్-2కే పరిమితమైంది. దీంతో 9వ టి20 ప్రపంచకప్‌లో టీమిండియా మరో టైటిల్‌కు మెట్టుదూరంలో నిలిచింది. ఈ టైటిల్‌ను వెస్టిండీస్, ఇంగ్లండ్ జట్లు రెండేసి సార్లు చేజిక్కించుకోగా.. పాకిస్తాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా,ఇండియా ఒక్కోసారి టైటిల్‌ను ముద్దాడాయి.

హోరాహోరీ పోరు తప్పదు...

టి20 ప్రపంచ కప్ తొమ్మిదో సీజన్‌లో భారత్, దక్షిణాఫ్రికాలది అజేయ ప్రస్థానం. ఒకరకంగా ఇది ఐసీసీ టోర్నీల చరిత్రలో ఇదొక కొత్త అధ్యాయమనే చెప్పాలి. ఈ మెగా టోర్నీలో ఫేవరెట్ ట్యాగ్‌ను నిలబెట్టుకుంటూ టాప్ షోతో ప్రత్యర్థులను వణికించాయి. రెండు జట్లలో కామన్ పాయింట్ ఏమంటే.. బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారు.

సెమీస్‌లో సునాయాసంగా..

సెమీస్‌కు చేరిన భారత్, దక్షిణాఫ్రికా జట్లు సునాయాసంగా విజయాలను నమోదు చేసుకున్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌పై దక్షిణాఫ్రికా జట్టు 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించగా.. ఇంగ్లండ్‌పై 68పరుగుల తేడాతో టీమిండియా భారీ విజయాన్ని సొంతం చేసుకొంది. ఫైనల్‌కు చేరిన ఇరుజట్లు ఈ టోర్నమెంట్ చరిత్రలోనే తొలిసారి ఓటమి ఎరుగక ఫైనల్‌కు దూసుకొచ్చాయి.

జట్లు(అంచనా)..

భారత్: రోహిత్(కెప్టెన్), కోహ్లి, పంత్(వికెట్ కీపర్), సూర్యకుమార్, దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్, జడేజా, బుమ్రా, అర్ష్‌దీప్, కుల్దీప్.

దక్షిణాఫ్రికా: మార్క్రమ్(కెప్టెన్), డికాక్ (వికెట్ కీపర్), హెండ్రిక్స్, స్టబ్స్, క్లాసెన్, మిల్లర్, జాన్సెన్, మహరాజ్, రబడా, నోర్జే, షాంసీ.

షెఫాలీ డబుల్ సెంచరీ

- టెస్టుల్లో చరిత్రలో తొలిరోజు రికార్డుస్కోర్
- భారత్ 525/4
- దక్షిణాఫ్రికా మహిళలతో ఏకైక టెస్ట్

చెన్నై: భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక స్కోర్‌తో రికార్డులు బద్ధలు కొట్టింది. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఏకైక టెస్టులో తొలి రోజే ఐదొందలు బాదేసింది. చెపాక్ స్టేడియంలో ఓపెనర్ షఫాలీ వర్మ(205) డబుల్ సెంచరీతో చెలరేగగా.. వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలతో మెరిసిన స్మృతి మంధనా(149) భారీ శతకంతో మెరిసింది. జెమీమా రోడ్రిగ్స్(55) సైతం అర్ధ సెంచరీతో కదం తొక్కగా తొలిరోజు ఆటముగిసేసరికి టీమిండియా 4 వికెట్ల నష్టానికి 525 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. టాస్ గెలిచి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాటింగ్ ఎంచుకోవడంతో ఓపెనర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను చితక్కొట్టారు. మంధానా-షఫాలీ కలిసి తొలి వికెట్‌కు 292పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇది టెస్టుల్లో ఆల్‌టైమ్ రికార్డుగా నమోదైంది. దక్షిణాఫ్రికా బౌలర్లను ఎడాపెడా షాట్స్ కొడ షఫాలీ అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి ద్విశతకాన్ని నమోదు చేసింది. చివరకు 205 పరుగుల వద్ద రనౌట్ అయింది. అప్పటికే టీమిండియా స్కోర్ మూడు వికెట్ల నష్టానికి 411పరుగులు. షెఫాలీ ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(42నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్(55)తో కలిసి వేగంగా ఆడింది. రోడ్రిగ్స్ అర్ధసెంచరీ పూర్తయ్యాక వెనుదిరిగినా.. రీచా ఘోష్(43నాటౌట్) జతగా హర్మన్‌ప్రీత్ సఫారీ బౌలర్లపై విరుచుకుపడి జట్టు స్కోర్‌ను 500 దాటించింది. వీళ్లిద్దరూ ఐదో వికెట్‌కు ఇప్పటికే 75 పరుగులు జోడించారు. దీంతో టీమిండియా తొలి రోజు ఆటముగిసే సరికి 4 వికెట్ల నష్టానికి 525 పరుగులు చేసింది.

మంధాన-షెఫాలీ తొలి వికెట్‌కు 292పరుగుల రికార్డు భాగస్వామ్యం

స్కోర్‌బోర్డు...

భారత మహిళల తొలి ఇన్నింగ్స్: షెఫాలీ వర్మ (రనౌట్)మాబా/సినాలో 205, మంధాన (సి)డెర్క్సెన్ (బి)డెల్మీ టెక్కర్ 149, శుభా సతీష్ (సి)జఫ్టా (బి)డి-క్లార్క్ 15, రోడ్రిగ్స్ (సి)క్లార్క్ (బి)డి.టక్కర్ 55, హర్మన్‌ప్రీత్ (బ్యాటింగ్) 42, రీచా ఘోష్ (బ్యాటింగ్) 43, అదనం 16. (98ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 525పరుగులు. **వికెట్ల పతనం:** 1/292, 2/325, 3/411, 4/450 **బౌలింగ్:** క్లాస్ 14-2-63-0, డార్క్‌సెన్ 11-0-60-0, డి-క్లార్క్ 10-1-62-1, శకుఖునే 10-0-55-0, మాబా 24-1-113-0, డి.టక్కర్ 26-1-141-2, లూస్ 3-0-15-0.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68